పేజీలు :12
వెల :5/-

# మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 117 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) బుధవారం 29-7-2026 పేజీలు 12 వెల 5/-

## పేపర్ లీక్‌లు అరికట్టేందుకే బిల్లు

### కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్



**న్యూఢిల్లీ, జులై 28: మీడియా టుడే**
పేపర్ లీక్‌లు అరికట్టేందుకే యాంటీ పేపర్ లీక్ బిల్లును తీసుకువస్తున్నట్లు కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ స్పష్టం చేశారు. మంగళవారం యాంటీ పేపర్ లీక్ బిల్లుపై లోక్‌సభలో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ చరిత్రలోనే ఈ చట్టం ఒక మైలురాయిగా నిలుస్తుందని జితేంద్ర సింగ్ అభివర్ణించారు. విద్యార్థుల భవిష్యత్ కోసం మోదీ కృషి చేస్తున్నారని వివరించారు. దేశవ్యాప్తంగా పేపర్ లీక్‌లు జరుగుతున్నాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ హయాంలోనూ ఆర్‌ఆర్‌బీ పేపర్ లీక్ అయ్యిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పాలనలో ఎన్నోసార్లు పరీక్షా పత్రాలు లీకయ్యాయని మండిపడ్డారు. అయితే పరీక్షల నిర్వహణలో సంస్కరణలను కాంగ్రెస్ వ్యతిరేకించిందని తెలిపారు. 2010లో చీూా ఏర్పాటు విజ్ఞప్తిని కాంగ్రెస్ పట్టించుకోలేదని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. నీట్ పరీక్షా పత్రం లీక్, విద్యా వ్యవస్థలో సంస్కరణలు తీసుకురావాలంటూ కాక్రోచ్ జనతా పార్టీ చేపట్టిన ఆందోళనలు తీవ్ర రూపం దాల్చడంతో కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్.. తన పదవికి రాజీనామా చేశారు. పేపర్ల లీకులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు కేంద్రం చర్యలు చేపట్టింది. అందుకోసం 2024 నాటి ప్రవేశ పరీక్షల చట్ట సవరణ బిల్లును సోమవారం లోక్‌సభలో కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ ప్రవేశపెట్టారు. కానీ ఈ బిల్లును విపక్షాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. పైపై మెరుగుల కోసమే ఈ బిల్లును తీసుకొస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశాయి.

## అధికారుల నియామకం..
# ప్రభుత్వ విచక్షణాధికారం

- ఆ హక్కును ఎవరూ బలవంతంగా గుంజుకోలేరు
- మాజీ సీఎస్ సోమేశ్‌పై 400 కోర్టు ధిక్కరణ కేసులు
- అధికారుల మార్పు నిబంధన ఉంటే అప్పుడు చెప్పలేదేం!?
- మా ప్రభుత్వ విప్లవాత్మక సంస్కరణ.. హైడ్రా

**న్యూఢిల్లీ, జులై 28 మీడియా టుడే**
"కోర్టు ధిక్కరణ కింద అధికారులను మార్చాలనే నిబంధన ఉంటే.. ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్ మీద గతంలో 400 కంటెంప్ట్ ఆఫ్ కోర్టు కేసులున్నాయి. అప్పుడు ఎందుకు మాట్లాడలేదు? సోమేశ్‌పై 400 కోర్టు ధిక్కరణ కేసులున్నా నాడు నోరు మెదపని వారు, ఇప్పుడు రాజకీయం చేస్తున్నారు. అధికారులు, ఉద్యోగుల కేటాయింపు.. ఒక అధికారిని ఎక్కడ నియమించాలనేది సంపూర్ణంగా ప్రభుత్వ విచక్షణాధికారం. ఆ హక్కును ఎవరూ బలవంతంగా గుంజు కోలేరు" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైడ్రా కమిషనర్‌గా రంగనాథ్‌ను తప్పించాలని తెలంగాణ సీఎ?సకు సోమవారం హైకోర్టు సిఫారసు చేసిన విషయం తెలిసిందే. ఏడాదిన్నరలోనే ఆయనపై 63 కోర్టు ధిక్కరణ కేసులు నమోదయ్యాయని, ఆయనను కొనసాగిస్తే చట్టబద్ధ పాలనకు ప్రమాదమని కూడా వ్యాఖ్యానించింది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకు తమ ప్రభుత్వం తీసుకొచ్చిన విప్లవాత్మక సంస్కరణ 'హైడ్రా' అని కూడా తేల్చి చెప్పారు. న్యూఢిల్లీలోని కృషి భవన్‌లో మంగళవారం కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను కలిసిన తర్వాత ఆయన మీడియాతో మాట్లాడారు. న్యాయస్థానాలపై తమకు సంపూర్ణ విశ్వాసం ఉందన్నారు. "బీఆర్‌ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఎడ్ల సుధాకర్ రెడ్డి 10 ఎకరాల బతుకమ్మ కుంటను కబ్జా చేసి అమ్ముకున్నాడు. ఆ తర్వాత కేసీఆర్ అక్కడికి వస్తే.. విమానం నుంచి పూలు చల్లాడు. పదెకరాల బతుకమ్మ కుంటను కబ్జా చేసి అమ్ముకున్నాక పూల వర్షమే కాదు.. బంగారమే చల్లుతారు. బతుకమ్మ కుంటను బీఆర్‌ఎస్ నాయకులు కబ్జా పెట్టుకున్నారు. దానిపై వాళ్లే కోర్టు ధిక్కరణ కేసులు వేశారు. దీనిని ఏవిధంగా చూడాలి?" అని రేవంత్ రెడ్డి నిలదీశారు. హైడ్రా విషయంలో కబ్జా కోరులు కోర్టులను తప్పుదోవ పట్టిస్తున్నారని వ్యాఖ్యానించారు.



## దంచికొట్టిన వర్షం..

**హైదరాబాద్, జులై 28: మీడియా టుడే**
గ్రేటర్ హైదరాబాద్‌లో వర్షం దంచికొట్టింది. ఆఫీసుల నుంచి ఇళ్లకు వెళ్లే సమయంలో వర్షం కురవడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. హైడ్రా, డీఆర్‌ఎఫ్, జీహెచ్‌ఎంసీ మాన్సూన్ బృందాలు సహాయక చర్యలు చేపట్టాయి. కుండపోత వర్షానికి నగరంలోని ప్రధాన రహదారులన్నీ జలమయమయ్యాయి. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిల్మ్‌నగర్, ఖైరతాబాద్, లక్డీకాపూల్, నాంపల్లి, కోఠి, మలక్‌పేట్, దిల్‌సుఖ్‌నగర్, చైతన్యపురి, కొత్తపేట, ఎల్‌బీ నగర్, వనస్థలిపురం, హయత్‌నగర్ ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. అదే సమయంలో బేగంపేట్, సికింద్రాబాద్, మణికొండ, గచ్చిబౌలి, మాదాపూర్, హైటెక్ సిటీ, కొంపల్లి, ఓల్డ్ సిటీ, అంబర్‌పేట్, కాచిగూడ ప్రాంతాల్లోనూ కుండపోత వర్షం పడటంతో రహదారులపై భారీగా నీరు నిలిచింది. పలుచోట్ల వాహనాలు ట్రాఫిక్ తీవ్రంగా స్తంభించి, ఉద్యోగులు, ప్రయాణికులు గంటల తరబడి ఇబ్బందులు ఎదుర్కొన్నారు. భారీ వర్షంతో పాటు ఈదురు గాలులు వీచడంతో నగరంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. చెట్ల కొమ్మలు విరిగి రోడ్లపై పడటంతో రాకపోకలకు ఆటంకం కలిగింది. పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని హైడ్రా, డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (ఐ=ఖీ),



జీహెచ్‌ఎంసీ మాన్సూన్ ఎమర్జెన్సీ బృందాలు వెంటనే రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టాయి. నీరు నిలిచిన ప్రాంతాల్లో డ్రైనేజీలను శుభ్రం చేస్తూ, ట్రాఫిక్‌ను నియంత్రించే చర్యలు చేపట్టారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించగా, వర్షం కొనసాగుతున్న నేపథ్యంలో అత్యవసరం అయితే తప్ప బయటకు రావొద్దని నగరవాసులకు విజ్ఞప్తి చేశారు.

## విద్యార్థులేమైనా ఉగ్రవాదులా..

### కేంద్ర హోంమంత్రి సమాధానం చెప్పాలి: ప్రియాంక గాంధీ



**న్యూఢిల్లీ, జులై 28: మీడియా టుడే**
నీట్ ప్రశ్నపత్రం లీక్, విద్యా వ్యవస్థలో సంస్కరణల కోసం ఆందోళన చేస్తున్న విద్యార్థులపై జరిగిన దమనకాండకు సమాధానం చెప్పాలని కేంద్ర హోం మంత్రి అమిత్ షాని ప్రియాంక గాంధీ డిమాండ్ చేశారు. ఆందోళనలో పాల్గొన్న విద్యార్థులపై దాడి చేయాలని ఎవరు ఆదేశించారని ఆమె సూటిగా ప్రశ్నించారు. వారిపై టియర్ గ్యాస్ ఎందుకు ప్రయోగించారు. అలాగే విద్యార్థులపై పెల్లెట్ గన్స్ ప్రయోగించాల్సిన అవసరం ఎందుకు వచ్చిందంటూ కేంద్రానికి ప్రియాంక గాంధీ వరుసగా ప్రశ్నలు సంధించారు. యాంటీ పేపర్ లీక్ బిల్లుపై మంగళవారం లోక్‌సభలో చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ ప్రియాంక గాంధీ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ వైఖరిపై యువత ఆగ్రహంతో ఉందని అన్నారు. దేశ యువతను చూసి కేంద్రం భయపడుతోందని విమర్శించారు. విద్యావ్యవస్థను ఆర్‌ఎస్‌ఎస్ కబ్జా చేసిందని ఆరోపించారు. నీట్ ప్రశ్నపత్రం లీక్ కారణంగా చనిపోయిన విద్యార్థుల కుటుంబాలకు న్యాయం జరగాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. పిల్లలను కోల్పోయిన తల్లిదండ్రుల బాధను ఎవరు తీరుస్తారని కేంద్రాన్ని ఆమె ప్రశ్నించారు.ఆ తల్లిదండ్రులు ఎంతో ఆవేదనతో ఉన్నారని పేర్కొన్నారు. ఈ ఆందోళన చేసిన విద్యార్థులు తీవ్రవాదులు కాదు కదా? అంటూ కేంద్రంపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. విద్యార్థులపై లాఠీఛార్జ్ చేయాల్సిన అవసరం ఏమిటని కేంద్రాన్ని నిలదీశారు. ప్రశ్నపత్రాల లీక్‌తో పిల్లల జీవితాలతో ఆడుకుంటున్నారని కేంద్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పేపర్ లీక్ ఘటనలకు కారణమైన మాఫియాను అరికట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. పేపర్ల లీక్‌ల వల్ల విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేపర్ల లీక్‌లతో వేల మంది విద్యార్థుల ఆత్మస్థైర్యం దెబ్బతిందని ప్రియాంక గాంధీ ఆందోళన చెందారు. 152 సార్లు పేపర్ లీక్స్ జరిగాయని.. అయినా ఒక్కరిపైనా కూడా చర్యల్లేవని కాంగ్రెస్ ఎంపీ పెదవి విరిచారు. ప్రతి ఏటా బడ్జెట్‌లో విద్యాశాఖ కేటాయింపులను తగ్గిస్తున్నారని విమర్శిం చారు. పదవికి రాజీనామా చేసిన మంత్రికి ఘనస్వాగతం పలకడం.. సిగ్గుపడేలా ఉందని అన్నారు. దేశంలో యువత ఏం కోరుకుంటోందో అర్థం కావట్లేదని ప్రధాని మోదీకి ప్రియాంక గాంధీ చురకలంటించారు. మహిళలను అవమానించిన ప్రహ్లాద్ జోషికి విద్యాశాఖ కేటాయించారని ఆరోపించారు. దేశంలో పరీక్షా విధానం ఘోరంగా విఫలమైందని అన్నారు. మార్చుకోవాల్సింది కెమెరా యాంగిల్స్ కాదంటూ మోదీకి సూచించారు. తన మనసులోని యాంగిల్స్‌ను మార్చుకోవాలని మోదీకి స్పష్టం చేశారు. తన సలహాదారులను మార్చుకోవాలని ప్రధాని మోదీకి కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ హితవు పలికారు.

## ఫేస్‌బుక్‌లో మోదీ సెల్ఫీ వీడియో బ్లాక్

- ప్రభుత్వానికి మెటా క్షమాపణ
- వెంటనే వీడియో పునరుద్ధరించామని వెల్లడి
- మెటా వివరణ సహేతుకం కాదన్న కేంద్రం
- మరింత లోతుగా పరిశీలించాలని నిర్ణయం



**న్యూఢిల్లీ, జులై 28: మీడియా టుడే**
విద్యార్థుల నిరసన నేపథ్యంలో యువతను ఉద్దేశించి ప్రధాని మోదీ ఇటీవల విడుదల చేసిన సెల్ఫీ వీడియో ఫేస్‌బుక్‌లో మంగళవారం ఉదయం కొద్దిసేపు బ్లాక్ అయ్యింది. దీనిని కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. ప్రధాని వీడియోను తొలిగించిన విషయంపై ఫేస్‌బుక్ మాతృ సంస్థ అయిన మెటా గ్లోబల్ హెడ్‌కు నోటీసులు జారీ చేసింది. వీడియో తొలగింపుపై మెటా స్పందించింది. ప్రభుత్వానికి క్షమాపణ చెప్పింది. సాంకేతిక కారణాల వల్ల ఆ వీడియో కొద్దిసేపు కనిపించలేదని, పొరబాటును వెంటనే సరిదిద్ది ఆ వీడియోను పునరుద్ధరించామని మెటా ప్రతినిధి ఫేస్‌బుక్‌లో పేర్కొన్నారు. ఉద్దేశపూర్వకంగా చేసింది కాదని ప్రభుత్వానికి మెటా వివరణ ఇచ్చినట్లు తెలిసింది. అయితే అది సాంకేతిక తప్పిదం అంటూ మెటా ఇచ్చిన వివరణపై ప్రభుత్వం సంతృప్తిగా లేదని అధికార వర్గాలు పేర్కొన్నాయి. కాగా, మోదీ వీడియో బ్లాక్ అయినప్పుడు లీగల్ రిక్వెస్ట్ కారణంగా ఆ వీడియోను బ్లాక్ చేసినట్లు వివరణ ఉంది. దీంతో ప్రభుత్వం సీరియస్ అయింది.

## పరీక్షల సంస్కరణ బిల్లుకు మద్దతు ఇస్తాం: కేటీఆర్

**న్యూఢిల్లీ, జులై 28: మీడియా టుడే**
మంచి ఉద్దేశంతో పరీక్షల సంస్కరణల బిల్లు తీసుకొస్తే బీఆర్‌ఎస్ మద్దతు ఇచ్చి స్వాగతిస్తుందని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ స్పష్టం చేశారు. మంగళవారం న్యూఢిల్లీలో ఆయన మాట్లాడుతూ.. కొత్త బిల్లులు తీసుకురావడానికి ముందు గత తప్పుల నుంచి ఏమి నేర్చుకుందో ప్రజలకు చెప్పాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఎన్డీయే ప్రభుత్వ హయాంలో ఐదుసార్లు పేపర్ లీక్‌లు జరిగాయని.. అందులో ధర్మేంద్ర ప్రధాన్ విద్యాశాఖ మంత్రిగా మూడుసార్లు జరిగాయని వివరించారు. ప్రస్తుతం దేశానికి జవాబుదారీతనం, పారదర్శకత , దీర్ఘకాలిక సంస్కరణలు అవసరమని పేర్కొన్నారు. డా. కె. రాధాకృష్ణన్ కమిటీ సిఫార్సుల అమలు ఏమైందో చెప్పాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అలాగే నందన్ నీలేకని కమిటీ ఏర్పాటును స్వాగతిస్తున్నామని చెప్పుకొచ్చారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ఇప్పటికే పార్లమెంట్ ఆమోదించింది.. అయితే దానిని డీలిమిటేషన్‌తో ముడిపెట్టి రాజకీయ గందరగోళం సృష్టించారని విమర్శించారు. డీలిమిటేషన్‌పై ఇప్పటివరకు ప్రభుత్వం ప్రత్యేక బిల్లు తీసుకు రాలేదని వివరించారు. అందుకు ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం ఉదాహరణ అని తెలిపారు.

## పాక్ ఆక్రమిత కశ్మీర్ ఎన్నికల్లో కాల్పులు..
### 20 మంది మృతి

**న్యూఢిల్లీ, జులై 28: మీడియా టుడే**
పాక్ ఆక్రమిత కశ్మీర్ లో ఎన్నికల బహిష్కరణ ఉద్యమం హింసాత్మకంగా మారింది. రావలకోట్‌లోని డ్రేక్ ఎయిత్ ప్రాంతంలో ఎన్నికల బహిష్కరణకు మద్దతుగా ప్రజలు పెద్ద ఎత్తున నిరసనలు తెలిపారు. ఈ క్రమంలోనే నిరసనకారులపై పాకిస్థాన్ భద్రతా బలగాలు కాల్పులు జరిపినట్లు స్థానిక వర్గాలు తెలిపాయి. ఈ కాల్పుల్లో జాయింట్ అవామీ యాక్షన్ కమిటీ (జీూాజ) ప్రతినిధి ఉమర్ నజీర్ కాశ్మీరీ సోదరుడు ఉస్మాన్ నజీర్ సహా 20 మంది ప్రాణాలు కోల్పోగా, 50 మందికి పైగా గాయపడ్డారు. జూన్ 5 నుంచి ప్రారంభమైన నిరసనల్లో ఇప్పటివరకు మొత్తం 80 మంది వరకు మరణించినట్లు స్థానిక వర్గాలు ఆరోపిస్తున్నాయి. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోల్లో రోడ్లపై మృతదేహాలు పడి ఉండగా, గాయపడిన వారిని స్థానికులు తరలిస్తున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. పీవోకే సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ అఖీల్ భాయ్ విడుదల చేసిన వీడియోలో.. 'రావలకోట్ మొత్తం మృతదేహాలతో నిండిపోయింది. గాయపడిన వారి సంఖ్య కూడా భారీగా ఉంది. అంతర్జాతీయ మీడియా, మానవ హక్కుల సంస్థలు వెంటనే స్పందించి మాకు అండగా నిలవాలి. నేను తృటిలో ప్రాణాలతో బయటపడ్డా.' అని విజ్ఞప్తి చేశారు.ఎన్నికల బహిష్కరణ ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్న అవామీ యాక్షన్ కమిటీ (ూాజ) సభ్యులనే పాకిస్థాన్ భద్రతా బలగాలు ప్రధాన లక్ష్యంగా చేసుకుంటున్నాయని స్థానిక వర్గాలు ఆరోపిస్తున్నాయి.

## నేరెళ్ల బాధితుల పక్షాన
# పోరాడుతాం..



**సిరిసిల్ల, జూలై 28 మీడియా టుడే**
నేరెళ్ల బాధితులకు న్యాయం జరిగే వరకూ ప్రశ్నిస్తాం, పోరాటం, పరిష్కారం జరిగే వరకు అండగా ఉంటామని తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. తంగళ్లపల్లి మండలం నేరెళ్ల గ్రామంలో 2017లో ఇసుక లారీ ఢీకొని భూమయ్య అనే వ్యక్తి చనిపోయిన సంఘటనలో గ్రామస్తులు లారీని తగలబెట్టారు. ఈ సంఘటనపై పోలీసు లు కేసు నమోదు చేసి ఎనిమిది మందిని అరెస్టు చేసి పోలీ స్ చర్యకు గురిచేశారు. బాధితుల్లో ఒకరైన గంధం గోపాల్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. మంగళవారం టీఆర్ ఎస్ అధ్యక్షురాలు కవిత బాధిత గోపాల్ కుటుంబంతో పాటు ఇతర బాధితులు కోల హరీష్, పెంట బానయ్య కుటుంబాల ను పరామర్శించి భరోసా కల్పించారు. కంటతడి పెట్టిన కుటుంబాలను ఓదార్చారు. పలువురు వినతిపత్రాలు అందించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ నేరెళ్ల ప్రాంతం నెత్తురుతో తడవలేదా.. మనందరం మానవత్వం మరిచిపోయామా అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. నేరెళ్ల దాష్టీకానికి పాల్పడిన పోలీసులకు శిక్షపడాలని, అప్పుడు మాత్రమే పోలీసులకు భయం ఉంటుందన్నారు. గత ప్రభుత్వంలో నేరెళ్లలో జరిగిన దాష్టీకం తెలంగాణ సమాజం సిగ్గుతో తలదించుకునే సంఘటన, అప్పుడు పాలించిన కుటుంబంలో ఉన్నందుకు సిగ్గుతో తలదించుకుంటూ క్షమాపణ అడుగుతున్నానని అన్నారు. తమ రాజ్యం వస్తే న్యాయం చేస్తానని చెప్పడానికి రాలేదని ఈ రాజ్యం మెడలు వంచి నేరెళ్ల బాధితులకు న్యాయం చేస్తానని చెప్పడానికి వచ్చానని, ఏదో ఒక రోజు మా రాజ్యం వస్తుందని ఇలాంటి సంఘటనలు జరగవని అన్నారు. ప్రజలు బాధలో ఉంటే ఆదుకోని ప్రభుత్వాలు ఎందుకని ప్రశ్నించారు.

మీడియా టుడే
బుధవారం, జూలై 29, 2026

# తెలంగాణ రాష్ట్రంలో తొలిసారిగా ప్రదానం చేయనున్న టెలివిజన్ అవార్డులు

**టెలివిజన్ అవార్డుల రూపకల్పనలో తెలంగాణ ఆత్మ ప్రతిబింబించాలి**

**మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, జులై 28:** రాష్ట్రంలో ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టనున్న టెలివిజన్ (టీవీ) అవార్డుల రూపకల్పన, మార్గదర్శకాలు, లోగో, అవార్డుల పేర్లు తదితర అంశాలపై సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అధ్యక్షతన టెలివిజన్ అవార్డుల కమిటీతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ శ్రీ శంకర్ నాయక్, ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఎఫ్‌డీసీ) మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ముకుంద రెడ్డి, టెలివిజన్ అవార్డుల కమిటీ చైర్మన్, సభ్యులు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో టెలివిజన్ అవార్డులకు ప్రత్యేక లోగో రూపకల్పన, అవార్డులకు ప్రముఖ వ్యక్తి పేరును ప్రతిపాదించడం, వివిధ విభాగాల్లో అవార్డుల ప్రదానం, ఎంపిక విధానం, అవార్డుల ప్రదానోత్సవ వేదిక వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, టెలివిజన్ రంగం అత్యధిక వినోదాన్ని అందించే మాధ్యమమని, ముఖ్యంగా మహిళలు, వృద్ధులు టెలివిజన్ కార్యక్రమాల పట్ల విశేష ఆసక్తి చూపుతున్నారని అన్నారు. టెలివిజన్ రంగంలో ప్రతిభ కనబరిచిన అన్ని విభాగాల కళాకారులు, సాంకేతిక నిపుణులు, మంచి సామాజిక సందేశాలను అందించే సీరియళ్లు, కార్యక్రమాలు, బాలల చిత్రాలను రూపొందించే వారిని ప్రోత్సహించేలా అవార్డులను రూపొందిస్తామని తెలిపారు. కమిటీ సభ్యులు సూచించిన విధంగా టెలివిజన్ అవార్డులకు మాజీ ప్రధానమంత్రి పి.వి. నరసింహారావు పేరు పెట్టే అంశాన్ని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి చర్చిస్తానని మంత్రి తెలిపారు. బహుభాషా కోవిదుడైన పి.వి. నరసింహారావు దేశ ఆర్థిక సంస్కరణలకు పునాది వేసిన మహనీయుడని, అలాంటి మహోన్నత వ్యక్తుల పేర్లను పరిశీలించడంలో ప్రభుత్వం సానుకూల దృక్పథంతో ఉందన్నారు. టెలివిజన్ అవార్డులకు సంబంధించిన మార్గదర్శకాలు, లోగో, అవార్డుల పేర్లు తదితర అంశాలను వీలైనంత త్వరగా సిద్ధం చేసి సమర్పించాలని కమిటీని మంత్రి ఆదేశించారు. అవార్డుల పేరు, లోగో తెలంగాణ ఆత్మను, సంస్కృతిని, ప్రత్యేకతను ప్రతిబింబించేలా ఉండాలని సూచించారు. రాష్ట్రంలో తొలిసారిగా ప్రదానం చేయనున్న ఈ టెలివిజన్ అవార్డులను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలని, అవార్డు గ్రహీతల ఎంపిక పూర్తిగా పారదర్శకంగా, నిష్పాక్షికంగా జరగాలని కమిటీ చైర్మన్, సభ్యులకు మంత్రి సూచించారు. అవార్డుల నిర్వహణలో ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ముకుంద రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకోవాలని, అవార్డుల ప్రదానోత్సవానికి రెండు లేదా మూడు వేదికల ఎంపికలను సిద్ధం చేయాలని ఆదేశించారు. సమావేశంలో వచ్చిన అన్ని ప్రతిపాదనలను ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డితో చర్చించిన అనంతరం టెలివిజన్ అవార్డులపై తుది నిర్ణయం తీసుకుంటామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు.

# ముఖ్యమంత్రి కార్యాలయం ప్రకటన

**బీజేపీ ప్రతినిధి, సంజు వర్మ చేసిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవం**




**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, జులై 28:** గత ఆరు వారాల్లో తెలంగాణ రాష్ట్రంలో ఆరుసార్లు ప్రశ్నపత్రాల లీకేజీ జరిగిందని జాతీయ స్థాయి టీవీ చర్చలో బీజేపీ ప్రతినిధి, సంజు వర్మ చేసిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవం. ఇందులో ఎటువంటి నిజము లేదు. తెలంగాణ ముఖ్యమంత్రి కార్యాలయం అందించిన సమాచారం ప్రకారం, డిసెంబర్ 7, 2023 నుండి రాష్ట్రంలో నిర్వహించిన ఏ పరీక్షలోనూ ప్రశ్నపత్రం లీక్ కాలేదు. గత ఆరు వారాల్లో తెలంగాణలో ఆరుసార్లు ప్రశ్నపత్రాల లీకేజీ జరిగిందన్న ఆరోపణ పూర్తిగా వాస్తవానికి విరుద్ధం. ప్రజలు, తప్పుడు సమాచారాన్ని నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం అధికారిక మాధ్యమాల ద్వారా విడుదల చేసే సమాచారాన్ని మాత్రమే నమ్మాలని విజ్ఞప్తి.

# తెలంగాణ డీజీపీ కార్యాలయంలో "ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్స్" కార్యక్రమం

**ఈ శిక్షణ అనంతరం పరిస్థితిలో గణనీయమైన మెరుగుదల వస్తుందని ఆశిస్తున్నాను - సీ.వి.ఆనంద్ డిజిపి**



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, జులై 28:** తెలంగాణ రాష్ట్ర డిజిపి సీ.వి.ఆనంద్ జిల్లాల పర్యటనల సందర్భంగా వివిధ బడ్జెట్ హెడ్స్ లో నిధులు మంజూరు కావడం లేదని పలువురు అధికారులు డిజిపి దృష్టికి తీసుకువచ్చారు. అయితే, ప్రధాన కార్యాలయానికి తిరిగి వచ్చిన తర్వాత దీనిపై సమగ్రంగా పరిశీలించగా, బిల్లులను ఎలా క్లెయిమ్ చేయాలి, వాటిని ఏ విధంగా అకౌంటింగ్ చేయాలి అనే ప్రక్రియపై తగిన అవగాహన లేకపోవడమే ప్రధాన కారణమని తెలిసింది అని డిజిపి అన్నారు. ఈ సమస్యకు పరిష్కారం చూపేందుకు డిజిపి కార్యాలయంలో "ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్స్" కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది అని అన్నారు. ఈ శిక్షణలో బిల్లులను ఏ విధంగా సమర్పించాలి, ఏయే గడువులను తప్పనిసరిగా పాటించాలి, అలాగే వాటిని ఎలా పరిశీలించి ధృవీకరించాలి అనే అంశాలను సవివరంగా వివరిస్తున్నారు అని తెలిపారు. ఈ శిక్షణ అనంతరం పరిస్థితిలో గణనీయమైన మెరుగుదల వస్తుందని ఆశిస్తున్నాను అని అన్నారు.

# SIR ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణపై KLR వీడియో కాన్ఫరెన్స్

**మహేశ్వరం BLAలకు మంత్రి శ్రీధర్ బాబు, TPCC నేత జగదీష్ కుమార్ దిశానిర్దేశం**

**ప్రతి ఓటు అమూల్యం.. ఆగస్టు 3 వరకు విశ్రాంతి లేకుండా పని చేయాలి: కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి**

**బాలాపూర్ (మీడియాటుడే రిపోర్టర్ ) 28 న్యూస్,** మహేశ్వరం నియోజకవర్గంలో కొనసాగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ూ×=) కార్యక్రమంపై కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్‌చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి (ఖూ=) ఆధ్వర్యంలో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ూజజ ఇన్‌చార్జి సంగిశెట్టి జగదీష్ కుమార్ ఈ సమావేశంలో పాల్గొని పార్టీ శ్రేణులకు కీలక సూచనలు చేశారు. జూన్ 25 నుంచి కొనసాగుతున్న ూ×= ప్రక్రియ పురోగతిని సమీక్షిస్తూ, మొత్తం 542 మంది దీూాలు, 92 మంది ఇన్‌చార్జులు, 17 మంది కో-ఆర్డినేటర్లు, 17 మంది అధ్యక్షులు, 6 మంది అబ్జర్వర్లు, ఖూ= కార్యాలయ సిబ్బంది, ూాలు, ూ=ాలు ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఉదయం 10 గంటలు, 11 గంటలకు రెండు విడతలుగా సుమారు 600 మందితో సమావేశం నిర్వహించారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, ూ×= ప్రక్రియను ఎన్నికల యుద్ధంగా భావించి ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయిలో పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రతి ఇంటికి ఎన్యూమరేషన్ ఫారాలు అందేలా చూడడంతో పాటు, అర్హులైన ప్రతి ఓటు జాబితాలో ఉండేలా కృషి చేయాలని సూచించారు. దీూాలు, ఇన్‌చార్జులు, కో-ఆర్డినేటర్లు, అబ్జర్వర్లను ప్రణాళికాబద్ధంగా నియమించిన ఖూ= నాయకత్వాన్ని ఆయన అభినందించారు. కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి (ఖూ=) మాట్లాడుతూ, ఇంటింటికి పంపిణీ చేసిన ఎన్యూమరేషన్ ఫారాలు దీూాలకు చేరాయా లేదా అనే విషయాన్ని నిర్ధారించి, వాటిని ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసేలా సమన్వయం చేయాలని సూచించారు. దొంగ ఓట్లను గుర్తించి తొలగించే ప్రక్రియలో అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు. అత్యుత్తమంగా పనిచేసే దీూాలను ఢిల్లీకి తీసుకెళ్లి లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని కలిసే అవకాశం కల్పిస్తానని, అందుకు అయ్యే ఖర్చును తానే భరిస్తానని హామీ ఇచ్చారు. ూజజ ఇన్‌చార్జి సంగిశెట్టి జగదీష్ కుమార్ మాట్లాడుతూ, పట్టణ ప్రాంత ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. ఇతర ప్రాంతాలకు ఓటు బదిలీ చేసుకున్న వారు, మరణించిన ఓటర్లు, కొత్త ఓటర్ల నమోదు, ఎన్యూమరేషన్ ఫారాలు అందుకున్న వారి సంఖ్య, ఇంటి నంబర్లు మారడంతో గుర్తించలేని ఓటర్ల వివరాలు, దీూాలకు అందజేసిన ఫారాల సమాచారాన్ని సేకరించి మ్యాపింగ్ చేయాలని దీూాలకు దిశానిర్దేశం చేశారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కాంగ్రెస్ సీనియర్ నేత దేప భాస్కర్ రెడ్డి, పార్టీ నాయకులు, బూత్ ఇన్‌చార్జులు, దీూాలు, అబ్జర్వర్లు, కో-ఆర్డినేటర్లు, అధ్యక్షులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ధన్యవాదాలు తెలిపారు.




SIR ప్రక్రియపై అవగాహన కల్పిస్తూ, BLOలు - BLAలు సమన్వయంతో పని చేసి అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో చేర్చాలని సూచించారు. ఆగస్టు 3 వరకు SIR ప్రక్రియను పూర్తి చేయాలని ఆయన స్పష్టం చేశారు.

# బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ ఉపాధ్యక్షుడిగా నియమితులైన పొన్నాడ సుబ్రహ్మణ్యం ప్రసాద్‌కు ఘన సన్మానం



**బాలాపూర్ (మీడియాటుడే రిపోర్టర్ ) జూలై 28 న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ ఉపాధ్యక్షుడిగా ఇటీవల నియమితులైన పొన్నాడ సుబ్రహ్మణ్యం ప్రసాద్ మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, టీపీసీసీ సభ్యుడు దేప భాస్కర్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దేప భాస్కర్ రెడ్డి శాలువాతో పొన్నాడ సుబ్రహ్మణ్యం ప్రసాద్‌ను ఘనంగా సత్కరించి, నూతన బాధ్యతల సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ ఉపాధ్యక్షుడిగా సమాజంలోని నిరుపేద బ్రాహ్మణ కుటుంబాల సంక్షేమం, అభివృద్ధి కోసం మరింత సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రముఖులు పాల్గొని పొన్నాడ సుబ్రహ్మణ్యం ప్రసాద్‌కు శు భాకాంక్షలు తెలిపారు.

# చిన్నారుల అత్యవసర చికిత్సపై 108 ఈ ఎం టి లకు ప్రత్యేక శిక్షణ

**రిఫ్రెషర్ ట్రైనింగ్‌లో పీడియాట్రిక్ మాడ్యూల్‌పై సమగ్ర అవగాహన**

**ఉమ్మడి వరంగల్ జిల్లా 108 ప్రోగ్రాం మేనేజర్ పాటి శివకుమార్**



**వరంగల్ జిల్లా ప్రతినిధి జూలై 28 మీడియా టుడే న్యూస్**

ఉమ్మడి వరంగల్ జిల్లా 108 అంబులెన్స్ ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్‌లకు నిర్వహిస్తున్న రిఫ్రెషర్ ట్రైనింగ్‌లో భాగంగా పీడియాట్రిక్ మాడ్యూల్--6 పై ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. హన్మకొండ కలెక్టరేట్‌లో జరుగుతున్న ఈ శిక్షణలో చిన్నారులకు అత్యవసర పరిస్థితుల్లో అందించాల్సిన ప్రీ-హాస్పిటల్ వైద్య సేవలపై సమగ్ర అవగాహన కల్పిస్తున్నారు. ఈ శిక్షణలో నవజాత శిశువులు, చిన్నారుల్లో శ్వాసకోశ సమస్యలు, మూర్ఛ, జ్వరం, గుండె సంబంధిత అత్యవసర పరిస్థితులు, విషపదార్థాల సేవనం, ప్రమాదాల్లో గాయపడిన చిన్నారులకు అందించాల్సిన ప్రాథమిక చికిత్స, రోగి అంచనా (అసెస్మెంట్ ), ఎయిర్‌వే నిర్వహణ, సీపీఆర్ (CPR), ప్రాణరక్షణ విధానాలపై నిపుణుల ద్వారా శిక్షణ అందిస్తున్నారు. మారుతున్న వైద్య విధానాలకు అనుగుణంగా ప్రతి ఆరు నెలలకు ఒకసారి నిర్వహించే ఈ రిఫ్రెషర్ ట్రైనింగ్ ద్వారా ఈ ఎం టి ల నైపుణ్యాలు మరింత మెరుగుపడి, అత్యవసర పరిస్థితుల్లో చిన్నారులకు వేగవంతమైన, నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు దోహదపడుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమం ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ ఇన్‌స్ట్రక్టర్ పార్వతమ్మ పర్యవేక్షణలో, ఉమ్మడి వరంగల్ జిల్లా 108 ప్రోగ్రాం మేనేజర్ పాటి శివకుమార్ ఆధ్వర్యంలో కొనసాగుతోంది. కార్యక్రమంలో జిల్లా మేనేజర్లు భరత్, శ్రీనివాస్, రాజుకుమార్, రాజు నాయక్‌తో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన పలువురు ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్‌లు పాల్గొన్నారు.

# మహేశ్వరం నియోజకవర్గంలోని డాక్టర్స్ కాలనీ డివిజన్‌లో డివిజన్ అధ్యక్షులు నల్లెంకి ధన్‌రాజ్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (SIR) కార్యక్రమాన్ని ముమ్మరంగా నిర్వహించారు.

**బాలాపూర్ (మీడియాటుడే రిపోర్టర్ ), జూలై 28 న్యూస్,**



ఈ సందర్భంగా డాక్టర్స్ కాలనీ డివిజన్ ూ×= ఇన్‌చార్జి నవారు మల్లారెడ్డి, దీూలు మరియు దీూాలు సమన్వయంతో ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలిస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చర్యలు చేపట్టారు. అలాగే ఓటర్ల వివరాల్లో ఉన్న తప్పులను సరిదిద్దడం, మార్పులు, చేర్పులు, తొలగింపుల ప్రక్రియను నిబంధనలకు అనుగుణంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్ కాలనీ డివిజన్‌కు చెందిన అన్ని దీూాలు, దీూలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారు. ప్రజలు ూ×= ప్రక్రియను సద్వినియోగం చేసుకుని తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

# విత్తనమేలను సందర్శించిన స్పెషల్ ఆఫీసర్ సంధ్య

**ఎల్‌నినో నేపథ్యంలో ఆరుతడి పంటల వైపు మొగ్గు చూపండి - మర్కుక్‌లో విత్తనాల పంపిణీ.. రైతులకు సూచనలు**

**మర్కూక్ జూలై 28(మీడియా టూ డే )** సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల రైతు వేదికలో మంగళవారం రోజు నిర్వహించిన విత్తన మేళాను మండల స్పెషల్ ఆఫీసర్ సంధ్య పరిశీలించి రైతులకు విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ సంధ్య మాట్లాడుతూ, ప్రస్తుత ఎల్‌నినో పరిస్థితుల దృష్ట్యా రైతులు అధిక నీటి అవసరమున్న వరి పంటకు బదులుగా ఆరుతడి పంటలు సాగు చేసి నష్టాలను తగ్గించుకోవాలని సూచించారు. వర్షాభావ పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక చేసుకొని వ్యవసాయ శాఖ సూచనలను పాటించాలని రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విక్రమ్ మండల వ్యవసాయ అధికారి బోయినపల్లి రాము, మర్కుక్ సర్పంచ్ రాణి మల్లేష్, గంగాపూర్ యూసఫ్‌ఖాన్‌పల్లి సర్పంచ్ శ్యామల ప్రవీణ్, వ్యవసాయ విస్తరణ అధికారులు విష్ణు భాను శ్రీ రైతులు తదితరులు పాల్గొన్నారు.



# జైపాల్ రెడ్డి 7వ వర్ధంతి సందర్భంగా మాజీ మేయర్ పారిజాత నర్సింహారెడ్డి నివాళి

**బాలాపూర్ (మీడియాటుడే రిపోర్టర్ ), జూలై 28, న్యూస్**



కేంద్ర మాజీ మంత్రి, ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు గ్రహీత స్వర్గీయ ఎస్. జైపాల్ రెడ్డి గారి 7వ వర్ధంతి సందర్భంగా ఆయన స్మారక చిహ్నం వద్ద ఉన్న స్ఫూర్తి స్థల్‌లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో జైపాల్ రెడ్డి కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. కేంద్ర మంత్రిగా వివిధ శాఖల్లో ఆయన అందించిన విశిష్ట సేవలు, దేశాభివృద్ధి పట్ల చూపిన నిబద్ధత, ప్రజా సమస్యలపై ఆయనకున్న లోతైన అవగాహన ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని అన్నారు. ప్రజాసేవకు అంకితమైన ఆయన జీవితం, ఉన్నత రాజకీయ విలువలు, ప్రజాహితానికి చేసిన సేవలు భావితరాలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని మాజీ మేయర్ పారిజాత నర్సింహారెడ్డి పేర్కొన్నారు.

# పచ్చదనం పెంచుదాం.. కాలుష్యాన్ని తరిమికొడదాం

**భావితరాలకు ఆరోగ్యకరమైన వాతావరణం అందించాలి**

**పచ్చదనం పెంచుదాం భవిష్యత్తును కాపాడుదాం- పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత**



**మర్కూక్ జూలై 28 మీడియా టూ డే** వన మహోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం మర్కుక్ మండల కేంద్రంలోని తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఆవరణలో మొక్కల నాటు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మర్కుక్ సర్పంచ్ రాణి మల్లేశం గంగాపూర్-యూసుఫ్‌ఖాన్‌పల్లి సర్పంచ్ శ్యామల ప్రవీణ్ ముఖ్య అతిథులుగా హాజరై నీడ పండ్ల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని కాలుష్యం పెరిగిపోతున్న నేపథ్యంలో ప్రతి ఇంటి ఆవరణలో బదులు గ్రామాల్లో కనీసం ఒక మొక్కనైనా నాటి సంరక్షించాలని అన్నారు. మొక్కలు పెంచడం వల్ల స్వచ్ఛమైన గాలి లభిస్తుందని పచ్చని పరిసరాలు ఏర్పడతాయని భావితరాలకు ఆరోగ్యకరమైన వాతావరణం అందుతుందని వారు పేర్కొన్నారు. వన మహోత్సవ లక్ష్యం ప్రజల్లో పర్యావరణ పెంచడమే అని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశం మాట్లాడుతూ విద్యార్థుల్లో పచ్చదనం పట్ల అవగాహన పెంచేందుకే ఈ కార్యక్రమం నిర్వహించినట్లు చెప్పారు. నాటిన ప్రతి మొక్కను విద్యార్థులే సంరక్షిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## మత్తుపదార్థాలకు దూరంగా ఉందాం ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకుందాం - మల్కాజ్గిరి పోలీస్





**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, జులై 28:**
రామంతాపూర్ పాలిటెక్నిక్ కాలేజీలో ఉప్పల్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం ప్రత్యేకంగా 'యాంటీ-డ్రగ్ అవేర్‌నెస్ ప్రోగ్రామ్' (ూాత్ఱ–ఞతీబస్త్ర ాాఝతీవఅవం ాతీశీస్త్రతీఝఎ) నిర్వహించడం జరిగింది. డ్రగ్స్, గంజాయి లాంటి మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్ప్రభావాలు, ఆరోగ్య సమస్యలు మరియు చట్టపరమైన చర్యల గురించి విద్యార్థులకు పోలీసులు అవగాహన కల్పించారు.యువత తమ లక్ష్యాలపై దృష్టి పెట్టి, ఉన్నత శిఖరాలను చేరుకోవాలని సూచించారు. డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడంలో మనందరం భాగస్వాములం అవుదాం! అనే నినాదాలతో విద్యార్థులకు అవగాహన కల్పించారు.ముఖ్య గమనిక: మీ చుట్టుపక్కల ఎక్కడైనా డ్రగ్స్ విక్రయాలు లేదా వినియోగం జరిగితే వెంటనే డయల్ 100 కి లేదా ఉప్పల్ పోలీసులకు సమాచారం ఇవ్వండి. మీ వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అని పోలీస్ అధికారులు అన్నారు

## వరి వద్దు...ఆరుతడి పంటలే ముద్దు

### సుందరగిరి రైతు వేదికలో విత్తన మేళా

### నాణ్యమైన విత్తనాల పంపిణీ



**చిగురుమామిడి మండల రిపోర్టర్ : మీడియా టుడే , జూలై 28**
చిగురుమామిడి మండల వ్యవసాయ శాఖ అధికారి తాటిపల్లి పున్నం చందర్ రెడ్డి ఆధ్వర్యంలో సుందరగిరి రైతు వేదికలో 'రైతు ముంగిట్లో నాణ్యమైన విత్తనాలు' కార్యక్రమాన్ని ఘనంగా సోమవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి,సర్పంచ్ జంగా శిరీష రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రస్తుత సీజన్‌లో ఎల్ నినో ప్రభావం కారణంగా తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. కాబట్టి రైతులు నీటి వినియోగం ఎక్కువగా ఉండే వరి సాగును తగ్గించుకోవాలని సూచించారు. తక్కువ నీటితో,తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు ఇచ్చే ఆరుతడి పంటల సాగుపై దృష్టి పెట్టాలని కోరారు.రైతు ముంగిట్లోకి నాణ్యమైన విత్తనాలను తీసుకురావడమే ఈ మేళా ముఖ్య ఉద్దేశమన్నారు.రమణారెడ్డి మాట్లాడుతూ పెసర్లు, కందులు, మొక్కజొన్న విత్తనాలు 50శాతం రాయితీపై రైతులకు అందించాలని కోరారు. వ్యవసాయ అధికారుల సూచనలు పాటిస్తూ,మేలైన విత్తన రకాలతో అధిక దిగుబడులు సాధించాలని పిలుపునిచ్చారు.ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని అధిక దిగుబడులు సాధించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,వ్యవసాయ విస్తరణ అధికారి రాకేష్,వ్యవసాయ శాఖ సిబ్బంది,పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## జలసిరి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### రాష్ట్ర మంత్రి సీతక్క



**జేడి మల్లంపెల్లి జులై 28,(మీడియా టుడే )**
వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన జలసిరి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ఇంకుడు గుంతల నిర్మాణానికి ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు రావాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క పిలుపునిచ్చారు. మంగళవారం ములుగు, మల్లంపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాల్లో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశాలు, జలసిరి అవగాహన సదస్సులకు మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గ్రామాల సమస్యల పరిష్కారానికి సర్వసభ్య సమావేశాలు సరైన వేదికలని, అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఇంటింటికి ఇంకుడు గుంత ఊరి కోసం ఊటకుంట పంట కోసం పంటకుంట అనే నినాదంతో వర్షపు నీటిని ఒడిసిపట్టే పనులను విస్తృతంగా చేపట్టాలన్నారు. రాబోయే రెండు రోజుల్లో గ్రామసభలు నిర్వహించి ఉపాధి హామీ పథకం కింద చేపట్టాల్సిన అభివృద్ధి పనులను తీర్మానించుకోవాలని, ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా రైతులు ఆరుతడి పంటలను సాగు చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం జలసిరి కార్యక్రమ ప్రకటన ప్రత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు రేగ కళ్యాణి, పంచాయతీరాజ్ సంచాలకులు భగవాన్ రెడ్డి, ఆత్మ కమిటీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి కొమురయ్య, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు సందీప్, రహీం, సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

# సుందరగిరి అభివృద్ధిలో మరో మైలురాయి

### ఆగస్టు 1నుండి కూరగాయల మార్కెట్ ప్రారంభానికి అన్ని సర్వం సిద్ధం

### గొర్రెల,మేకల వారసంత విజయవంతంతో కూరగాయల మార్కెట్‌కు శ్రీకారం- సర్పంచ్ జంగ శిరీష వెంకటరమణారెడ్డి



**చిగురుమామిడి మండల రిపోర్టర్**
**మీడియా టుడే , జూలై 28**
కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామం అభివృద్ధి పథంలో మరో అడుగు ముందుకు వేసింది.గ్రామంలో ఇప్పటికే నిర్వహిస్తున్న గొర్రెల,మేకల వారసంత అత్యంత విజయవంతంగా ముందుకు సాగుతున్న తరుణంలో, గ్రామపంచాయతీ పాలకవర్గం మరో కీలక నిర్ణయం తీసుకుంది.ప్రజల,రైతుల సౌకర్యార్థం గ్రామంలో సరికొత్తగా కూరగాయల మార్కెట్‌ను ఏర్పాటు చేయాలని పాలకవర్గం ఏకగ్రీవంగా తీర్మానించింది.ఈ నూతన మార్కెట్‌ను రాబోయే ఆగస్టు 1న శనివారం నుండి ఘనంగా ప్రారంభించి ప్రతి శనివారం కూరగాయల మార్కెట్ నడిచేలా చర్యలు తీసుకుంటున్నట్లు గ్రామ సర్పంచ్ జంగ శిరీష వెంకటరమణారెడ్డి ప్రకటించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సుందరగిరి గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందంజలో ఉంచడమే తమ పాలకవర్గం ధ్యేయమని పేర్కొన్నారు. ఇప్పటికే గొర్రెల,మేకల వారసంత ద్వారా మన ప్రాంత వ్యాపార వాణిజ్యాలు వృద్ధి చెందాయని, అదే స్ఫూర్తితో ఇప్పుడు కూరగాయల మార్కెట్‌ను కూడా తీసుకువస్తున్నట్లు వివరించారు. దీనివల్ల చుట్టుపక్కల గ్రామాల ప్రజలు,వినియోగదారులు దూరప్రాంతాలకు వెళ్లే శ్రమ తప్పుతుందని,స్థానికంగానే తాజా కూరగాయలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.స్థానిక రైతులు తాము పండించిన పంటను ఇక్కడే అమ్ముకునే వీలుంటుందని,అటు రైతులకు, ఇటు వినియోగదారులకు ఈ మార్కెట్ ఎంతో లాభదాయకంగా మారుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. శనివారం నుంచే ఈ మార్కెట్ కార్యకలాపాలు ప్రారంభమవుతాయని తెలిపారు.ఈ సరికొత్త కూరగాయల మార్కెట్‌ను కూడా ప్రజలు, రైతులు, వ్యాపారులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సర్పంచ్, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు పిలుపునిచ్చారు.

# అమరుల యాధిలో బస్సు యాత్ర పోస్టల్ ఆవిష్కరణ

### ఆగస్టు 9 రామన్నపేట మండల కేంద్రంలో అమరుల యాదిలో బస్సు యాత్ర ప్రదర్శన సభను జయప్రదం చేయండి

### భావండ్ల పెల్లి బాలరాజు ఎర్ర రవీందర్ కల్లు గీత కార్మిక సంఘం జిల్లా నాయకులు

**యాదాద్రి భువనగిరి జిల్లా**
**మీడియా టుడే,జూలై 28: రామన్నపేట,ప్రతినిధి**
తెలంగాణ రాష్ట్రంలో కల్లుగీత వృత్తి రక్షణ కోసం. హక్కుల కోసం పనిచేసి అమరులైన కల్లుగీత కార్మిక సంఘం నాయకులను స్మరిస్తూ వారి గ్రామాలలో సభలను నిర్వహిస్తూ వారి ఆశయాలను మరొక్కసారి మననం చేస్తూ ఇప్పుడు వృత్తి రక్షణ కోసం హక్కుల సాధన కోసం పోరాటం చేయాలని ఆగస్టు 2 మానుకోట జిల్లా కేంద్రంలో ప్రారంభమై ఆగస్టు 18 న హైదరాబాదులో పాపన్న జయంతి ముగుస్తున్న ఈ యాత్ర ఆగస్టు 9న రామన్నపేటపట్టణ కేంద్రం కు విచ్చేస్తున్న సందర్భంలో పెద్ద ఎత్తున ప్రదర్శన సుభాసు చౌరస్తా వద్ద సభ కార్యక్రమాన్ని సభను 9వ తారీకు భువనగిరి జిల్లా కేంద్రంలో జరుగు ర్యాలీ నీ సభను కల్లుగీత కార్మిక సోదరులందరూ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయవలసిందిగా జనం పెల్లి,ఇస్కిల్ల,ఉత్త టూరు గ్రామాలగీత కార్మికులను కలిసి కోరారు.ఈ సమావేశంలో అమరులు యాది లో బస్సు యాత్ర పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. తదుపరి జరిగిన సమావేశంలో పాల్గొని వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మూడు లక్షల మంది గీత కార్మికులు వృత్తిలో ప్రత్యక్షంగా పాల్గొంటున్నారని చేతివృత్తులలో అత్యంత ప్రమాదకరమైన వృత్తి కల్లుగీత వృత్తిని ఈ వృత్తి రక్షణకు కార్మికుల సంక్షేమానికి ఈ ప్రభుత్వం వచ్చి మూడు సంవత్సరాలు గడిచిన ఇప్పటివరకు నిధులు కేటాయించకపోవడం వృత్తిలో ప్రమాదానికి గురై ఎక్స్ గ్రేషియా మంజూరై గీత కార్మికులకు రావలసిన డబ్బులను విడుదల చేయకపోవడం గీత కార్మికులపై ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అని అన్నారు.ఈ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా తన మేనిఫెస్టోలో కల్లుగీత కార్మికులకు అనేక రకమైన వాగ్దానాలు ఇచ్చిందని ఇప్పటివరకు వాటిని అమలు చేసిన పరిస్థితి లేదని అందుకే కల్లుగీత కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం గతంలో సంఘం నాయకత్వాన జరిగిన పోరాటాల వల్ల అనేక హక్కులను సాధించుకున్న చరిత్ర కల్లు గీత కార్మికులదని ఇప్పుడు కూడా తమ సమస్యల పరిష్కారం కోసం కల్లుగీత కార్మికులందరూ పోరాటాలకు సిద్ధం కావాల్సిన అవసరం ఉన్నదని ప్రభుత్వాలను ఉద్యమాల ద్వారా ఒత్తిడి తెస్తానే తమ సమస్యల పరిష్కారం అవుతాయని అందుకు కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్రవ్యాప్తంగా కల్లుగీత కార్మికులలో



చైతన్యం తీసుకురావడానికి ఈ బస్సు యాత్ర ఉపయోగపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు కునూరు మల్లేశం,మండల కోశాధికారి మునుకుంట్ల లెనిన్,మండల కమిటీ సభ్యులు బైరు రమేష్,బైరు శంకరయ్య, పబ్బుశేఖర్,గంగాధర్,పబ్బు వెంకన్న,గడ్డమీది సత్తయ్య, చెరుకు శ్రీనివాస్, మునుకుంట్ల స్వామి, గడ్డమీది రమేష్,ఉయ్యాల సైదులు,పొతాగోని స్వామి, పబ్బు వెంకన్న,కప్పల రాజయ్య,కప్పల నవీన్, పబ్బు శంకరయ్య, కాటమయ్య,శ్రీను,కృష్ణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలి

### -ఎస్ఐఆర్ పేరుతో ఓట్ల తొలగింపు కుట్రలను అడ్డుకోవాలి

### -సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి




**మీడియా టుడే యాదాద్రి భువనగిరి జులై 28**
:యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో సిపిఎం మండల కమిటీ సమావేశం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు రాగీరు కిష్టయ్య అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత పన్నెండు సంవత్సరాలుగా దేశాన్ని పాలిస్తున్న బీజేపీ--మోడీ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. యువతకు పెద్దఎత్తున ఉద్యోగాలు కల్పిస్తామని, ఎస్సీ, బీసీ, మైనార్టీల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ప్రకటించినప్పటికీ, ఆ హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. అలాగే, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని పేర్కొంటూ, ఓటర్ల జాబితాల సవరణ ప్రక్రియ పారదర్శకంగా, చట్టబద్ధంగా జరగాలని అన్నారు. ఎస్ఐఆర్ పేరుతో ఓటర్ల జాబితాల్లో మార్పులు చేయడంపై ప్రజల్లో వ్యక్తమవుతున్న ఆందోళనలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలని, ప్రతి అర్హుడైన ఓటరికి తన ఓటు హక్కు రక్షించబడేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఓటర్ల జాబితాలో తమ పేర్లు ఉన్నాయో లేదో ప్రతి ఒక్కరూ పరిశీలించుకోవాలని చౌటుప్పల్ మండల వ్యాప్తంగా ఉన్న స్థానిక పరిశ్రమలలో స్థానిక నిరుద్యోగులకు యువతి యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి లేనియెడల నిరుద్యోగులని సమీకరించి విస్తృతమైన ప్రజా పోరాటం నిర్వహిస్తామని ఆయన పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి గంగాదేవి సైదులు మండల కార్యదర్శి వర్గ సభ్యులు చీరిక సంజీవరెడ్డి చింతల సుదర్శన్ మండల కమిటీ సభ్యులు అంతటి అశోక్ పొట్ట శ్రీనివాస్ పల్లె మధు కృష్ణ జక్కిడి దేవేందర్ రెడ్డి కొంతం సుశీల చెరుకు లక్ష్మమ్మ కొండే శ్రీశైలం ఎలమల్ల సంజీవ, తదితరులు పాల్గొన్నారు.

# భారత వాయుసేనలో చేరండి

### గీతం విద్యార్థులకు పిలుపునిచ్చిన ఐఏఎఫ్ అధికారి దీపక్ భరద్వాజ్




**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, జులై 28 :**
భారత వైమానిక దళం (ఐఏఎఫ్)లో అధికారులుగా లేదా అగ్నివీరులుగా చేరి దేశ సేవ చేయాలని గీతం విద్యార్థులను భారత వాయుసేనకు చెందిన మాస్టర్ వారెంట్ ఆఫీసర్ దీపక్ భరద్వాజ్ ప్రోత్సహించారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులో 'భారత వైమానిక దళ నియామకం: అభివృద్ధి వాహనం -- వృత్తి మార్గదర్శనం' అనే అంశంపై మంగళవారం నిర్వహించిన చర్చాగోష్ఠిలో ఆయన ప్రధాన వక్తగా పాల్గొన్నారు. ఐఏఎఫ్ సహకారంతో, గీతం ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగం నిర్వహించిన ఈ కార్యక్రమంలో సాయుధ దళాలలో వృత్తి అవకాశాల గురించి విద్యార్థులలో అవగాహన కల్పించారు. పలువురు వాయుసేన అధికారుల బృందంతో వచ్చిన దీపక్ భరద్వాజ్, విద్యార్థుల ప్రయోజనం కోసం భారత వైమానిక దళ సామర్థ్యాలను ప్రదర్శించే ఒక మొబైల్ ఎగ్జిబిషన్, సిమ్యులేషన్ సౌకర్యాన్ని కూడా ఏర్పాటు చేశారు. సమావేశాన్ని ఉద్దేశించి దీపక్ భరద్వాజ్ మాట్లాడుతూ, యూపీఎస్సీ, ఏఎఫ్ క్యాట్, ఎన్.సీ.సీ. స్పెషల్ ఎంట్రీ ద్వారా పర్మనెంట్ కమిషన్ లేదా షార్ట్ సర్వీస్ కమిషన్ తో ఐఏఎఫ్ లో చేరవచ్చన్నారు. ఒకసారి ప్రవేశ స్థాయి అధికారిగా చేరాక, వైమానిక దళాధిపతి (చీఫ్ ఆఫ్ ది ఎయిర్ స్టాఫ్) పదవి వరకు ఎదగొచ్చని చెప్పారు. అలాగే ఫ్లయింగ్, టెక్నికల్, గ్రౌండ్ డ్యూటీ విభాగాలతో పాటు, ప్రతి విభాగానికి కావలసిన అర్హతా ప్రమాణాలు, అవసరమైన అర్హతల గురించి కూడా ఆయన విపులంగా తెలియజేశారు. అంతే కాకుండా, ఎయిర్ ఫోర్స్ సెలక్షన్ బోర్డు (ఐఎఫ్ఎస్బీ) ప్రక్రియను కూడా ఆయన వివరించారు. ఇందులో రాత పరీక్షలు, వ్యక్తిత్వ మదింపు, మానసిక పరీక్షలు, గ్రూపు టాస్క్ లు, ఇంటర్వ్యూలు, వైద్య పరీక్షలు, ప్రతిభ ఆధారిత ఎంపిక వంటి అంశాలు కూడా ఉంటాయన్నారు. శాస్త్రీయ, పారదర్శకమైన ఎంపిక విధానాన్ని ప్రస్ఫుటీకరిస్తూ, విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో, నిబద్ధతతో సిద్ధం కావాలని ఆయన ప్రోత్సహించారు. వైమానిక దళ వృత్తి వల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తూ, దీపక్ భరద్వాజ్ ఆకర్షణీయమైన జీతభత్యాలు, సదుపాయాలతో కూడిన వసతి, సమగ్ర వైద్య సంరక్షణ, విద్యావకాశాలు, సెలవు ప్రయోజనాలు, బీమా సౌకర్యం, సాహస కార్యకలాపాలు, వృత్తిపరమైన అభివృద్ధి గురించి మాట్లాడారు. భారత వైమానిక దళం పరిణామం, జాతీయ భద్రత, సైనిక లాజిస్టిక్స్, మానవతా సహాయం, విపత్తు సహాయం, క్షతగాత్రుల తరలింపులో దాని కీలక పాత్రలతో పాటు 1965, 1971 ఇండో-పాక్ యుద్ధాల సమయంలో దాని సహకారం గురించి కూడా ఒక అవలోకనాన్ని అందించారు. ఐఏఎఫ్ ఆధునిక యుద్ధ విమానాలు, రవాణా విమానాలు, హెలికాప్టర్లు, గగనతల నిఘా వ్యవస్థలను ఆయన విద్యార్థులకు పరిచయం చేశారు. తొలుత, ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ప్రొఫెసర్ వేణు కుమార్ నాతి అతిథులకు స్వాగతించి, సత్కరించగా, కార్యక్రమ నిర్వాహకుడు డాక్టర్ మహమ్మద్ అక్తర్ ఖాన్, ఇంజనీరింగ్ విద్యార్థులకు వృత్తి అవగాహన కార్యక్రమాల ప్రాముఖ్యతను వివరించారు. అధ్యాపక బృందం, విద్యార్థులు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని, ఐఏఎఫ్ అధికారులతో తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

## -వలిగొండ డిప్యూటీ తహసిల్దార్ కు సిపిఎం వినతి పత్రం అందజేత



**మీడియా టుడే యాదాద్రి భువనగిరి జూలై 28:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని నాలుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పల్లె దవఖానాలలలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని సిపిఎం వలిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ కు వినతిపత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య మండల కార్యదర్శి సిర్పంగి స్వామి లు మాట్లాడుతూ వలిగొండ మండల వ్యాప్తంగా నాలుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు వలిగొండ,వేములకొండ,వర్కట్ పల్లి,వేలువర్తి లతోపాటు రెడ్లరేపాక, పులిగిల్ల, అరూర్, గ్రామాల్లో పల్లె దవాఖానాలు ఉన్నాయని వీటిలో అనేక సమస్యలతో వైద్యం కోసం వెళున్న ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని వెంటనే వీటిల్లో నెలకొన్న సమస్యలను పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు వలిగొండ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో 30 పడకల ఆసుపత్రిగా 24 గంటల వైద్య సేవలను అందించాలన్నారు, వేములకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చుట్టూ ప్రహరి గోడ పూర్తిగా ధ్వంసమై కొన్నిచోట్ల కూలిపోయిందని దీంతో ఆసుపత్రి సిబ్బందితోపాటు ఆసుపత్రికి వచ్చే రోగులు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే నూతన ప్రహరీ గోడను నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు, వెల్వర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వేములకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి డిప్యూటేషన్ పై డాక్టర్ను నియమిస్తూ వారికి కనీసం గెజిటెడ్ హోదా కూడా లేకుండా 12 సంవత్సరాలుగా నిర్లక్ష్యం చేస్తున్నారని వెంటనే రెగ్యులర్ డాక్టర్ను నియమించి వెల్వర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి గెజిటెడ్ హోదాను కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా వర్కట్పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిత్యం వందల మందికి వైద్య సౌకర్యాలను అందిస్తుందని కానీ అక్కడ ఒక్క మెడికల్ ఆఫీసర్ మాత్రమే ఉండటం జరుగుతుందని రెండవ మెడికల్ ఆఫీసర్ ను వెంటనే నియమించాలన్నారు,పులిగిల్ల,రెడ్ల రేపాక గ్రామాల్లో ఉన్న పల్లె దవఖానాలకు కనీస సౌకర్యాలు లేవని నూతన భవనాలను నిర్మించాలని డిమాండ్ చేశారు. మండల వ్యాప్తంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మరియు పల్లె దవఖానాలలో అనేక ఖాళీ పోస్టులు ఉన్నాయని వెంటనే వాటన్నిటినీ భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూర శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు మొగిలిపాక గోపాల్,గాజుల ఆంజనేయులు, వలిగొండ పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ, నాయకులు కొండూరు సత్తయ్య, ఉండ్రాటి పాపయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా తక్కువ నీటితో సాగయ్యే

# ఆరుతడి పంటలు ప్రభుత్వం అధిక ప్రోత్సాహం అందిస్తున్న ఆయిల్ ఫాం సాగు చేపట్టాలి

**మీడియా టుడే, జూలై28/ఆలేరు ఆర్సీ:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక రైతు వేదికలో రైతు నేస్తం రెండవ ఎపిసోడ్ ని పురస్కరించుకొని రైతులకు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రైతులు ప్రస్తుత వాతావరణ పరిస్థితులు గమనిస్తూ, తక్కువ నీటి అవసరంతో సాగయ్యే ఆరుతడి పంటలైన కంది, పెసర, మినుములు మరియు అలసందలు సాగు చేసుకోవాలని, అదేవిధంగా ప్రభుత్వం పెద్ద ఎత్తున సబ్సిడీలు అందిస్తూ అధిక మొత్తంలో ప్రోత్సహిస్తున్న ఆయిల్ ఫామ్ పంటను సాగు చేయాలని ఆయిల్ ఫామ్ సాగుకు రైతులు అధిక సంఖ్యలో ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త శ్రీలత మాట్లాడుతూ రైతులు ప్రస్తుత వాతావరణం వాతావరణ పరిస్థితులు,ఎల్ నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని పంటల సాగు చేపట్టాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వెంకటరమణారెడ్డి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి హేమలత, సహాయ వ్యవసాయ సంచాలకురాలు నిర్మల,మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్, తహశీల్దార్ ఆంజనేయులు, పశు సంవర్ధక శాఖ అధికారి చైతన్య,ఏపీఎం సత్యనారాయణ ,కొలనుపాక, రాజానగరం సర్పంచులు యాకమ్మ వెంకటేష్ , వెంకటేశ్వరరాజు , ఉప సర్పంచ్ విజేందర్ రెడ్డి , మార్కెట్ కమిటీ డైరెక్టర్ మైసయ్య,పిఏసిఎస్



డైరెక్టర్లు రాజు, వీర మల్లయ్య, ఏఈఓ లు శివకుమార్,భార్గవి, తిరుమలరావు,పంచాయతీ కార్యదర్శి ఉమేష్ , ఆర్ ఐ పూర్ణచందర్ ,జిపిఓ, సీసీ యాదగిరి, రైతులు రెవెన్యూ సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# "దళితుల ఓట్లతో గెలిచి దళితుల హక్కులనే విస్మరించారా ఎమ్మెల్యే శామ్యూల్"

## ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో వెంటనే అభివృద్ధి పనులు ప్రారంభించాలి

### - బీజేపీ ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు కొంపల్లి గణేష్



**మీడియా టుడే, జూలై28/ ఆలేరు ఆర్సీ:** దళితుల సంక్షేమం, అభివృద్ధి కోసం కేటాయించిన ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు సకాలంలో ఖర్చు కాకపోవడం అత్యంత ఆందోళన కరమని బీజేపీ ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు కొంపల్లి గణేష్ పేర్కొన్నారు. తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలు అభివృద్ధి, దళితుల సంక్షేమం జరుగుతుందనే ఆశతో ఎమ్మెల్యే మందుల శామ్యూల్ ని ఎన్నుకున్నారని, అయితే 2025 సంవత్సరానికి ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో చేపట్టాల్సిన సీసీ రోడ్లు, మురుగు కాలువలు తదితర అభివృద్ధి పనులు ఇప్పటికీ ప్రారంభం కాకపోవడం ప్రజల్లో తీవ్ర నిరాశకు గురిచేస్తోందని అన్నారు. వర్షాకాలంలో దళితవాడల్లో రహదారులు బురదమయంగా మారి, మురుగు నీరు నిల్వ ఉండడంతో మహిళలు, విద్యార్థులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. దళితుల కోసం చట్టబద్ధంగా కేటాయించిన నిధులను ఆలస్యం చేయడం గానీ, ఇతర అవసరాలకు మళ్లించడం గానీ ఏమాత్రం సమంజసం కాదని స్పష్టం చేశారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో మంజూరైన అన్ని పనులకు వెంటనే టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి అభివృద్ధి పనులు ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వం, సంబంధిత అధికారులు, స్థానిక ఎమ్మెల్యే మందుల శామ్యూల్ ని డిమాండ్ చేశారు. దళితుల సమస్యలను నిర్లక్ష్యం చేస్తూ కాలయాపన కొనసాగితే గ్రామాల వారీగా దళితులు, దళిత సంఘాలు, ప్రజలతో కలిసి ప్రజాస్వామ్యబద్ధంగా ఆందోళనలు నిర్వహించి బాధ్యులను ప్రజల ముందు నిలదీస్తామని హెచ్చరించారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు

# నాణ్యమైన విద్యతో పాటు,మెనూ ప్రకారం రుచికరమై భోజనం అందించాలి

## యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**మీడియా టుడే, జూలై28/ఆలేరు ఆర్సీ:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మంగళవారం రోజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉపాధ్యాయుల హాజరును ఎఫ్ఆర్ఎస్ (ఫ్రీ=సా) విధానం ద్వారా పరిశీలించి, ఉపాధ్యాయులందరూ విధులకు హాజరయ్యారా లేదా అని ఆరా తీశారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం ప్రతిరోజూ విద్యార్థులకు నాణ్యమైన, రుచి కరమైన ఆహారం అందిస్తున్నారా అని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు . పాఠశాలలో త్రాగునీరు, నీటి సరఫరా సక్రమంగా ఉందా అని అడిగితెలుసుకున్నారు. మరుగుదొడ్లను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. నిరంతర నీటి సరఫరా ఉందా అని , ప్రతిరోజూ పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ తొమ్మిదో తరగతి క్లాస్ రూమ్ కి వెళ్లి విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ భవిష్యత్ లో మీరు ఏమి కావాలని అనుకుంటున్నారని, దానికోసం మీరు ఏమి చేయాలని అడిగారు,మంచిగా చదుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. పాఠశాలలో నాణ్యమైన రుచికరమైన భోజనం ఇస్తున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజూ క్రీడా తరగతులు నిర్వహిస్తున్నారా అని అడిగి వారికి ఇష్టమైన క్రీడలు ఏంటి అని అడిగి తెలుసుకున్నారు. విద్యతో పాటు క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. అనంతరం పాఠశాలలోని కంప్యూటర్ ల్యాబ్‌ను(ATAL TINKERING LAB) పరిశీలించి , సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు ప్రతిరోజూ కంప్యూటర్ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారా, ఏయే అంశాలపై శిక్షణ ఇస్తున్నారో ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై విద్యార్థులకు మెరుగైన అవగాహన కల్పించి, డిజిటల్ నైపుణ్యాలను పెంపొందించేలా శిక్షణ అందించాలని



సూచించారు .పాఠశాలలో మౌలిక వసతులు, మధ్యాహ్న భోజనం మరియు తరగతుల నిర్వహణ మొదలైన అంశాల పై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆకుల వేణుగోపాల్ మరియు సిబ్బంది నాగేశ్వర రావు, కరుణాకర్, రవీందర్, శ్వేత , శ్రీధర్ , లక్ష్మణ్ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఎల్‌నినో ప్రభావాలను ఎదుర్కొనేందుకు పంటల వైవిధ్యీకరణే పరిష్కారం

## పల్లెర్ల రైతు వేదికలో ఘనంగా 100వ ఎపిసోడ్ 'రైతు నేస్తం' -- విత్తన మేళా నిర్వహణ




**మీడియా టుడే, జూలై28/ఆలేరు ఆర్సీ:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల రైతు వేదికలో 100వ ఎపిసోడ్ 'రైతు నేస్తం' కార్యక్రమం, ఎల్‌నినో ప్రభావాలపై అవగాహన–ప్రత్యామ్నాయ పంటల ప్రణాళిక మరియు విత్తన మేళాను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి ఎస్. శ్రీనివాసులు మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడే వర్షాభావ పరిస్థితులను రైతులు ముందస్తుగా అంచనా వేసుకొని పంటల సాగు ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. ప్రస్తుతం నెలకొన్న వర్షపాతం లోటు, మారుతున్న వాతావరణ పరిస్థితుల దృష్ట్యా రైతులు ఒకే పంటపై ఆధారపడకుండా పంటల వైవిధ్యీకరణకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. తక్కువ నీటి లభ్యత ఉన్న ప్రాంతాల్లో కంది, పెసర, మినుములు వంటి పప్పుధాన్యాలు, ఆముదం, నువ్వులు వంటి నూనెగింజల పంటలు, కూరగాయల సాగును ప్రోత్సహించాలని తెలిపారు. వ్యవసాయ విస్తరణ అధికారి ఎం. అశోక్ కుమార్ మాట్లాడుతూ, స్థానిక వాతావరణ పరిస్థితులు, నేల స్వభావం, నీటి లభ్యత, మార్కెట్ డిమాండ్‌ను పరిగణనలోకి తీసుకొని పంటలను ఎంపిక చేసుకోవాలని రైతులకు సూచించారు. నీటి వసతి ఉన్న ప్రాంతాల్లో వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్‌పామ్ వంటి పంటలను సాగు చేయడం ద్వారా నీటి వినియోగాన్ని సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు రైతుల ఆదాయాన్ని స్థిరీకరించుకోవచ్చని వివరించారు .తదనంతరం ఆత్మకూరు(ఎం)రైతువేదికలో నిర్వహించిన విత్తన మేళాలో రైతులకు నాణ్యమైన, ధృవీకరించబడిన విత్తనాల వినియోగం, పంటలకు అనువైన వంగడాల ఎంపికపై అవగాహన కల్పించారు. రైతులకు అవసరమైన విత్తనాలు సులభంగా అందుబాటులో ఉండేలా ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు ఎం.అశోక్ కుమార్,బి.రాజశేఖర్, ఎ.వేణు,కె.క్రాంతి కుమార్,సౌమ్య, ఆత్మకూర్ గ్రామ సర్పంచ్ బీసు ధనలక్ష్మి, ఉపసర్పంచ్ వార్డు సభ్యులు ఆంబోజు రాములు, కృష్ణ, రైతులు జాంగ.రవి, సోలిపురం నర్సింహారెడ్డి, వెంకటరెడ్డి,దయాకర్ రెడ్డి, ఎదుల్లా మల్లారెడ్డి, లోడి. వెంకన్న,లోడి.ఆనందు,రాజు, తదితరులు పాల్గొన్నారు.

# మల్లంపల్లి సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన రాష్ట్ర మంత్రి సీతక్క



**జేడి మల్లంపెల్లి జులై 28 (మీడియా టుడే )** .ములుగు జిల్లా మల్లంపల్లి గ్రామ సర్పంచ్ ల్యాద శ్యామ్ రావు తల్లి ల్యాద రాధభాయి ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా, మంగళవారం రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క వారి కుటుంబాన్ని పరామర్శించారు. వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మంత్రి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క వెంట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు భానోత్ రవిచందర్, మల్లంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, గ్రామాధ్యక్షుడు చంద రామ్, ఉపసర్పంచ్ అంకం సురేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి దేవేందర్ చారి, ముద్దనూరు తండా సర్పంచ్ రాజేందర్, కార్యవర్గ సభ్యుడు చిట్టి రెడ్డి రామ్ రెడ్డి, కక్కెర్ల సాంబయ్య, కొంగ నరేందర్, మాచర్ల రవి, మర్జ రాజేశ్వరరావు, హుస్సేన్ పల్లి గోపి, షాపూర్ మహేందర్, షాపూర్ సుధాకర్, బోరు శీను, మహమ్మద్ మోసిన్, అయితే బద్రి, కొంగరి పైడి, కొంగరి సురేష్, ఇతర నాయకులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలోని బీసీ బాలికల హాస్టల్‌ను సందర్శించిన సర్పంచ్ బిసు ధనలక్ష్మి, చందర్ గౌడ్



**మీడియా టుడే, జూలై28/ఆలేరు ఆర్సీ:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని బీసీ బాలికల హాస్టల్‌ను ఆత్మకూరు గ్రామ సర్పంచ్ బిసు ధనలక్ష్మి చందర్ గౌడ్,డిబిసిడిఓ సుబ్బారెడ్డితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమం కోసం అన్ని రకాల వసతులు కల్పిస్తూ, వారి విద్యాభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. అనంతరం హాస్టల్‌లోని విద్యార్థినులకు దుప్పట్లు పంపిణీ చేశారు. విద్యార్థులు అందుబాటులో ఉన్న ప్రభుత్వ సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత విద్యను అభ్యసించి మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మజ్జిగ నరేష్, వార్డు సభ్యులు బూడిద శేఖర్, బీసీ బాలికల హాస్టల్ వార్డెన్ స్వప్న, బీసీ బాలుర హాస్టల్ వార్డెన్ సునీల్ కుమార్, ఎస్సీ బాలికల హాస్టల్ వార్డెన్ ప్రసన్న, హాస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# త్రిపురారం మండలంలో భూ రీ-సర్వేను పరిశీలించిన మిర్యాలగూడ ఆర్డీఓ రమణారెడ్డి



**జూలై 28 ( మీడియా టుడే) ( నల్లగొండ జిల్లా రిపోర్టర్ )** నల్గొండ జిల్లా త్రిపురారం మండలం కామారెడ్డిగూడెం రెవెన్యూ శివారులో కొనసాగుతున్న భూ రీ-సర్వే పనులను మిర్యాలగూడఆర్డీఓ రమ ణారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అధికారులు సర్వేను పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని సూచించారు. భూ యజమానుల సందేహాలను ఓర్పుతో నివృత్తి చేస్తూ, ఎలాంటి వివాదాలకు తావులేకుండా రికార్డులను కచ్చితంగా నమోదు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, సర్వే సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఉపసర్పంచ్‌ల సమస్యల పరిష్కారానికి కలెక్టర్‌కు వినతి

## -డా సూర్కంటి శ్రీధర్ రెడ్డి చౌటుప్పల్ మండలం యాదాద్రి భువనగిరి జిల్లా ఉప సర్పంచ్ ఫోరం అధ్యక్షులు



**మీడియా టుడే యాదాద్రి భువన జులై 28:** యాదాద్రి భువనగిరి జిల్లా ఉపసర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షులు డా సురుకంటి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉపసర్పంచ్‌ల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. కలెక్టర్ అందుబాటులో లేకపోవడంతో ఫోన్ ద్వారా ఆయనను సంప్రదించగా,జిల్లా రెవెన్యూ అధికారి డిఆర్ఓ జయకి వినతిపత్రం అందజేయాలని సూచించారు. అనంతరం జిల్లా ఉపసర్పంచ్‌లు కలిసి డీఆర్వో జయ కి వినతిపత్రాన్ని అందజేశారు. ఆమె సానుకూలంగా స్పందించి కలెక్టర్‌కు నివేదిస్తానని హామీ ఇచ్చారు. కలెక్టర్‌తో ఫోన్‌లో జరిగిన సంభాషణలో ఉపసర్పంచ్‌ల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి,వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని 17 మండలాల జిల్లా కమిటీ సభ్యులు, మండల అధ్యక్షులు, వివిధ గ్రామాల ఉపసర్పంచ్‌లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమావేశానికి హాజరైన ప్రతి ఒక్కరికీ జిల్లా అధ్యక్షులు డా. సురుకంటి శ్రీధర్ రెడ్డి పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలను పరిష్కరించాలి

### సిపిఎం మండల కార్యదర్శి వేముల బిక్షం బిక్షం



**మీడియా టుడే, జూలై28/ఆలేరు ఆర్సీ:**
ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలను పరిష్కరిచడంతో పాటు, విద్యార్థులకు యూనిఫాం వెంటనే అందించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వేముల బిక్షం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం రోజున పార్టీ పిలుపు మేరకు ఆత్మకూరు(ఎం)మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, మండల విద్యాధికారి(ఎంఈఓ) కార్యాలయం ముందు నిరసన చేసి,వివిధ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఎన్ డి ఎ వెంకటేశ్వర్లుకి ఇవ్వడం జరిగింది. అనంతరం వేముల బిక్షం మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభమై నెల దాటిన ఇప్పటికి విద్యార్థులకు యూనిఫామ్ అందించ లేదని, ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయ ఖాళీలు భర్తీ చేయకపోవడం వల్ల విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని అన్నారు. పాఠశాలల్లో తరగతిగదులు,మరుగుదొడ్లు,త్రాగునీరు విద్యుత్, ఫర్నిచర్, గ్రంధాలయాలు, సైన్స్ కప్యూటర్ ల్యాబ్ వంటి కనీస సౌకర్యాలు కూడ లేవని పేర్కొన్నారు. విద్యార్థులకు అవసరమైన పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫామ్ విద్యా సంవత్సరం ప్రారంభంలోనే అందించాలని, పేద విద్యార్థులకు ఉచ్చిత కోచింగ్ సదుపాయం కల్పించాలని కోరారు. మధ్యాహ్న భోజన పథకాన్ని మరింత నాణ్యతగా అమలు చేసి విద్యార్థులకు పోషకాహారం అందించాలని డిమాండ్ చేశారు. ఒక వైపు ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తామని చెపుతూనే మరోవైపు విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందన్న పేరుతో ప్రభుత్వ పాఠశాలలను మూసివేసే ఆలోచన మానుకోవాలని అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో సీసీ కెమెరాలు విద్యార్థులకు డైరీలు అందించాలి ప్రభుత్వ విద్య వ్యవస్థలను పటిష్ట పరచాలికోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం టౌన్ కార్యదర్శి రాచమల్ల సత్తయ్య మండల కమిటీ సభ్యులు తుమ్మల సత్యనారాయణ రెడ్డి శ్రీశైలం ఏపూరి బుగ్గ రాములు గుండు పురుషోత్తం శ్రీ మల్లేశం ఎల్లయ్యతదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశంలో పాల్గొన్న కలెక్టర్

**నిర్మల్ గ్రామీణం:( మీడియా టుడే) జూలై 28, 2026**
అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు అందించేలా ప్రభుత్వం కృషి చేస్తోందని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. నిర్మల్ గ్రామీణ మండలం కౌట్ల (కె) గ్రామంలో మంగళవారం జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన లబ్ధిదారు మూడ నాగవ్వ కు చెందిన ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశంలో పాల్గొన్నారు. లబ్ధిదారురాలు, అధికారులతో కలిసి రిబ్బను కత్తిరించి గృహ ప్రవేశం చేశారు. అనంతరం ఇంటిని మొత్తాన్ని పరిశీలించారు. ఇప్పటివరకు అందిన డబ్బుల వివరాలు వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గుడిసెలు లేని రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇంటిని నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. హట్ సర్వేను పరిశీలించారు. అంతకుముందు గ్రామ శివారులో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్లను పరిశీలించారు. ఇండ్లకు సంబంధించి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. కల్పించిన వసతులను వాకబు చేశారు. విద్యుత్, త్రాగునీరు, డ్రైనేజీ వంటి మౌళిక సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో మాట్లాడుతూ, గ్రామస్తుల వినతి మేరకు కేటాయింపు పూర్తి అవగా మిగిలిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు అర్హులకు అందిస్తామన్నారు. ఇళ్ల స్థలాలు లేని అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు అందేలా చర్యలు తీసుకుంటామని వివరించారు. సొంత స్థలాలు ఉన్న ఇళ్లు లేని పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామని తెలిపారు. గ్రామంలో నిర్మిస్తున్న ఫామ్ పాండ్ ను పరిశీలించారు. రైతులంతా ఫామ్ పాండ్ ల నిర్మాణాలకు ముందుకు రావాలని అన్నారు. ఈ



కార్యక్రమాలలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, హౌసింగ్ పిడి శ్రీనివాస్ రెడ్డి, తహసిల్దార్ ప్రభాకర్, మున్సిపల్ కమిషనర్ రవి బాబు, ఎంపీడీఓ సుధాకర్, సర్పంచ్ దుమాల రాజు, ఉప సర్పంచ్ రఘు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ సాంకేతికత వైపు ప్రభుత్వం అడుగులు




**నిర్మల్: సోన్ మండలం;**
**(మీడియా టుడే)జూలై 28, 2026**
రైతు నేస్తం కార్యక్రమంతో రైతాంగానికి వ్యవసాయ అంశాలపై స్పష్టమైన అవగాహన కల్పిస్తున్న ప్రభుత్వం రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. వ్యవసాయ సాంకేతికత వైపు ప్రభుత్వం అడుగులు వేస్తుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. హైదరాబాదు నుంచి, మంగళవారం మంత్రి వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల్లోని మండలాల రైతు వేదికల ద్వారా అధికారులు, రైతులతో రైతు నేస్తం 100వ ఎపిసోడ్ సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ, వ్యవసాయాన్ని సులభంగా, లాభసాటిగా మార్చేందుకు సాంకేతికతను వ్యవసాయ రంగానికి జోడించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఆరుతడి పంటలు సాగు చేయాలన్నారు. ఉద్యానవన పంటల సాగుపై రైతులు దృష్టి పెట్టాలన్నారు. ఆయిల్ పామ్ పంటల సాగు వల్ల అధిక లాభాలు వస్తాయని వివరించారు. నేల స్వభావం, నీటి లభ్యత, దిగుబడి, మార్కెటింగ్ సౌకర్యం, తదితర అంశాలను దృష్టిలో ఉంచుకొని రైతులు పంటలు సాగు చేయాలన్నారు. ప్రతి రైతు పంట మార్పిడి విధానాలు పాటించాలని పేర్కొన్నారు. మోతాదుకు మించి ఎరువులను వాడరాదని తెలిపారు. రైతు నేస్తం కార్యక్రమం ద్వారా ప్రపంచ సమాచారాన్ని మొత్తం రైతు ముంగిట్లో ఉంచుతున్నామని అన్నారు. మున్ముందు రైతులు పెద్ద సంఖ్యలో రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొనేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రైతు నేస్తం కార్యక్రమం ద్వారా అధికారులు, వ్యవసాయ శాస్త్రవేత్తల ద్వారా రైతుల్లో పంటలకు సంబంధించి అనేక అంశాలపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. మండల స్థాయి వ్యవసాయ అధికారులంతా తప్పనిసరి ప్రతిరోజు రైతుల మధ్య ఉండాలని చెప్పారు. మంత్రితో నేరుగా, మండలాల నుంచి రైతువేదికల ద్వారా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరైన పలువురు రైతులు మాట్లాడుతూ, వారు అవలంబించిన పంట మార్పిడి విధానాలు, పొందిన లబ్ధి వివరాలు పంచుకున్నారు. పలువురు ఆదర్శ రైతులను మంత్రి సన్మానించారు. సోన్ మండల కేంద్రంలోని రైతు వేదిక నుంచి ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా మాట్లాడుతూ, రైతు వేదికలో నిర్వహించే రైతు నేస్తం కార్యక్రమంలో రైతులందరూ పెద్ద ఎత్తున పాల్గొనాలని అన్నారు. రైతు నేస్తం కార్యక్రమం ద్వారా వ్యవసాయ సంబంధ అనేక అంశాలపై రైతులకు విస్తృత అవగాహన కలుగుతుందని చెప్పారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులను బట్టి పంటలు సాగుచేసుకోవాలని రైతులకు సూచించారు. అనంతరం ఉత్తమ రైతులు, వ్యవసాయ అధికారులను అభినందించి, వారికి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అంజిప్రసాద్, ఉద్యానవన పంటల అధికారి రమణ, పిఎసిఎస్ చైర్మన్ కృష్ణ ప్రసాద్ రెడ్డి, తహసిల్దార్ సంతోష్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# భూ రీ-సర్వే పనులను పారదర్శకంగా, నిర్దేశిత గడువులో పూర్తి చేయాలి

### అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్

**వనపర్తి జిల్లా మీడియా టుడే**
**ప్రతినిధి సి రమేష్ రెడ్డి జూలై 28**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామాల భూ రీ-సర్వే కార్యక్రమాన్ని పారదర్శకంగా, నాణ్యతతో, నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్ ఆదేశించారు. మంగళవారం ఘన్‌పూర్ మండలంలోని మల్కాపూర్ గ్రామం, కొత్తకోట మండలంలోని పుల్లారెడ్డికుంట గ్రామాల్లో కొనసాగుతున్న డిజిటల్ భూ రీ-సర్వే పనులను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సర్వే బృందాలు రైతుల సమక్షంలోనే భూ సరిహద్దులను స్పష్టంగా గుర్తించాలని సూచించారు. డ్రోన్, రోవర్ వంటి ఆధునిక సర్వే పరికరాలను సమర్థవంతంగా వినియోగించి భూ విస్తీర్ణం నమోదులో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అత్యంత ఖచ్చితత్వంతో సర్వే నిర్వహించాలని ఆదేశించారు. సర్వే ప్రక్రియలో రైతులకు ఏవైనా సందేహాలు, అభ్యంతరాలు తలెత్తితే రెవెన్యూ అధికారులు, సర్వేయర్లు వెంటనే స్పందించి వాటిని అక్కడికక్కడే పరిష్కరించాలని సూచించారు. రైతులకు పూర్తి అవగాహన కల్పిస్తూ వారి సహకారంతో రీ-సర్వే పనులను ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు. రీ-సర్వే పూర్తయిన భూములకు సంబంధించిన వివరాలను వెంటనే రెవెన్యూ రికార్డుల్లో నమోదు చేయాలని, భూ యజమానుల వివరాలు, సరిహద్దులు, విస్తీర్ణం వంటి అంశాల్లో ఎలాంటి లోపాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. పనుల నాణ్యతపై రాజీ పడవద్దని, ప్రతి దశను అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని, ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా రీ-



సర్వే ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీలో సర్వే శాఖ ఏడి శ్రీనివాసులు, సంబంధిత రెవెన్యూ అధికారులు, సర్వే బృందాలు, సాంకేతిక సిబ్బంది పాల్గొన్నారు.

# పట్నం కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రులు హరీష్ రావు, సబితా ఇంద్రారెడ్డి




**బాలాపూర్ ( మీడియాటుడే రిపోర్టర్ )జూలై 28 న్యూస్,**
మాతృవియోగాన్ని ఎదుర్కొంటున్న మాజీ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి కుటుంబాన్ని బీఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు పరామర్శించారు. షాబాద్‌లోని మాజీ జెడ్పీటీసీ పట్నం అవినాష్ రెడ్డి నివాసానికి చేరుకున్న మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు, పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి, సత్యవతి రాథోడ్, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్‌లు దివంగత రుక్కమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పట్నం మహేందర్ రెడ్డి, పట్నం నరేందర్ రెడ్డి, పట్నం అవినాష్ రెడ్డి, కుటుంబ సభ్యులు సునీతా రెడ్డి, నీరజా రెడ్డి, స్మృతి రెడ్డి, పుల్ల నర్మదా రెడ్డి తదితరులను పరామర్శించి ధైర్యం చెప్పారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గత వారం నీమ్స్ ఆసుపత్రిలో రుక్కమ్మను పరామర్శించినప్పుడు ఆమె ఉత్సాహంగా మాట్లాడారని హరీష్ రావు, సబితా ఇంద్రారెడ్డి గుర్తు చేసుకున్నారు. రుక్కమ్మ ఆత్మకు భగవంతుడు శాంతిని ప్రసాదించాలని వారు ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, ఎమ్మెల్యేలు చింత ప్రభాకర్, మాణిక్ రావు, మాజీ ఎమ్మెల్యేలు మెతుకు ఆనంద్, మహేష్ రెడ్డి, ధర్మారెడ్డి, మాజీ ఎంపీ మాలోత్ కవిత, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, మాజీ జడ్పీ చైర్‌పర్సన్ బిందు, డీసీసీబీ మాజీ చైర్మన్ కృష్ణారెడ్డి, శ్రీనివాస్ యాదవ్, కొలన్ కృష్ణారెడ్డి, మాజీ జెడ్పీటీసీలు మహిపాల్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పలపహాడు ఉపసర్పంచు,మాజీ ఎంపిటిసి అమెరికా పర్యటనకు వెళ్తున్న సందర్భంగా సన్మానించిన సర్పంచ్ చిన్నం బీరప్ప



**మీడియా టుడే, జూలై28/ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం ఉప్పలపహాడ్ గ్రామ ఉపసర్పంచ్ మర్యాల స్వరాజ్యలక్ష్మి మాజీ ఎంపీటీసీ మర్యాల వెంకటేశ్వర్లు దంపతులు, కుటుంబ సమేతంగా అమెరికా పర్యటనకు వెళ్తున్నందున సందర్భంగా ఉప్పలపహాడ్ గ్రామ సర్పంచ్ చిన్నం బీరప్ప ఆధ్వర్యంలో ఉప్పలపహాడ్ గ్రామస్తులు అందరూ కలిసి మీ ప్రయాణం సుఖవంతంగా ఉండాలని, మంచి అనుభవాలతో, ఆరోగ్యంగా తిరిగి రావాలని కోరుకుంటూ, మన ప్రాంత గౌరవాన్ని అక్కడ నిలబెట్టాలని ఆశిస్తూ వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియచేయటం జరిగింది.

## యాదగిరిగుట్టలో కొవ్వొత్తుల, కాగడాల ర్యాలీ నిర్వహించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**మీడియా టుడే, జూలై28/ఆలేరు ఆర్సీ:**
ఢిల్లీలో నీట్ విద్యార్థులపై జరిగిన లాఠీచార్జికి నిరసనగా యాదగిరిగుట్టలో భారీ కొవ్వొత్తుల, కాగడాల ర్యాలీ నిర్వహించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య. యాదగిరిగుట్ట పట్టణంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పాదాల (వైకుంఠ ద్వారం) వద్ద నుంచి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం మీదుగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వరకు కొవ్వొత్తుల ర్యాలీ.నీట్ పరీక్ష పేపర్ లీక్ ఘటనతో లక్షలాది మంది విద్యార్థులు తీవ్ర ఆందోళనకు గురయ్యారని, తమ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ర్యాలీలో ఆలేరు కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మోత్కూర్ చేనేత సహకార సంఘం ఎన్నికల్లో గెలుపొందిన వారికి సన్మానం

**మీడియా టుడే, జూలై28/ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ చేనేత సహకార సంఘం ఎన్నికల్లో గెలుపొందిన ఉపాధ్యక్షురాలు మంచే పద్మ గోవర్ధన్,కార్యదర్శి మహేశ్వరం మధుసూదన్ మరియు డైరెక్టర్స్ ఎలగందుల సుజాత, పెండెం రాజారాం, జోగు మచ్చగిరి, జల్ది రవిలను శాలువతో ఘనంగా సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పోన్నెబోయిన రమేష్ పట్టణ పార్టీ అధ్యక్షులు జంగ శ్రీను మాజీ మార్కెట్ చైర్మన్లు కొణతం యాకుబ్ రెడ్డి చిప్పలపల్లి మహేంద్రనాథ్ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి గజ్జి మల్లేష్ జిల్లా నాయకులు మద్రి అనిల్ కుమార్ దాసరి తిరుమలేష్ కూరెళ్ల పరమేష్ దబ్బెటి శైలజ మంచే గోవర్ధన్ బయ్యని పిచ్చయ్య సామ పద్మ రెడ్డి చేతరాశి వెంకన్న అన్నందాస్ విద్యాసాగర్ కంచర్ల క్రాంతి కుమార్ రెడ్డి మొరిగాల వెంకన్న ఎలగందుల అమరేందర్ బందెల శ్రీను మొరిగాల శీను కొణతం మహేందర్ రెడ్డి పోన్నె బోయిన మచ్చగిరి చుక్క అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా గంగుల రాజి రెడ్డి పుట్టిన రోజు వేడుకలు

**యాదాద్రి భువనగిరి జిల్లా**
**మీడియా టుడేజూలై 28:**
**రామన్నపేట,ప్రతినిధి**



రామన్నపేట మండల కేంద్రంలో ఘనంగా గంగుల రాజిరెడ్డి జన్మదిన వేడుకలు నకిరేకల్ ఎమ్మెల్యే ప్రధాన అనుచరుడు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రామన్నపేట ముద్దుబిడ్డయువ నాయకులు రామన్నపేట ఆశాకిరణం పల్లివాడ గ్రామ మాజీ సర్పంచ్ గంగుల వెంకట రాజిరెడ్డి జన్మదిన వేడుకలు రామన్నపేట కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక సుభాష్ సెంటర్ వద్ద పెద్ద ఎత్తున వివిధ గ్రామాల సర్పంచుల ఆధ్వర్యంలో పార్టీ వివిధ హోదాలో ఉన్న నాయకుల సమక్షంలో కార్యకర్తల సమక్షంలో ఘనంగా జరిగినవి. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ నందు పండ్ల పంపిణీ కార్యక్రమం చేశారు.

## మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి త్వరగా కోలుకోవాలి మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

### నికార్సయిన ఉద్యమ నాయకుడు సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి ప్రజలకు సేవలు అందించాలని ఆకాంక్ష



బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అస్వస్థతతో సికింద్రాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న మాజీ మంత్రి వర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నేడు ఆసుపత్రికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకుని, ఆయన త్వరగా కోలుకుని మునుపటిలాగే ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు. తెలంగాణ ఉద్యమంలో విశేష పాత్ర పోషించిన నికార్సయిన ఉద్యమ నాయకుడిగా ఆయన మరింత కాలం ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షిస్తూ, భగవంతుడు ఆయనకు సంపూర్ణ ఆరోగ్యం ప్రసాదించాలని కోరుకున్నారు.

మీడియా టుడే

బుధవారం, జూలై 29, 2026

## కేవీకే, గడ్డిపల్లి (ICAR)లో కూరగాయలు మరియు పూల నారు అందుబాటులో ఉన్నాయి

**సూర్యాపేట జిల్లా మీడియా టుడే, స్టాఫ్ రిపోర్టర్: జూలై 28.**

కృషి విజ్ఞాన కేంద్రం (ICAR), గడ్డిపల్లి సూర్యాపేట జిల్లాలో నాణ్యమైన కూరగాయల మరియు పూల నారు రైతులకు అందుబాటులో ఉన్నాయి. ఆసక్తి గల రైతులు నేరుగా కేవీకేను సందర్శించి నారు కొనుగోలు చేయవచ్చు.అందుబాటులో ఉన్న నారు:-1. టమాట: సాహో 3251 -- ?1.50/మొక్క, ఎ్నూ 448 -- ?0.90/మొక్క2. వంగ: కనకదుర్గ, అంకుర్ నితీష్ -- ?0.90/మొక్క3. పచ్చిమిరప: రాశి సోనాల్, అంకుర్ 2121 -- ?1.50/మొక్క4. బంతి: అష్టగంధ ప్లస్, బిగ్ బాల్ ఎల్లో -- ?3.50/మొక్క5. మునగ (ఖాభీ-1): ?20/మొక్క6. పెరటి తోట కూరగాయల విత్తనాల కిట్ (9 రకాలు): ?200/కిట్7. కోకో పీట్ (40 కిలోల బ్యాగ్): ?500/బ్యాగ్సంప్రదింపు సమయం: ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు.ం:?? మరిన్ని వివరాల కోసశ్రీ. కృష్ణ -- 9010212711?? శ్రీ. సతీష్ -- 9542077114.

## నేరాల ఛేదన లో మరింత కీలకమైన భాధ్యతలు నిర్వర్తించాలి

### పోలీస్ కమిషనర్ సునీల్ దత్



**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**

ఖమ్మం: నేరాల గుర్తింపు విషయంలో సెంట్రల్ క్రైమ్ స్టేషన్ మరింత సమర్థవంతంగా పని చేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచించారు. మంగళవారం నగరంలోని సెంట్రల్ క్రైమ్ స్టేషన్‌ను సందర్శించిన పోలీస్ కమిషనర్..నేరాలు, దొంగతనాలు, దోపిడీలు తదితరాలను గుర్తించడంలో దర్యాప్తు అధికారులకు అందిస్తున్న సహాయాన్ని, పాత నేరస్థుల కదలికలకు సంబంధించి ముందస్తు సమాచార సేకరణలో సీసీఎస్ పోలీసుల పనితీరును స్వయంగా పరిశీలించారు.అనంతరం మాట్లాడుతూ... నేరాల ఛేదనలో కీలకంగా వ్యవహరించే సీసీఎస్‌ను పటిష్ఠ పరిచేందుకు అవసరమైన చర్యలు చేపడతామన్నారు.అంతేకాక ప్రాపర్టీ రికవరీపై సీసీఎస్ పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వివిధ రకాలైన నేరాల అదుపునకు అందుబాటులో ఉన్న ఆధునిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవడం ద్వారా సత్ఫలితాలు వస్తున్నాయని పేర్కొన్నారు.పెండింగ్ కేసులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. దర్యాప్తు వేగవంతం చేయడానికి క్రైమ్ బృందాల ఏర్పాటుపై దృష్టి పెట్టాలాని ఆదేశించారు

## కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో సర్ ఓటరు మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలి

### పార్లమెంట్ కోఆర్డినేటర్ కూన శ్రీశైలం గౌడ్




**మీడియా టుడే కుత్బుల్లాపూర్ ప్రతినిధి జూలై 28**

కరీంనగర్ పార్లమెంట్ కోఆర్డినేటర్, కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు శ్రీ కూన శ్రీశైలం గౌడ్ కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని హుజురాబాద్, మానకొండూరు, కరీంనగర్, చొప్పదండి, వేములవాడ, సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గాల్లో కొనసాగుతున్న సర్ (SiR) ఓటరు మ్యాపింగ్ ప్రక్రియపై క్షేత్రస్థాయిలో సమీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయా నియోజకవర్గాల స్థానిక శాసనసభ్యులు, నియోజకవర్గ ఇన్‌చార్జులు, అలాగే పీసీసీ నియమించిన సర్ కార్యక్రమం కోఆర్డినేటర్లతో సమావేశమై, సర్ ప్రక్రియ పురోగతిని సమీక్షించారు. కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు అవసరమైన పలు సూచనలు, సలహాలు అందించారు.ప్రతి బూత్ స్థాయిలో ఓటరు మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు, అందిన అన్ని ఎన్యుమరేషన్ దరఖాస్తులు 100 శాతం డిజిటలైజేషన్ అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కూన శ్రీశైలం గౌడ్ సూచించారు. అర్హులైన ఒక్క ఓటరు కూడా మిగిలిపోకుండా, ప్రతి దరఖాస్తును నిర్దేశిత గడువులోగా ఆన్‌లైన్‌లో నమోదు చేసి ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని ఆయన తెలిపారు.అదేవిధంగా స్థానిక నాయకత్వం, బూత్ స్థాయి కార్యకర్తలు, పీసీసీ నియమించిన కోఆర్డినేటర్లు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ సర్ కార్యక్రమాన్ని ప్రజలకు చేరువ చేయాలని, ప్రతి నియోజకవర్గంలో నిరంతర పర్యవేక్షణతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సమీక్ష సమావేశంలో కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ వోడితల ప్రణవ్, సర్ కరీంనగర్ పార్లమెంట్ కోఆర్డినేటర్ సంతోష్ ముదిరాజ్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్, కరీంనగర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అంజన్ కుమార్, అసెంబ్లీ కోఆర్డినేటర్లు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ,వెంకట్ రమణ , గిరి కొండల్ రెడ్డి ఫక్రుద్దీన్ , మహేష్ , కాంగ్రెస్ ఈఆర్వోలు, పార్టీ బూత్ సూపర్వైజర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



## గన్ లైసెన్స్ హోల్డర్లు ఆయుధాలను చట్టబద్ధంగా, బాధ్యతాయుతంగా వినియోగించాలి

### జిల్లా ఎస్పీ - సునిత రెడ్డి, ఐపీఎస్



**మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి జూలై 28**

జిల్లా పోలీసు కార్యాలయంలో గన్ లైసెన్స్ హోల్డర్లకు ప్రత్యేక అవగాహన మేళా నిర్వహించిన ఎస్పీ ప్రతి లైసెన్స్‌ను స్వయంగా పరిశీలించిన ఎస్పీ లైసెన్స్ హోల్డర్ మరణిస్తే ఆయుధాన్ని పోలీసులకు అప్పగించి లైసెన్స్ రద్దు చేసుకోవాలి ఆయుధాల భద్రత, చట్టబద్ధ వినియోగంపై రాజీ లేదన్న జిల్లా ఎస్పీజిల్లాలో గన్ లైసెన్స్ కలిగి ఉన్న ప్రతి ఒక్కరూ ఆయుధాలను చట్టబద్ధమైన అవసరాలకు మాత్రమే వినియోగిస్తూ సమాజ భద్రత పట్ల అత్యంత బాధ్యతతో వ్యవహరించాలని, ఆయుధాన్ని కలిగి ఉండటం ఒక హక్కు మాత్రమే కాకుండా ప్రజల ప్రాణ, ఆస్తుల భద్రతను కాపాడే బాధ్యత కూడా అని జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్. పేర్కొన్నారు. మంగళవారం రోజు జిల్లా పోలీసు కార్యాలయం సమావేశ భవనంలో వనపర్తి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్ గన్ లైసెన్స్ హోల్డర్స్ కు ప్రత్యేక అవగాహన మేళా నిర్వహించి జిల్లాలోని గన్ లైసెన్స్ హోల్డర్లతో ప్రత్యక్షంగా సమావేశమై ప్రతి లైసెన్స్‌ను స్వయంగా పరిశీలించి, ఆయుధాల భద్రత, లైసెన్స్ నిబంధనలు, రెన్యువల్, వారసత్వ బదిలీ, చట్టపరమైన బాధ్యతలపై సమగ్ర అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ...ప్రభుత్వం గన్ లైసెన్స్ మంజూరు చేయడం అంటే కేవలం ఆయుధాన్ని కలిగి ఉండేందుకు అనుమతి ఇవ్వడం మాత్రమే కాదు... చట్టాన్ని గౌరవిస్తూ సమాజ భద్రతను పరిరక్షించే బాధ్యతను మీపై నమ్మకంతో అప్పగించినట్టే. ప్రతి గన్ లైసెన్స్ హోల్డర్ ఆ విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా చట్టాన్ని అక్షరాలా పాటిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. ఆయుధాలను వ్యక్తిగత కక్షలు, భూవివాదాలు, రాజకీయ విభేదాలు, సామాజిక కార్యక్రమాలు లేదా ప్రజల్లో భయాందోళనలు సృష్టించే విధంగా ఎట్టి పరిస్థితుల్లోనూ వినియోగించరాదని స్పష్టం చేశారు. చట్టవిరుద్ధంగా ఆయుధాలను ప్రదర్శించడం, బెదిరింపులకు ఉపయోగించడం లేదా నిర్లక్ష్యంగా నిర్వహించడం వంటి చర్యలను పోలీసు శాఖ ఏమాత్రం సహించదని, అలాంటి వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రతి గన్ లైసెన్స్ హోల్డర్ తన లైసెన్స్ గడువును ఎప్పటికప్పుడు పరిశీలించి, గడువు ముగియకముందే తప్పనిసరిగా రెన్యువల్ చేసుకోవాలని సూచించారు. గడువు ముగిసిన లైసెన్స్‌తో ఆయుధాన్ని కలిగి ఉండటం కూడా చట్టపరమైన నేరమేనని పేర్కొన్నారు. ఆయుధాలను ఎల్లప్పుడూ భద్రమైన ప్రదేశంలో ఉంచి, అనుమతి లేని వ్యక్తుల చేతికి చేరకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.అలాగే లైసెన్స్ హోల్డర్ మరణించిన వెంటనే వారి కుటుంబ సభ్యులు లేదా వారసులు ఆలస్యం చేయకుండా సంబంధిత పోలీస్ స్టేషన్ లేదా జిల్లా పోలీసు కార్యాలయానికి సమాచారం అందించి ఆయుధాన్ని వెంటనే పోలీసుల వద్ద డిపాజిట్ చేయాలని సూచించారు. అనంతరం చట్టబద్ధమైన విధానంలో గన్ లైసెన్స్ రద్దు లేదా వారసత్వ బదిలీ ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. ఈ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించినా సంబంధిత అధికారులతో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, జిల్లాలో ఇలాంటి కేసులను వెంటనే గుర్తించి గన్ లైసెన్స్ రద్దు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని పోలీసు అధికారులను ఆదేశించినట్లు ఎస్పీ తెలిపారు.చట్టాన్ని గౌరవించే ప్రతి గన్ లైసెన్స్ హోల్డర్ పోలీసు శాఖకు బాధ్యతాయుత భాగస్వామిగా ఉంటూ జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణలో సహకరించాలని, ప్రజల్లో భద్రతా భావన పెంపొందించడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించాలని జిల్లా ఎస్పీ అన్నారు.ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పీ, గిరిబాబు, డిసిఆర్బి డిఎస్పీ, బాలాజీ నాయక్, వనపర్తి సీఐ,సుగంధ రత్నం, కొత్తకోట సీఐ,రాంబాబు, ఆత్మకూర్బి ఏ శివకుమార్ స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, డిసిఆర్బి ఎస్సై,తిరుపతిరెడ్డి, జిల్లాలోని ఎస్సైలు మరియు గన్ లైసెన్స్ హోల్డర్లు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## మహిళల ఆర్థిక సాధికారతకు సింగరేణి చేయూత

### ఉచిత వృత్తి విద్యా శిక్షణా కోర్సులను ప్రారంభించిన జీఎం జి.వి. కిరణ్ కుమార్

**కొత్తగూడెం, జూలై 28: వినోద్ మీడియా టుడే**

మహిళలు వృత్తి విద్యా కోర్సులను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించాలని సింగరేణి జీఎం (పర్సనల్) వెల్ఫేర్ & సీఎస్ఆర్ జి.వి. కిరణ్ కుమార్ పిలుపునిచ్చారు.సింగరేణి కార్పొరేట్ ఏరియాలోని సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో మంగళవారం మూడు నెలలపాటు నిర్వహించనున్న ఉచిత వృత్తి విద్యా శిక్షణా కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. బాబుక్యాంప్, పోస్టాఫీస్ ప్రాంత మహిళలకు టైలరింగ్, ఎంపీ క్వార్టర్స్, సుజాతనగర్ మహిళలకు మగ్గం వర్క్స్, ఎన్‌కే నగర్ మహిళలకు బ్యూటీషియన్ శిక్షణ అందించనున్నారు.ఈ సందర్భంగా జి.వి. కిరణ్ కుమార్ మాట్లాడుతూ, ఉద్యోగుల కుటుంబ మహిళలు, ప్రాజెక్టు ప్రభావిత ప్రాంతాలు మరియు పరిసర ప్రాంతాల మహిళలు ఉపాధి అవకాశాలు పొందేలా సింగరేణి సేవా సమితి ఈ శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తోందన్నారు. శిక్షణను క్రమం తప్పకుండా అభ్యసించి నైపుణ్యాలు పెంపొందించు కోవాలని సూచించారు.శిక్షణ పూర్తయ్యాక నిర్వహించే పరీక్షల్లో ఉత్తీర్ణులైన వారికి "ఖాదీ గ్రామోద్యోగ్ మహా విద్యాలయ హైదరాబాద్" నుంచి సర్టిఫికెట్లు అందజేస్తామని తెలిపారు. శిక్షణ పొందిన మహిళలు స్వయం ఉపాధి యూనిట్లు స్థాపించి మరికొందరికి ఉపాధి కల్పించాలని, వారు తయారు చేసిన ఉత్పత్తులను హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్‌లో స్టాల్స్ ఏర్పాటు చేసి విక్రయించేందుకు కూడా సింగరేణి సహకారం అందిస్తుందని పేర్కొన్నారు. అనంతరం 2024--25 సంవత్సరంలో వృత్తి శిక్షణ పూర్తి చేసిన మహిళలకు సర్టిఫికెట్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో డీజీఎంలు కేసా నారాయణరావు, బి. శివకేశవరావు, డీవైపీఎం కే.



శివకుమార్, వెల్ఫేర్ పీఏ కే. వరప్రసాదరావు, సేవా కోఆర్డినేటర్ ఇజాజ్ షరీఫ్, సేవా సెక్రటరీ మాధవి స్వర్ణలత, సేవా కోఆర్డినేటర్లు మునీలా, పుష్ప, రమాదేవి, అరుణ, పద్మావతి, శిక్షకులు, సేవా సభ్యులు మరియు శిక్షణార్థులు పాల్గొన్నారు.

## SIR కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### BLA\కు ఖLR కీలక ఆదేశాలు



**బాలాపూర్ (మీడియాటుడే రిపోర్టర్ ) జూలై 28 న్యూస్**

మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ శ్రీ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి (ఖా=) ఆదేశాల మేరకు రామకృష్ణాపురం, ఎన్టీఆర్ నగర్ డివిజన్ల పరిధిలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి దీూాలకు ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఖా= సూచనలను మరోసారి కార్యకర్తలకు వివరించి, ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎ×=) కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని పిలుపునిచ్చారు.ప్రతి దీూా ఇంటింటికీ వెళ్లి ఎన్యూమరేషన్ ఫారమ్‌లను అందజేయాలని, ఆగస్టు 3వ తేదీలోపు ప్రతి అర్హ ఓటరికి ఫారమ్ చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి దీూా తనతో పాటు 5 నుంచి 10 మంది కాంగ్రెస్ కార్యకర్తలను తీసుకుని ఇంటింటికీ వెళ్లి ఫారమ్‌ల పంపిణీ, నింపించడం, అందని వారికి అందజేయడం, దీూాలతో సమన్వయం చేయడం, ఇంటి పెద్ద పేరు, ఫోన్ నంబర్ నమోదు చేయడం వంటి కార్యక్రమాలను తప్పనిసరిగా చేపట్టాలని తెలిపారు.ఆగస్టు 3 వరకు కాంగ్రెస్ శ్రేణులు, దీూాలు, బూత్ ఏజెంట్లు పూర్తిస్థాయిలో ఎ×= కార్యక్రమంపైనే దృష్టి సారించాలని సూచించారు. ఎ×= ఫారమ్‌ల సేకరణ కేంద్రాలు, గ్రామపంచాయతీలు, దీూాలు, దీూాలను ఖా= ఆకస్మికంగా సందర్శిస్తూ క్షేత్రస్థాయిలో పనితీరును పరిశీలిస్తున్నారని పేర్కొన్నారు.ఓటర్ల వివరాల నవీకరణ పురోగతి, ప్రజల్లో అవగాహన కార్యక్రమాలను స్వయంగా పరిశీలించాలని ఖా= తన సిబ్బందికి ఆదేశించినట్లు తెలిపారు. ఒక వ్యక్తికి రెండు చోట్ల ఓటు నమోదు ఉండటం చట్టవిరుద్ధమని, ప్రతి ఒక్కరూ ఒక్కచోట మాత్రమే ఓటు నమోదు చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.అలాగే ఖాజజ నిర్దేశించిన నమూనా ప్రకారం ప్రతి దీూా ప్రతిరోజు సాయంత్రం తన రోజువారీ నివేదికను సిద్ధం చేసి పంపించాలని ఆదేశించారు.

## నర్సయ్యగూడెం గ్రామంలో ఆకస్మిక తనిఖీ నిర్వహించిన ఎంపీడీవో : జలంధర్ రెడ్డి

**మీడియా టుడే వలిగొండ జూలై : 28**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని నర్సయ్య గూడెం గ్రామాన్ని మంగళవారం రోజు ఆకస్మిక తనిఖీ నిర్వహించిన ఎంపీడీవో జి జలంధర్ రెడ్డి. ఈ సందర్భంగా గ్రామ పంచాయితీ కార్యాలయాన్ని సందర్శించి హాజరు రిజిస్టర్‌తో పాటు గ్రామ పంచాయితీకి సంబంధించిన ఇతర రికార్డులను పరిశీలించారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించి, పెండింగ్‌లో ఉన్న నిర్మాణాలను ప్రాధాన్యత ఆధారంగా త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. దోమల ద్వారా వ్యాధులు వ్యాపించే అవకాశాలు అధికంగా ఉన్నందున గ్రామ పరిసరాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లడం, నిల్వ నీటిలో ఆయిల్ బాల్స్ వినియోగించడం, అలాగే ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం ఉపాధి హామీ (ఈజీఎస్) పనులను పరిశీలించి, కూలీలను అధిక సంఖ్యలో సమీకరించి అప్పగించిన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఎల్-నినో ప్రభావం కారణంగా భవిష్యత్తులో వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున ప్రతి నీటి బొట్టును సంరక్షించే విధంగా నీటి సంరక్షణ పనులను అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలని, అలాగే ప్రతి ఇంటికి



ఒక ఇంకుడు గుంత తప్పకుండా ఉండాలి అని ప్రజలకు మరియు అధికారులకు సూచించారు. ఈ తనిఖీలో గ్రామ సర్పంచ్ పసాల జ్యోతి, గ్రామ పంచాయతీ కార్యదర్శి బి. సుజాత, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## తెలంగాణ రక్షణ సేన (TRS) పార్టీ హుజూర్ నగర్ నియోజకవర్గ ఇంఛార్జిగా యారం శ్రీనివాస్ రెడ్డి(Y.S.R) నియామకం

**సూర్యాపేట జిల్లా/ హుజూర్ నగర్**
**మీడియా టుడే, స్టాఫ్ రిపోర్టర్: జూలై 28.**

తెలంగాణ రక్షణ సేన ఎ్నూ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత గారు అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జిల నియామక ప్రక్రియలో భాగంగా హుజూర్ నగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి గా యారం శ్రీనివాస్ రెడ్డిని నియమించారు. ఈ సందర్భంగా యారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. నా పై నమ్మకంతో



నియోజకవర్గ ఇంచార్జి గా నియమించిన ఎ్నూ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కవిత ఇచ్చే కార్యాచరణను అమలు చేస్తూ నియోజకవర్గంలో ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తూ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని అన్నారు ప్రతి ఊరికి ప్రతి గడపకు తెలంగాణ రక్షణ సేన (ఎ్నూ) పార్టీ జెండాను, పార్టీ సిద్ధాంతాలను పరిచయం చేస్తానని వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో హుజూర్ నగర్ అసెంబ్లీ నియోజకవర్గ గెలుపే ధ్యేయంగా పని చేస్తానని కవితను ముఖ్యమంత్రిని చేయడమే మా లక్ష్యం అని తద్వారా తెలంగాణ అభివృద్ధి చెందుతుందని పేద బడుగు బలహీనర్గాలకు న్యాయం జరుగుతుందని అన్నారు.

## పహిల్వాన్ పురం గ్రామ శివార్‌లో క్రషర్ మిల్లు ఏర్పాటును వెంటనే నిలిపివేయాలి

### గ్రామపంచాయతీ కార్యదర్శి వినతి పత్రం అందజేసిన రైతులు




**మీడియా టుడే వలిగొండ జూలై : 28**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పైల్వాన్ పురం గ్రామ శివారులో ఏర్పాటు చేయనున్న క్రషర్ మిల్లుకు అనుమతి ఇవ్వకూడదని వినతిపత్రం గ్రామపంచాయతీ కార్యదర్శులు అందజేసిన గ్రామ రైతులు. క్రషర్ మిల్లు ఏర్పాటుతో పర్యావరణ కాలుష్యం పెరిగి, వ్యవసాయ భూములు, పంటలు, భూగర్భ జలాలు దెబ్బతింటాయని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామ ప్రజల ఆరోగ్యంపై కూడా ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అధికారులు వెంటనే జోక్యం చేసుకుని క్రషర్ మిల్లు అనుమతులను ఇవ్వకూడదని , రైతుల సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కి ఎమ్మార్వో కి వలిగొండ మైనింగ్ డిపార్ట్మెంట్ అధికారికి తదుపరి వినతిపత్రాన్ని పహిల్వాన్ పురం గ్రామపంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం గ్రామ రైతులు

## దుగ్గొండి మండల ఎన్‌హెచ్ఆర్‌సీ (ఎన్జీఓ) చైర్మన్‌గా బండారి ప్రకాష్ నియామకం

### ఐడెంటిటీ కార్డు అందజేసిన జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్



**నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి జులై 28(మీడియా టుడే న్యూస్ )**

నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్జీఓ) జాతీయ చైర్మన్ అయిలినేని శ్రీనివాసరావు ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా కమిటీల ఏర్పాటు కొనసాగుతోంది. ఇందులో భాగంగా ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్, వరంగల్ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ దుగ్గొండి మండలం బిక్కాజిపల్లె గ్రామానికి చెందిన బండారి ప్రకాష్‌ను నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్జీఓ) దుగ్గొండి మండల చైర్మన్‌గా నియమించారు. ఈ సందర్భంగా బండారి ప్రకాష్‌కు సంస్థ ఐడెంటిటీ కార్డును డ్యాగల శ్రీనివాస్ అందజేశారు. మానవ హక్కుల పరిరక్షణ, ప్రజా సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట డివిజన్ జనరల్ సెక్రటరీ కడారి సురేష్, మట్ట రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆషాడ మాస బోనాల జాతర సాంస్కృతిక ఉత్సవాలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి



**మీడియా టుడే కుత్బుల్లాపూర్ ప్రతినిధి జూలై 28**

SM న్యూస్ మేనేజింగ్ డైరెక్టర్ మామిండ్ల సందీప్ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, కొంపల్లి లోని-ూవీ= గార్డెన్స్ లో నిర్వహించిన ఆషాడ మాస బోనాల జాతర సాంస్కృతిక ఉత్సవాల కార్యక్రమం ఘనంగా నిర్వహించిన ఆలయ కమిటీ

ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సారథి సభ్యులు దరువు అంజన్న,కొంపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆదిరెడ్డి మోహన్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బైరి ప్రశాంత్ గౌడ్, అన్నారం గోపాల్ రెడ్డి, జిల్లా లేబర్ సెల్ అధ్యక్షులు కందాడి సుదర్శన్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి ఉపేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు జయభేరి గోపాల్ రెడ్డి, అంజి ముదిరాజ్, పూర్ణచందర్, శ్రీనివాస్ గౌడ్, ఎర్రోళ్ల కృష్ణ పాల్గొన్నారు.

## పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించినభారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి



**నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి జులై 28(మీడియా టుడే న్యూస్ )**

తీవ్ర అస్వస్థతతో చికిత్స పొందుతున్న నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డిని భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి శనివారం సికింద్రాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులు, కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యంగా ఉండాలని, త్వరగా కోలుకుని ప్రజల మధ్యకు రావాలని ఆకాంక్షించారు.

# కాలానికి అనుగుణంగా తీరొక్క కూరగాయల సాగు

### ఎల్ నినో ప్రభావానికి అధిగమించేందుకు మారుపాక రైతు వినూత్న విధానంలో ముందుకు

### పరిశీలించి అభినందించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్- మారుపాకలో 30 గుంటల్లో ఆరు రకాల కూరగాయలు సాగు చేస్తున్న రైతు చెరుకు తిరుపతి



**మీడియా టుడే , జూలై 28**
**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్**

కాలానికి అనుగుణంగా తీరొక్క కూరగాయల సాగు

ఎల్ నినో ప్రభావానికి అధిగమించేందుకు మారుపాక రైతు వినూత్న విధానంలో ముందుకు పరిశీలించి అభినందించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

మారుపాకలో 30 గుంటల్లో ఆరు రకాల కూరగాయలు సాగు చేస్తున్న రైతు చెరుకు తిరుపతి : కాలానికి అనుగుణంగా తీరొక్క కూరగాయలు సాగు చేస్తున్నారు వేములవాడ అర్బన్ మండలం మారుపాక గ్రామానికి చెందిన చెరుకు తిరుపతి. ఎల్ నినో ప్రభావంతో తక్కువ వర్షపాతం కురిసే అవకాశం ఉండడం, భూ గర్భ జలాలు రానురాను తగ్గుముఖం పడుతున్న నేపథ్యంలో ప్రస్తుత వాతావరణ పరిస్థితులు భిన్నంగా నమోదు అవుతున్నాయి. సంప్రదాయ వరి ఇతర పంటలకు సాగు నీరు ఎక్కువ అవసరం అవుతుంది. ఎల్ నినో ప్రభావం తక్కువ వర్షపాతంతో ఇబ్బందులు అధిగమించేందుకు తనకు ఉన్న ఐదు ఎకరాలను బీడుగా వదిలివేయవద్దని, తక్కువ నీటితో ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసి ఆదాయం పొందాలనే ఉద్దేశంతో వేములవాడ అర్బన్ మండలం మారుపాక గ్రామానికి చెందిన చెరుకు తిరుపతి అనే రైతు తనకు ఉన్న ఐదు ఎకరాల భూమిలో వరికి బదులుగా ఇతర పంటలు సాగు చేస్తానని నిర్ణయించుకున్నారు. దాదాపు 30 గంటల విస్తీర్ణంలో ప్రస్తుతం బీరకాయ, కాకర కాయ, బెండకాయ, గోరు చిక్కుడు, సోర కాయ, మెంతి కూర సాగు చేస్తున్నారు. ఇప్పుడు బీరకాయ పంట చేతికి వచ్చింది. మిగతా భూమిలో వివిధ పంటలు సాగు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకుంటున్నారు.

**వరికి బదులుగా కూరగాయలు**

వేములవాడ అర్బన్ మండలం మారుపాకలో రైతునేస్తం కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆ రైతు వివిధ రకాల కూరగాయలు సాగు చేస్తున్న విషయం తెలిసి నేరుగా ఆతడి వ్యవసాయ భూమికి వెళ్లారు. ఏ ఏ పంటలు వేస్తున్నారు? ఎంత విస్తీర్ణంలో వేశారు? సాగులో మెలకువలు .. సాగు విధానం తదితర అంశాలపై తిరుపతిని జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల కు అనుగుణంగా చెరుకు తిరుపతి కూరగాయలు సాగు చేయడాన్ని చూసి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అభినందించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ఎల్ నినో ప్రభావంతో వర్షాలు తక్కువగా కురిసే అవకాశం ఉందని, భూగర్భ జలాలు తగ్గుతున్నాయని వెల్లడించారు. ఈ నేపథ్యంలో రైతు సంప్రదాయ పంటలు సాగు చేయకుండా కూరగాయలు సాగు చేస్తున్నారని వివరించారు. వరికి బదులుగా కూరగాయలు సాగు చేసి ఆదాయం పొందే మార్గాన్ని రైతు అవలంబిస్తున్నారని తెలిపారు. వివిధ రకాల కూరగాయలు సాగు చేయడంతో తనకు మంచి ఆదాయం వచ్చే అవకాశం ఉందని, వాతావరణ ఇబ్బందులు, నీటి సమస్య దూరం చేసుకునే అవకాశం ఉందని వెల్లడించారు. అలాగే సేంద్రియ ఎరువులు ఉపయోగించి పంటలు సాగు చేస్తే రైతులకు మరింత ఎక్కువ ఆదాయం వచ్చే అవకాశం ఉందని తెలిపారు. మిగతా రైతులు కూడా తమకు ఉన్న భూమిలో ఆరుతడి పంటలు, కూరగాయలు సాగు చేసి ఆదాయం పొందాలని, ప్రస్తుత వాతావరణ ఇబ్బందుల నుంచి బయట పడాలని పిలుపు నిచ్చారు. ఉద్యానవన శాఖ ఇతర శాఖల నుంచి వచ్చే ప్రభుత్వ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ ఏడాది రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు సాగాలని పిలుపు నిచ్చారు. పరిశీలనలో వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, ఆత్మ కమిటీ వేములవాడ డివిజన్ అధ్యక్షుడు ముస్కు ముకుందరెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్ జయంత్ కుమార్ తదితరులు ఉన్నారు

# రైతు సేవలకు గుర్తింపు.. డా. కొమరం లక్ష్మణరావుకు విశిష్ట పురస్కారం

### - ఉత్తమ వ్యవసాయ విస్తరణ అధికారిగా జిల్లా కలెక్టర్ అంకిత్ చేతుల మీదుగా సన్మానం.

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,జులై28(మీడియా టుడే):** రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "రైతు నేస్తం" కార్యక్రమం విజయవంతంగా 100వ ఎపిసోడ్ పూర్తి చేసుకున్న సందర్భంగా, కార్యక్రమంలో నిరంతరం పాల్గొంటూ రైతులకు సాంకేతిక సేవలు అందించిన ఉత్తమ అధికారులు, ప్రగతిశీల రైతులను ప్రభుత్వం ఘనంగా సత్కరించింది. ఈ సందర్భంగా మణుగూరు మండల వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ) డాక్టర్ కొమరం లక్ష్మణరావు ఉత్తమ అధికారిగా ఎంపికయ్యారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ మరియు జిల్లా వ్యవసాయ అధికారి వి. బాబురావు చేతుల మీదుగా ఆయన సత్కారం అందుకున్నారు. డాక్టర్ కొమరం లక్ష్మణరావు రైతు నేస్తం కార్యక్రమంలోని అన్ని ఎపిసోడ్లలో చురుకుగా పాల్గొంటూ రైతులకు ఆధునిక వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానం, పంటల యాజమాన్య పద్ధతులు, వాతావరణానుకూల సాగు విధానాలు, పంటల వైవిధ్యీకరణ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సమగ్ర వ్యవసాయ నిర్వహణ వంటి అంశాలపై నిరంతరం అవగాహన కల్పిస్తూ విశేష సేవలు అందించారు. రైతులకు శాస్త్రీయ వ్యవసాయంపై అవగాహన పెంపొందించడంలో ఆయన చేసిన కృషిని గుర్తిస్తూ ఈ గౌరవాన్ని ప్రదానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు, సహోద్యోగులు, రైతులు డాక్టర్ కొమరం లక్ష్మణరావును అభినందించారు .భవిష్యత్తులో కూడా రైతులకు మరింత నాణ్యమైన సాంకేతిక సేవలు అందిస్తూ వ్యవసాయాభివృద్ధికి తన



సేవలను కొనసాగించాలని ఆకాంక్షించారు.

# పోక్సో నేరాలపై జిల్లా పోలీసుల ఉక్కుపాదం

### పోక్సో నిందుతులకు వరుస కఠిన శిక్షలు.

### పోక్సో కేసులో నిందితుడికి 20 ఏళ్ల శిక్షతో సంచలన తీర్పు - జిల్లా ఎస్పీ మహేష్ బి . గితే



**రాజన్న సిరిసిల్ల మండల రిపోర్టర్ : మీడియా టుడే , జూలై 28 :**

సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన మైనర్ బాలిక పై లైంగిక వేధింపుల (పోక్సో) కేసులో నిందితుడుకి 20 సంవత్సరాలు జైలు శిక్ష, 2000/- రూ. జరిమానా విధిస్తు సిరిసిల్లా పోక్సో కోర్టు న్యాయమూర్తి రాధిక జైస్వాల్ మంగళవారం తీర్పు వెల్లడించినట్టు జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే తెలిపారు

**కేసు వివరాలు...**

సిరిసిల్ల కి చెందిన బుర్లా చంద్ర శేఖర్ అనే వ్యక్తి సిరిసిల్ల కి చెందిన ఒక మైనర్ బాలికను లైంగిక వేధింపులకు గురి చేయగా, బాలిక యొక్క తల్లి పిర్యాదు మేరకు సిరిసిల్ల పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి అప్పటి సిరిసిల్ల డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి దర్యాప్తు అనంతరం నిందితుడిని రిమాండ్ కి తరలించి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేసారు.

**కోర్టు తీర్పు...**

కోర్టు విచారణలో భాగంగా అదనపు ఎస్పీ చంద్రయ్య పర్యవేక్షణలో కోర్టు మానిటరింగ్ ఎస్.ఐ లు రవీందర్ నాయుడు, శ్రవణ్ ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ జనార్ధన్,కోర్టు మానిటరింగ్ కానిస్టేబుల్ నవీన్, పోక్సో కోర్టు కానిస్టేబుల్ వెన్నెల కోర్టులో 15 మంది సాక్షులను ప్రవేశపెట్టగా ప్రాసిక్యూషన్ తరుపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ రజినీకాంత్ వాదించగా, శాస్త్రీయ ఆధారాలు, సాక్ష్యాలు పరిశీలీశీచిన న్యాయమూర్తి నేరము రుజువు కావడంతో నిందితుడైన బుర్లా చంద్ర శేఖర్ కి 20 సంవత్సరాలు జైలు శిక్ష,రూ. 2000 జరిమాన విధించారు. పోక్సో కేసుల్లో జిల్లా పోలీసులు సమర్థవంతమైన దర్యాప్తు చేపట్టి, ప్రాసిక్యూషన్ సమన్వయంతో వేగవంతమైన విచారణ జరిపిస్తూ నిందితులకు వరుసగా కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటున్నారు.నేరం చేసిన వారు ఎవరైనా చట్టం నుంచి తప్పించుకోలేరని, కఠిన శిక్షల ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమవుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈకేసులో పకడ్బందీగా దర్యాప్తు జరిపి నిందితుడికి శిక్ష పడేలా కృషి చెసిన అప్పటి విచారణ అధికారి డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి , ప్రస్తుత డిఎస్పీ నాగేంద్రచారి,ప్రస్తుత సి.ఐ శ్రీనివాస్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ రజినీకాంత్,కోర్టు మానిటరిశీగ్ ఎస్.ఐ లు రవీందర్ నాయుడు,శ్రవణ్, కోర్టు కానిస్టేబుల్ జనార్దన్,కోర్టు మానిటరింగ్ కానిస్టేబుల్ నవీన్,పోక్సో కోర్టు కానిస్టేబుల్ వెన్నెల లను జిల్లా ఎస్పీ అభినందిచారు.

# గిరిజన సంస్కృతి -- సంప్రదాయాలకు ప్రతీక తీజ్ పండుగ



**సూర్యాపేట జిల్లా - మీడియా టుడే, స్టాఫ్ రిపోర్టర్: జూలై 28.**

తీజ్ పండుగ ఐక్యతకు ప్రతీక.సూర్యాపేట పట్టణంలోని 6వ వార్డు వస్త్రం తండలో బంజారా, లంబాడీ సోదర సోదరీమణులు అత్యంత భక్తిశ్రద్ధలతో, సంప్రదాయబద్ధంగా నిర్వహించిన తీజ్ పండుగ వేడుకల్లో ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు మొరిశెట్టి లక్షాది పాల్గొన్నారు. ఈ సందర్భంగా తీజ్ పండుగ జరుపుకుంటున్న బంజారా సోదర సోదరీమణులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రకృతిని ఆరాధిస్తూ, బంజారా సంస్కృతి, సంప్రదాయాలు, ఐక్యతను చాటిచెప్పే తీజ్ పండుగ మన తెలంగాణ సాంస్కృతిక వైవిధ్యానికి ప్రత్యేక నిదర్శనం అని పేర్కొన్నారు. సేవాలాల్ మహారాజ్ ఆశీస్సులతో తండాలో సుఖసంతోషాలు వెల్లివిరియాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో 6వ వార్డు కౌన్సిలర్ చిలుముల సునీల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ దారావత్ నీలాభాయి లింగనాయక్, మున్సిపల్ కౌన్సిలర్ కొండపల్లి దిలీప్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం, శ్రీ దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగెళ్ల కరుణాకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ చీఫ్ ఆలేటి మాణిక్యం, జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగెల్లి అరుణ్, రాచకొండ శ్రీనివాస్, సైదిరెడ్డి(మార్బుల్ ), జూలకంటి నాగరాజు, 6వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన కలెక్టరేట్ చివరి దశ సుందరీకరణ పనులను వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ బోర్డడే హేమంత్ సహదేవరావు

**ములుగు జిల్లా జులై28(మీడియా టుడే)**

నూతన కలెక్టరేట్ భవన సముదాయంలో కొనసాగుతున్న చివరి దశ సుందరీకరణ పనులను వేగవంతం చేసి, నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ నిర్ణీత గడువులో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బోర్డడే హేమంత్ సహదేవరావు సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం నూతన సమీకృత కలెక్టరేట్ భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ బోర్డడే హేమంత్ సహదేవరావు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా భవన సముదాయంలో చేపడుతున్న ల్యాండ్‌స్కేపింగ్, అంతర్గత రహదారులు, పచ్చదనం, విద్యుత్ దీపాల ఏర్పాటు, పార్కింగ్, తాగునీటి సౌకర్యం, పారిశుద్ధ్యం, ఉద్యానవన అభివృద్ధి తదితర పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలకు అన్ని శాఖల సేవలు ఒకే చోట మెరుగైన వాతావరణంలో అందించే విధంగా నూతన కలెక్టరేట్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని అన్నారు. మిగిలిన పనులను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేసి, భవన



సముదాయం పరిశుభ్రంగా, ఆకర్షణీయంగా ఉండేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి,ఆర్ అండ్ బి ఈ ఈ శ్యామ్ సింగ్ మునిసిపాలిటీ కమిషనర్ సంపత్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు బకాయిలు విడుదల చేయకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు

## -బీజేపీ జిల్లా అధ్యక్షులు,దినేష్ పటేల్ కులాచారి



**నిజామాబాదు జులై 28 (మీడియా టుడే ప్రతినిధి):** ఇందూరు బీజేవైఎం ఆధ్వర్యంలో ప్రైవేట్ కళాశాలల్లో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థుల నుంచి సంతకాల సేకరణ మిస్ కాల్ ఉద్యమం ప్రారంభించారు బీజేవైఎం జిల్లా అధ్యక్షులు వంశీ గౌడ్ అధ్యక్షతన ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి హాజరైనారు ఈ సందర్భంగా దినేష్ పటేల్ మాట్లాడుతూ రాష్ట్రంలోని విద్యార్థుల భవిష్యత్తుతో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ఎన్నికల సమయంలో విద్యార్థులకు ఎన్నో హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పూర్తిగా విస్మరించిందని అన్నారు.ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడంతో వేలాది మంది విద్యార్థులు చదువును కొనసాగించలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు ఫీజుల కోసం విద్యార్థులపై ఒత్తిడి తీసుకువస్తున్నాయని పేర్కొన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు అప్పులు చేసి చదువుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.విద్యార్థుల విద్య హక్కును కాపాడాల్సిన ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం బాధాకరమని, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలన్నింటినీ వెంటనే విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడడం మానుకుని విద్యా వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. లేని యెడల ఇందూరు జిల్లాలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామ్మానరు కావాలి ఈ ప్రభుత్వనికి విద్యార్థుల ఉసురు తాగుల్తది అన్నారు బీజేవైఎం జిల్లా అధ్యక్షులు వంశీ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలపై బీజేవైఎం నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు. సంతకాల సేకరణ ద్వారా విద్యార్థుల గళాన్ని ప్రభుత్వానికి వినిపిస్తున్నామని, ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలన్నింటినీ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం వెంటనే స్పందించి బకాయిలను విడుదల చేయకపోతే బీజేపీ, బీజేవైఎం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా , రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులతో కలిసి భారీ ఆందోళనలు, ధర్నాలు, నిరసన కార్యక్రమాలు చేపట్టి పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం తెలంగాణ రాష్ట్ర కో-కోశాధికారి అమంద్ విజయ్ కృష్ణ, బీజేపీ జిల్లా నాయకులు విపుల్ రావు, రాకేష్, రాజ్ గణేష్, బీజేపీ ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఓం సింగ్, బీజేవైఎం నాయకులు సాయి ప్రవీణ్తో పాటు పలువురు బీజేపీ, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# పూజల పేరుతో వెండి కడియాలు చోరీ

**ఇద్దరు మహిళా దొంగల అరెస్ట్ - భిక్షాటన నిమిత్తం ఇంట్లోకి ప్రవేశించి పూజలు చేస్తామంటూ నమ్మించి వెండి కడియాలు అపహరణ.**

**- చాకచక్యంగా దర్యాప్తు చేసి ఇద్దరు మహిళలను అరెస్ట్ చేసిన భైంసా రూరల్ పోలీసులు.**

**భైంసా జూలై 28 మీడియా టుడే :**



భైంసా రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కోతులుగాం గ్రామంలో పూజల పేరుతో ఇంట్లోకి ప్రవేశించి వెండి కడియాలు చోరీ చేసిన ఇద్దరు మహిళలను పోలీసులు అరెస్ట్ చేశారు.సీఐ ప్రవీణ్ కుమార్ వివరాల ప్రకారం: కోతులుగాం గ్రామానికి చెందిన రైతు చందుల్‌వార్ దత్తాత్రి (30) జూలై 27న మధ్యాహ్నం తన వ్యవసాయ పొలంలో పని చేస్తున్న సమయంలో, అతని భార్య కవితకు భైంసా పట్టణానికి చెందిన ముద్దేవార్ శాంతాబాయి, సాయవ్వ అనే మహిళలు భిక్షాటన నిమిత్తం ఇంటికి వచ్చారు. ఇంట్లో ఒకరికి ఆరోగ్యం బాగోలేదని, పూజలు చేస్తే ఆరోగ్యం మెరుగుపడుతుందని నమ్మించి దేవుడి గదిలోకి వెళ్లి ధూపం వెలిగించి పూజలు చేశారు.ఈ విషయం తెలుసుకున్న దత్తాత్రి వెంటనే ఇంటికి చేరుకుని తమకు ఎలాంటి పూజలు అవసరం లేదని చెప్పడంతో ఆ మహిళలు అక్కడి నుంచి వెళ్లిపోయారు. అనంతరం దేవుడి గదిని పరిశీలించగా, దేవుని ఫోటోల ముందు ఉంచిన సుమారు ఐదు తులాల బరువు గల రెండు వెండి కడియాలు కనిపించకపోవడంతో భైంసా రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. చోరీకి గురైన వెండి కడియాల విలువ సుమారు రూ.15,000 ఉంటుందని ఫిర్యాదులో పేర్కొన్నారు.ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన భైంసా రూరల్ పోలీసులు దర్యాప్తు చేపట్టి, చాకచక్యంగా వ్యవహరించి చోరీకి పాల్పడిన ఇద్దరు మహిళా నిందితులను అతి త్వరలోనే అరెస్ట్ చేశారు. కేసుకు సంబంధించిన పూర్తి వివరాలపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# పెద్ది సుదర్శన్ రెడ్డి త్వరగా కోలుకోవాలని వేయి స్తంభాల దేవాలయంలో ప్రత్యేక పూజలు

**బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు భూక్య జంపన్న గారి ఆధ్వర్యంలో ప్రత్యేక అర్చనలు**



**ములుగు జిల్లా జూలై28(మీడియా టుడే)**

ఇటీవల గుండెపోటుకు గురై సికింద్రాబాద్‌లోని యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పెద్ది సుదర్శన్ రెడ్డి త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకుని తిరిగి ప్రజాసేవలో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షిస్తూ హనుమకొండలోని చారిత్రాత్మక వేయి స్తంభాల దేవాలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా నాయకులు భూక్య జంపన్న ఆధ్వర్యంలో పూజా . ఆలయ అర్చకుల తో ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించి పెద్ది సుదర్శన్ రెడ్డి సంపూర్ణ ఆరోగ్యంతో త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థించారు.ఈ సందర్భంగా భూక్య జంపన్న మాట్లాడుతూ, పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసిన నాయకుడని, ఆయన ఆరోగ్యం త్వరగా మెరుగుపడి మళ్లీ ప్రజల మధ్యకు వచ్చి సేవలను కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ క్లిష్ట సమయంలో పార్టీ శ్రేణులు, అభిమానులు ధైర్యంగా ఉండాలని, అందరి ఆశీస్సులు, ప్రార్థనలతో ఆయన త్వరగా కోలుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు.పూజా కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు పెద్ది సుదర్శన్ రెడ్డి దీర్ఘాయుష్షుతో ఆరోగ్యంగా ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఆలయ తీర్థప్రసాదాలను స్వీకరించరు.ఈ కార్యక్రమంలో నాతోపాటు జన్ను రాంబాబు గారు, మోహన్ గారు, రాజేష్ గారు, నవీన్ గారు, ఉమేష్ గారు, శ్రీనివాస్ గారు, రాజుగారు, ప్రశాంత్ గారు, సంతోష్ గారు, నగేష్ గారు, సుందిలా సంతోష్ గారు, దుర్గం నగేష్ గారు, కావేరి సిద్దార్థ గారు, శ్రీమంతు గారు, రాజేష్ గారు, కొండ గొర్ల దీపక్ గారు, సును కాని రణదీర్ గారు గోగుల సంతోష్ గారు, విజయ్ రెడ్డి గారు, విజయ్ యాదవ్ గారు తదితరులు పాల్గొన్నారు.

# వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంచడమే లక్ష్యం

**జలసిరి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి- ఇంకుడు గుంతల నిర్మాణానికి ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు రావాలి.**

**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క.**



**ములుగు జిల్లా జులై28(మీడియా టుడే)**

వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించడమే ముఖ్య లక్ష్యమని, రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన జలసిరి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ఇంకుడు గుంతల నిర్మాణానికి ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు రావాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.మంగళవారం ములుగు ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ములుగు మండల సర్వసభ్య సమావేశంతో పాటు జలసిరి అవగాహన సదస్సుకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ, గ్రామాల సమస్యలను మండల స్థాయిలో చర్చించి వెంటనే పరిష్కరించేందుకు మండల సర్వసభ్య సమావేశాలు సమర్థవంతమైన వేదికగా నిలుస్తాయని అన్నారు. ప్రతి రెండు నెలలకు ఒకసారి మండల సర్వసభ్య సమావేశాలు నిర్వహించి గ్రామాల అభివృద్ధికి అవసరమైన అంశాలపై చర్చించి పరిష్కార మార్గాలను రూపొందిస్తామని తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు సమన్వయంతో పనిచేసి గ్రామాభివృద్ధికి తోడ్పాటు అందించాలని సూచించారు.ఎల్ నినో ప్రభావంతో ఏర్పడే వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం జలసిరి కార్యక్రమాన్ని ప్రారంభించిందని తెలిపారు. “ఇంటింటికి ఇంకుడు గుంత -- ఊరి కోసం ఊటకుంట -- పంట కోసం పంటకుంట” అనే నినాదంతో ప్రతి గ్రామంలో వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించేలా విస్తృతంగా పనులు చేపట్టాలని సూచించారు. నీటి ఎద్దడిని తగ్గించేందుకు జలసిరి కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ మన ఇంటి సిరిగా భావించి భాగస్వాములు కావాలని కోరారు.రాబోయే రెండు రోజుల్లో గ్రామసభలు నిర్వహించి, ఉపాధి హామీ పథకం కింద చేపట్టాల్సిన అభివృద్ధి పనులను గ్రామస్థాయిలోనే తీర్మానించుకోవాలని సూచించారు. గ్రామ పంచాయతీ భవనాలు, మహిళా సంఘాల భవనాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, రైతుల పొలాల్లో వ్యక్తిగత ఆస్తుల అభివృద్ధి పనులు, పశువుల పాకలు, మిల్క్ షెడ్లు, పంటకుంటల నిర్మాణానికి ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. మహిళా సంఘాల సభ్యులు, మహిళా రైతులు జలసిరి కార్యక్రమంలో స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో నిర్మాణ దశలో ఉన్న మహిళా సంఘాల భవనాలు మహిళల ఆత్మగౌరవానికి ప్రతీకలుగా నిలుస్తాయని, వాటి నిర్మాణ పురోగతిపై స్థానిక సర్పంచులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతులు ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అవసరానికి మించి నీటిని వినియోగించకుండా, అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని సూచించారు. ప్రకృతి పరిస్థితులకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకుంటే నష్టాలను నివారించవచ్చని అన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా జలసిరి పనులకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు.అన్ని శాఖల అధికారులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ జవాబుదారీతనంతో పనిచేయాలని ఆదేశించారు. గ్రామసభల ద్వారా ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలని, ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాలు, రైతులు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం మంత్రి అనసూయ సీతక్క జలసిరి కార్యక్రమ పోస్టర్ ను ఆవిష్కరించారు.అంతకుముందు మల్లంపల్లి మండలం ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన మల్లంపల్లి మండల సర్వసభ్య సమావేశానికి మంత్రి అనసూయ సీతక్క ముఖ్యఅతిథిగా హాజరయ్యారుఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎం. సంపత్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, పంచాయతీరాజ్ డైరెక్టర్ భగవాన్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి కొమురయ్య, ఎంపీడీవో సందీప్, రహీంవివిధ గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర రైల్వే శాఖ మంత్రిని కలిసిన ఎంపీ అర్వింద్ ధర్మపురి

**నిజామాబాద్ పార్లమెంట్ పరిధి రైల్వే ప్రాజెక్టులపై వినతి**

**నిజామాబాదు జులై 28 (మీడియా టుడే ప్రతినిధి):** నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి ఈరోజు న్యూఢిల్లీలో కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో రైల్వేలకు సంబంధించిన పలు అభివృద్ధి ప్రాజెక్టులపై సమగ్రంగా చర్చించారు. పెండింగ్‌లో ఉన్న రైల్వే ప్రాజెక్టులకు త్వరితగతిన పరిపాలనా, ఆర్థిక అనుమతులు మంజూరు చేయాలని, ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన ప్రాజెక్టుల పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు.ఈ సందర్భంగా నవీపేట రైల్వే క్రాసింగ్ వద్ద రోడ్డు ఓవర్ బ్రిడ్జి (=ాదీ) మంజూరు చేయాలని, అలాగే డిచ్‌పల్లి రైల్వే క్రాసింగ్ వద్ద రోడ్డు అండర్ బ్రిడ్జి (=ఖదీ) నిర్మాణాన్ని చేపట్టాలని కేంద్ర మంత్రిని ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. ఈ రెండు ప్రాజెక్టులు పూర్తయితే స్థానిక ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు గణనీయంగా తగ్గడంతో పాటు, రైల్వే క్రాసింగ్‌ల వద్ద ప్రమాదాలు నివారించబడి ప్రయాణ భద్రత మరింత మెరుగుపడుతుందని ఎంపీ వివరించారు. దీనిపై కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ సానుకూలంగా స్పందిస్తూ, ప్రతిపాదనలను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకునేలా అధికారులను ఆదేశిస్తామని హామీ ఇచ్చారు.అదేవిధంగా, ఇటీవల ఇందల్వాయి , జానకంపేట వద్ద నూతన రోడ్డు ఓవర్ బ్రిడ్జిలు (=ాదీం) మంజూరు చేసినందుకు కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ కి ఎంపీ అర్వింద్ ధర్మపురి ప్రత్యేకంగా



కృతజ్ఞతలు తెలిపారు.నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో రైల్వే మౌలిక వసతుల అభివృద్ధి, ప్రయాణికుల భద్రత , రవాణా సౌకర్యాల మెరుగుదల కోసం కేంద్ర ప్రభుత్వ సహకారంతో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు తాను నిరంతరం కృషి చేస్తానని ఎంపీ అర్వింద్ ధర్మపురి తెలిపారు.

# ఉప సర్పంచ్‌లకు గౌరవ వేతనం కల్పించాలి

**శిలాఫలకాల మీద పేర్లు పెట్టాలి, స్టాండింగ్ కమిటీలలో వైస్ చైర్మన్ హాటరీదా ఇవ్వాలి**

**రాష్ట్ర ఉపసర్పంచ్ ల ఫోరం ఉపాధ్యక్షులు వికార్ పాషా డిమాండ్...**




**నిజామాబాద్ ( మీడియా టుడే ) జూలై 28.**

ఉప సర్పంచ్ లకు గౌరవ వేతనం కల్పిస్తూ, ప్రారంభోత్సవాల శిలాఫలకాల మీద పేర్లు పెట్టాలని , స్టాండింగ్ కమిటీలలో వైస్ చైర్మన్ హాటరీదా ఇవ్వాలని డిమాండ్ చేశారు. మంగళవారం రాష్ట్ర ఉప సర్పంచ్ ల ఫోరమ్ ఉపాధ్యక్షులు వికార్ పాషా ఆధ్వర్యంలో జిల్లాలోని ఉప సర్పంచులు జిల్లా సమీకృత భవన సముదాయంలో డి ఆర్ ఒ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో ప్రజాస్వామ్యం పారదర్శకత, సమిష్టి బాధ్యత అమలు కోసం పలు అధికారాలు కల్పించబడ్డాయన్నారు. ముఖ్యంగా చటంలోని సెక్షన్ 38 ప్రకారం సర్పంచ్ గైర్హాజరైనప్పుడు లేదా పదవి ఖాళీ అయినప్పుడు, విధులు నిర్వహించలేని పరిస్థితులలో ఉప సర్పంచ్ కు సర్పంచ్ అధికారాలు వినియోగించుకునే హక్కు కల్పించబడిన దన్నారు.ఈ విధానం వలన గ్రామపంచాయతీలో అవినీతి నియంత్రణ బాధ్యతాయుత పాలన,ప్రజాధనం సరైన వినియోగం సాధ్యమవుతు ందన్నారు .ఉపసర్పంచ్ లు,వార్డు మెంబర్లు కూడా ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులేనని .ప్రభుత్వ కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు అమలు, పంచాయతీ పరిపాలనలో వారు కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారన్నారు. అయినగాని వారు నిర్వహిస్తున్న సేవలకు తగిన గౌరవ వేతనం లేకపోవడం చాలా బాధాకరమన్నారు. ఉపసర్పంచ్లకు 5000 /-,వార్డు సభ్యులకు 3000/- రూపాయలను ప్రభుత్వం గౌరవ వేతనంగా కల్పించాలని రాష్ట్ర ఫోరమ్ తరపున విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. అదే విధంగా గ్రామపంచాయతీ తీర్మానాల పత్రాల మీద ఉపసర్పంచ్లకు కూడా సంతకం చేసే హక్కు కల్పించాలన్నారు.శిలాఫలకాల మీద ఉపసర్పంచ్లల పేర్లు కూడా చేర్చాలన్నారు.అంతేకాక మండల స్థాయిలో జరిగే సర్వసభ్య సమావేశాలకు ఉపసర్పంచ్లను కూడా ఆహ్వానించాలని, గ్రామ పంచాయతీలోని వివిధ స్టాండింగ్ కమిటీలలో సర్పంచ్ ను చైర్మన్ గా గుర్తించినప్పుడు,ఉపసర్పంచ్ ను వైస్ చైర్మన్ గా గుర్తించాలన్నారు.దీనివలన గ్రామ పాలనలో సమిష్టి బాధ్యత పారదర్శకత, ప్రజాస్వామ్య విధానం మరింత బలోపేతం అవుతాయన్నారు.గ్రామ అభివృద్ధిలో సర్పంచ్ లకు ఎంత బాధ్యత ఉందో ఉప సర్పంచ్ లకు అంతే బాధ్యత ఉందన్నారు. ఉపసర్పంచ్ కు అధికారాలు, గౌరవవేతనం వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షులు మహేష్,జిల్లాలోని వివిధ గ్రామాల ఉపసర్పంచులు , నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ నవనాథ పిరమిడ్ ధ్యాన మందిరంలో గురు పౌర్ణమి వేడుకలు



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూలై 28 :** ఆర్మూర్ పట్టణంలో గురుపౌర్ణమి సందర్భంగా సుప్రసిద్ధ దేవస్థానం సిద్దులగుట్ట పై నిర్మించిన తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద రెండవ పిరమిడ్ శ్రీ నవనాథ సిద్దేశ్వర పిరమిడ్ ధ్యాన మందిరం వద్ద మంగళవారం గురుపౌర్ణమి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించడం జరిగింది. గురుపౌర్ణమి వేడుకల సందర్భంగా కేదారేశ్వర ఆశ్రమ వ్యవస్థాపకులు కేదార నంద స్వాములు హాజరైనారు. పిరమిడ్ కేంద్రం వద్ద నిర్మించబోయే శ్రీ నవనాథ సిద్దేశ్వర నిత్య అన్నప్రసాద కేంద్రమునకు సిద్దుల గుట్ట ఆలయ కమిటీ సభ్యులచే భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన గురు పౌర్ణమి వేడుకలలో స్వామి స్థితప్రజ్ఞ సరస్వతి, మహేశ్వర మహా పిరమిడ్ ట్రస్టు సెక్రెటరీ మారం శివప్రసాద్, బ్రాహ్మరిషి ప్రేమ్నాథ్, మహేశ్వర మహా పిరమిడ్ ట్రస్టు సభ్యులు దామోదర మహాస్వామి హాజరై గురు పౌర్ణమిని అత్యంత ఘనంగా నిర్వహించడం నిజామాబాద్ జిల్లాలో అద్భుతంగా కార్యక్రమాలు నిర్వహించడం చాలా అభినందనీయ మన్నారు. గురువులను పూజిస్తూ గురువులను స్మరిస్తూ గురు పౌర్ణమి వేడుకలలో పాలుపంచుకొని వారి ఆశయ సాధన కొరకు పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బ్రహ్మర్షి పత్రీజీ సినిమా డైరెక్టర్ మరియు సభ్యులు హాజరై బ్రహ్మర్షి సినిమా విజయోత్సవ సంబరాలు కృతజ్ఞత యాత్రను సిద్దేశ్వర పిరమిడ్ వద్ద నుంచి ప్రారంభించారు. ఈ గురు పౌర్ణమి వేడుకల కార్యక్రమంలో పి ఎస్ ఎస్ ఎమ్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ సాయి కృష్ణారెడ్డి, సిద్దేశ్వర పిరమిడ్ చైర్మన్ తిరుమల గంగారం, సిద్దులగుట్ట ఆలయ కమిటీ చైర్మన్ జిమ్మి రవి, సభ్యులు భారత్ గ్యాస్ సుమన్, చరణ్ రెడ్డి, బంటు శంకర్ పి ఎస్ ఎస్ ఎమ్ నిజామాబాద్ జిల్లా సభ్యులు బొడ్డు దయానంద్, మల్లారం సాయినాథ్, పోలీస్ గంగారెడ్డి, సబ్బాని సుదర్శన్, అమరవాజీ శ్రీనివాస్, మైలారం రాజు , ఆర్మూర్ రాజు, సత్యనారాయణ ఢీకొండ శ్రీనివాస్, రెడ్డి రమేష్ వెయ్యి మందికి పైగా వ్యాధులు పాల్గొన్నారు. అనంతరం ఈ కార్యక్రమంలో వచ్చిన వారందరికీ నిర్వాహకులు ఉదయం అల్పాహారం మధ్యాహ్నం ధ్యానామృతాన్ని అందజేశారు.

# కౌట సర్పంచ్ బాపురావు పటేల్‌కు మాజీ ఎమ్మెల్యే జి. విఠల్ రెడ్డి నివాళి



బాసర జూలై 28 మీడియా టుడే

బాసర మండలంలోని కౌట గ్రామ సర్పంచ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బాపురావు పటేల్ మృతి పట్ల ముధోల్ మాజీ శాసనసభ్యులు జి. విఠల్ రెడ్డి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.రెండుసార్లు సర్పంచ్‌గా, ఒకసారి మండల పరిషత్ అధ్యక్షుడు (ఎంపీపీ)గా ప్రజలకు సేవలందించిన బాపురావు పటేల్, పదవిలో ఉన్నా లేకున్నా ప్రజా సేవనే ధ్యేయంగా పనిచేసిన నాయకుడని ఆయన కొనియాడారు. గుండెపోటుతో ఆయన ఆకస్మికంగా మృతి చెందడం ఎంతో బాధాకరమని పేర్కొన్నారు.మంగళవారం కౌట గ్రామంలో నిర్వహించిన బాపురావు పటేల్ అంత్యక్రియల్లో మాజీ ఎమ్మెల్యే జి. విఠల్ రెడ్డి పాల్గొని ఆయన పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాపురావు పటేల్ సేవలను గ్రామ ప్రజలు చిరకాలం గుర్తుంచుకుంటారని ఈ సందర్భంగా ఆయన అన్నారు.

# ఆడిట్‌కి హాజరుకాని ప్రధానోపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు జారీ

### ములుగు జిల్లా విద్యాశాఖ అధికారిప సిద్ధార్థ రెడ్డి

ములుగు జిల్లా జులై28(మీడియా టుడే)



ములుగు జిల్లాలోని పాఠశాలలు, కాంప్లెక్సు మరియు మండల విద్యా వనరుల కేంద్రాలకు జులై 24 వ తేదీన 2025-26 ఆర్థిక సంవత్సరం కోసం నిర్వహించబడినటువంటి ఆడిట్ కి హాజరు కాని ప్రధానోపాధ్యాయులు మరియు సంబంధిత విభాగ అధిపతులకు శోకజ్ నోటీసులు జారీ చేయడం జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి ములుగు ఏ సిద్ధార్థ రెడ్డి గారు తెలిపారు. ఆడిట్ కి హాజరుకాని వారిలో 24 పాఠశాలలు, మూడు కాంప్లెక్స్ పాఠశాలలు, మూడు మండల విద్యా వనరుల కేంద్రాలు, ఒక కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం, రెండు పిఎం శ్రీ పాఠశాలలు ఉన్నాయని వారు తెలిపారు. షోకాజ్ నోటీసులు జారీ చేయబడిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు మండల విద్యాశాఖ అధికారులు మూడు రోజులలోగా రాతపూర్వక వివరణ ఇవ్వాలని, లేనిచో వారిపై శాఖపరమైన క్రమశిక్షణ చర్యలు తీసుకోబడతాయని వారు తెలిపారు.

# నేడు భైంసాలో జిల్లా ఎస్పీ అందుబాటులో

భైంసా జూలై 28 మీడియా టుడే



నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ బుధవారం భైంసాలో ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించనున్నారు.జిల్లా పోలీసు శాఖ తెలిపిన వివరాల ప్రకారం, ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంటల వరకు భైంసా క్యాంపు కార్యాలయంలో ఎస్పీ డా. జి. జానకి షర్మిల ప్రజలకు అందుబాటులో ఉంటారు. ప్రజలు తమ సమస్యలు, ఫిర్యాదులు, వినతులను నేరుగా ఎస్పీకి అందజేసి పరిష్కారం కోరవచ్చని పోలీసులు తెలిపారు.జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పోలీసు శాఖ సూచించారు.

# సంఘ్ పరివార్ అనుబంధ సంస్థల ఆత్మీయ సమ్మేళనం

సూర్యాపేట జిల్లా / హుజూర్ నగర్ మీడియా టుడే, స్టాఫ్ రిపోర్టర్: జూలై 28.




హుజూర్ నగర్ పట్టణంలో నిర్వహించిన సంఘ్ పరివార్ అనుబంధ సంస్థల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గౌ. శ్రీ నారపరాజు రామచంద్రరావు ని ఘనంగా సన్మానించిన హుజూర్ నగర్ బిజెపి పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ మరియు వారి పట్టణ కమిటీ సభ్యులు. సన్మానించిన వారిలో పట్టణ అధ్యక్షులు కొండా హరీష్ గౌడ్ తో పాటు బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చింతలపూడి ఉమా మహేశ్వరరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు దేనుమకొండ రామరాజు, లీగల్ సెల్ నాయకులు పిడమర్తి చంద్రయ్య, మాడుగుల లక్ష్మీనారాయణ, ఇంటి రవి, గుండా గోపి, రాళ్ళబండి రామారావు, కంటు నాగరాజు, పైడిమర్రి విజయ్, చుక్క హరీష్, కొప్పెర సాయిరాం, బల్వంత్ సింగ్, వెంకమ్మ మరియు తదితర బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# 40 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటమాడుతోంది

### రూ.15 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి

మీడియా టుడే, జూలై28/ఆలేరు ఆర్సీ:



తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీజేవైఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు భువనగిరి పట్టణంలో డిగ్రీ కళశాలలో 'ఫీజుల బకాయి–బీజేపీ లడాయి' కార్యక్రమాన్ని నిర్వహించారు. బీజేవైఎం ఆధ్వర్యంలో నవభారత్ డిగ్రీ కళాశాలలో సుమారు 300 మంది విద్యార్థులతో సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు దయ్యాల కుమారస్వామి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత ఆరు, ఏడు సంవత్సరాలుగా ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు పెండింగ్‌లో ఉండటంతో వేలాది మంది విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. పేద విద్యార్థుల చదువులకు ఆటంకాలు,ఫీజులు, స్కాలర్‌షిప్‌లు సకాలంలో విడుదల కాకపోవడంతో పేద,మధ్య తరగతి, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కొన్ని కళాశాలలు విద్యార్థుల సర్టిఫికెట్లను నిలిపివేయడం, పరీక్షల్లో హాజరు కాకుండా పోవడంతో వారు సంవత్సరం అంతా చదివితే బుడిదలో పోసిన పన్నీర్ లాగా అవుతుంటే చదువుకుని ఏమీ లాభం లేదని చదువుకు దూరమవుతున్నారు.

# ప్రమాదంలో మరణించిన షేక్ ఖలీమ్, అజీమ్, నజువత్ కుటంబ సభ్యులను పరామర్శించినాటీ పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్

నిజామాబాదు జులై 28 (మీడియా టుడే ప్రతినిధి):



నిజామాబాద్ డిసిసి కార్పొరేషన్ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ నిన్న ఎస్.ఆర్.ఎస్.పి బ్యాక్ వాటర్ ప్రమాదంలో మరణించిన షేక్ ఖలీమ్, అజీమ్, నజువత్ కుటంబ సభ్యులను పరామర్శించారు. సంఘటన నిమిత్తం టీ పీ సీ సీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తో ఫోన్ లో మాట్లాడించారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ ఫోన్లో బాధితుల కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ వారికి అండగా ఉంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రీతం, ముస్తఫా, వహీద్, హర్షద్, గోవర్ధన్, షమీ, అయుబ్, షోయబ్, జఫర్, షకీల్, అఫ్ఫాన్ , ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# సరూర్‌నగర్ ఎమ్మార్వో కార్యాలయంలో రాజకీయ పార్టీల నాయకులతో అవగాహన సమావేశం

బాలాపూర్ (మీడియాటుడే రిపోర్టర్ ), జూలై 28 న్యూస్



సరూర్‌నగర్ ఎమ్మార్వో కార్యాలయంలో మహేశ్వరం నియోజ కవర్గ ఎన్నికల అధికారుల ఆధ్వర్యంలో ఆర్‌డీవో (RDO), ఎమ్మార్వో (MRO)లు వివిధ రాజకీయ పార్టీల నాయకులతో అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఎన్నికల నిబంధనలు, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (SIR) కార్యక్రమం, ఫారాల సమర్పణ, అభ్యంతరాల స్వీకరణ, ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలపై అధికారులు రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల అధికారులతో సమన్వయం చేసుకుంటూ పనిచేయాలని సూచించారు.ఈ సమావేశానికి డాక్టర్స్ కాలనీ కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు నల్లంకి ధనరాజ్ గౌడ్ హాజరై, ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన పలు అంశాలపై అధికారులతో చర్చించారు.

# రైతు నేస్తం కార్యక్రమంతో రైతాంగానికి వ్యవసాయ విషయాల పట్ల స్పష్టమైన అవగాహన

### రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

### వ్యవసాయ సాంకేతికత వైపు ప్రభుత్వం అడుగులు



నడిగూడెం, జూలై 28(మీడియా టుడే)-:

మంగళవారం, హైదరాబాదు నుంచి రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల్లోని మండలాల రైతు వేదికల ద్వారా అధికారులు, రైతులతో రైతు నేస్తం 100వ ఎపిసోడ్ సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. వ్యవసాయాన్ని సులభంగా, లాభసాటిగా మార్చేందుకు సాంకేతికతను వ్యవసాయ రంగానికి జోడించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఆరుతడి పంటలు సాగు చేయాలన్నారు.ఉద్యానవన పంటల సాగుపై రైతులు దృష్టి పెట్టాలన్నారు. ఆయిల్ పామ్ పంటల సాగు వల్ల అధిక లాభాలు వస్తాయని వివరించారు. నేల స్వభావం, నీటి లభ్యత, దిగుబడి, మార్కెటింగ్ సౌకర్యం, తదితర అంశాలను దృష్టిలో ఉంచుకొని రైతులు పంటలు సాగు చేయాలన్నారు. ప్రతి రైతు పంట మార్పిడి విధానాలు పాటించాలని పేర్కొన్నారు. మోతాదుకు మించి ఎరువులను వాడరాదని తెలిపారు.రైతు నేస్తం కార్యక్రమం ద్వారా ప్రపంచ సమాచారాన్ని మొత్తం రైతు ముంగిట్లో ఉంచుతున్నామన్నారు. ముమ్ముందు రైతులు పెద్ద సంఖ్యలో రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొనేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రైతు నేస్తం కార్యక్రమం ద్వారా అధికారులు, వ్యవసాయ శాస్త్రవేత్తల ద్వారా రైతుల్లో పంటలకు సంబంధించి అనేక అంశాలపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. మండల స్థాయి వ్యవసాయ అధికారులంతా తప్పనిసరి ప్రతిరోజు రైతుల మధ్య ఉండాలని చెప్పారు.మంత్రితో నేరుగా ఆయా మండలాల నుంచి రైతు వేదికల ద్వారా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరైన పలువురు రైతులు మాట్లాడుతూ.. వారు అవలంబించిన పంట మార్పిడి విధానాలు, పొందిన లబ్ధి వివరాలు పంచుకున్నారు.

అలాగే పలువురు ఆదర్శ రైతులను మంత్రి సన్మానించారు.ఈ నేపథ్యంలో జిల్లాలోని నడిగూడెం మండల కేంద్రంలోని రైతు వేదిక నుంచి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ హాజరయ్యారు.ఈ క్రమంలో రైతులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రైతు నేస్తం కార్యక్రమం ద్వారా వ్యవసాయ సంబంధ అనేక అంశాలపై రైతులకు విస్తృత అవగాహన కలుగుతుందని చెప్పారు.ప్రస్తుత వాతావరణ పరిస్థితులను బట్టి పంటలు సాగు చేసుకోవాలని రైతులకు సూచించారు.అనంతరం ఉత్తమ రైతులు, వ్యవసాయ అధికారులను అభినందించి, వారికి జ్ఞాపికలను, అదే విధంగా రైతులకు విత్తనాల ప్యాకెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ మండల ప్రత్యేక అధికారి దామోదర్ రెడ్డి, తహసిల్దార్ మంగ, ఎంపీడీవో మల్సూర్ నాయక్, ఎడిఎ జ్ఞానేశ్వరి, ప్రశాంతి, ఎంఏఓ జీ మల్సూర్ సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# 292 సాయిబాబా నగర్ డివిజన్‌లో పర్యటించిన మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా ఫిషరీస్ చైర్మన్ మన్నే రాజు

కుత్బుల్లాపూర్ ప్రతినిధి మీడియా టుడే జూలై 28



RGK 1 నుండి 14 బ్లాక్‌ల వరకు సీసీ రోడ్ల నిర్మాణ పనులకు కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ కోలన్ హనుమంత్ రెడ్డి సహకారంతో ?15 లక్షలు మంజూరైన సందర్భంగా రోడ్లను పరిశీలించడం జరిగింది.ఈ కార్యక్రమంలో , మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీధర్ రెడ్డి , కాంగ్రెస్ సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి గశ్రీ, నాగేశ్వర్ రెడ్డి సత్తి రెడ్డి , అర్చన కుమారి , నజీర్ , విజయ్ అప్పలనాయుడు , రాజన్న , భాస్కర్ , వంశీ , నరేష్, హరి పుష్ప , లక్ష్మి సమీర్ పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ గౌడ్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు

కుత్బుల్లాపూర్ ప్రతినిధి మీడియా టుడే జూలై 28



పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు లెనిన్ బాబు బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమములో మాజీ కౌన్సిలర్ కిషన్ రావు, సీనియర్ నాయకులు కుంట సిద్దిరాములు, బచ్చు జ్ఞానేశ్వర్, కాలే నగేష్, సమ్మయ్య నేత, గణేష్, బాలమల్లేష్, రమణ రావు, అనిల్ పాల్గొన్నారు.

# ములుగు జిల్లా పెరిక సంఘం అధ్యక్షుడిగా అక్కల రవి ఏకగ్రీవ ఎన్నిక

ములుగు జిల్లా జులై28(మీడియా టుడే)



ములుగు జిల్లా పురగిరి క్షత్రియ (పెరిక) సంఘం నూతన జిల్లా అధ్యక్షుడిగా అక్కల రవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.జిల్లా కేంద్రంలో నిర్వహించిన పెరిక కుల బాంధవుల సర్వసభ్య సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. సంఘం బలోపేతానికి, కులస్తుల సంక్షేమానికి నిరంతరం కృషి చేసే నాయకత్వ లక్షణాలు ఉన్నందున ఆయనను ఈ పదవికి ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కమిటీ ప్రతినిధులు తెలిపారు.ఈ సందర్భంగా నూతన జిల్లా అధ్యక్షుడు అక్కల రవి మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన కుల పెద్దలకు, యువతకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని పెరిక కులస్థులందరినీ ఏకతాటిపైకి తెచ్చి, వారి విద్యా, ఉపాధి, రాజకీయ ఎదుగుదలకు శాయశక్తులా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా కుల ఐక్యతను చాటుతూ సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తానని పేర్కొన్నారు.అక్కల రవి జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైనందుకు పెరిక సంఘం నాయకులు, బంధుమిత్రులు మరియు శ్రేయోభిలాషులు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందించి, శాలువాలతో ఘనంగా సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు

# వీబీజీ రామ్‌జీ పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి: సర్పంచ్ సిరం సుష్మారెడ్డి

భైంసా జూలై 28 మీడియా టుడే జిల్లా ప్రతినిధి



:దేగాం జలసిరి కార్యక్రమంలో భాగంగా దేగాం గ్రామంలో మంగళవారం వీబీజీ రామ్‌జీ పథకం కింద నీటి కుంట నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ సిరం సుష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాలు ఉన్న నేపథ్యంలో వర్షపు నీటిని సంరక్షించడం ఎంతో అవసరమని తెలిపారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో రైతుల పంట పొలాల్లో నీటి కుంటలను నిర్మించడం ద్వారా వర్షపు నీటిని నిల్వ చేసి సాగుకు ఉపయోగించుకోవచ్చని చెప్పారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అలాగే ప్రతి ఇంటా ఉపాధి హామీ పథకం ద్వారా ఇంకుడు గుంతలను నిర్మించడం వల్ల వర్షపు నీరు భూమిలోకి ఇంకి భూగర్భ జలాలు పెరుగుతాయని తెలిపారు. నీటి సంరక్షణే భవిష్యత్ తరాలకు భద్రత అని పేర్కొంటూ, ప్రభుత్వం చేపట్టిన జలసిరి కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని, నీటిని పొదుపుగా వినియోగించడం ప్రతి పౌరుడి బాధ్యత అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, ఉపాధి హామీ పథకం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జలసిరి బోర్ వెల్ రీఛార్జ్ పని ప్రారంభించిన సర్పంచ్

యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,జులై 28: రామన్నపేట,ప్రతినిధి



రామన్నపేట మండలం జనంపల్లి గ్రామ పంచాయతీ లో వి బి జి రామ్ జి పథకం,తెలంగాణ జలసిరి,బోర్ వెల్,రీఛార్జ్ పని ప్రారంభించిన సర్పంచ్,సరోజ,ఎంపీడీఓ రాములు,ఈ కార్యక్రమంలో ఎంపీవో రఫీ,ఏ పి వో వెంకన్న,ఈ సి ప్రవీణ్,టెక్నికల్ అసిస్టెంట్ సుచరిత,పంచాయతీ కార్యదర్శి అయ్యప్ప రెడ్డి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలి మల్యాల రాకేష్ ఎ. బి. వి.పి

జగిత్యాల మీడియా టుడే- జూలై 28



పెండింగ్లో ఉన్న ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ విడుదల చేయని ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని నిరసిస్తూ తాసిల్ చౌరస్తా వద్ద ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది.ఈ సందర్భంగా స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ మల్యాల రాకేష్, నగర కార్యదర్శి రాపాక నిఖిల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 10వేల కోట్లు ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేయకుండా ముద్దు నిద్ర వహిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని తెలిపారు. పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు స్కాలర్షిప్ మీద ఆధారపడి చదువుతూ ఉంటే విద్యార్థుల ఈ చేతగాని ముఖ్యమంత్రి విద్యార్థులకు రావాల్సిన ఫీజులను ఇవ్వకుండా ఉన్నత చదువులకు దూరం చేస్తూ ఉద్యోగాలలో చేరనివ్వకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. కళాశాలలో సర్టిఫికెట్లు సమయానికి రాని కారణంగా చదువులను వదిలివేయాల్సిన దుస్థితి ఏర్పడిందని తెలిపారు. ఎన్నికల హామీలను నిరుద్యోగుల ఓట్లతో గద్దెనెక్కిన ముఖ్యమంత్రి నేడు నిరుద్యోగులను విద్యార్థులను విస్మరించి ఉద్యోగాలు అడుగుతే లాటి చార్జీలు చేసి అక్రమ కేసులు పెడుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇకనైనా మొద్దు నిద్ర వీడి పెండింగ్లో ఉన్న పదివేల కోట్లు ఫీజు రియంబర్స్మెంట్ ,స్కాలర్షిప్లను విడుదల చేయాలని అలాగే ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలను తీవ్రతరం చేస్తామని మంత్రులను ఎమ్మెల్యేలను ఎక్కడికక్కడ అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర కార్యకర్తలు కౌశిక్,హర్షవర్ధన్, అఖిలేష్,రిత్విక్,కీర్తన,అక్షయ సృజన తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

**అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**

**వివిధ శాఖల అధికారులతో జిల్లాస్థాయి నార్కోటిక్ కంట్రోల్ కమిటీ సమావేశం**



రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూలై 28

మాదక ద్రవ్యాల వినియోగం , అక్రమ రవాణాను అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని, ముఖ్యంగా యువత డ్రగ్స్‌కు బానిస కాకుండా అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ అధికారులను ఆదేశించారు.జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు, డ్రగ్స్ వినియోగం నివారణ, అక్రమ రవాణా కట్టడి, యువతలో అవగాహన కల్పించే అంశాలపై అదనపు ఎస్పీ చంద్రయ్యతో కలిసి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మంగళవారం జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ కమిటీ సమావేశాన్ని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణకు సంబంధించి ఇప్పటివరకు చేపట్టిన చర్యలు, నమోదైన ఎన్డీపీఎస్ కేసులు, గంజాయి సాగు, రవాణా, విక్రయాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలను అధికారులు అదనపు కలెక్టర్‌కు వివరించారు. అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడుతూ డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలపై నిరంతర నిఘా కొనసాగించాలని అన్నారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ డ్రగ్స్ నియంత్రణకు చర్యలు చేపట్టాలని సూచించారు. డ్రగ్స్‌కు అలవాటు పడిన వారిని గుర్తించి, వారికి అవసరమైన వైద్య చికిత్స, కౌన్సెలింగ్ అందేలా చర్యలు తీసుకోవాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు.అనుమానాస్పద ప్రాంతాల్లో పోలీసులు తనిఖీలు నిర్వహించడంతో పాటు, ఇతర శాఖలతో సమన్వయం చేసుకుంటూ డ్రగ్స్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈసమావేశంలో జిల్లా వైద్యాధికారి ఎండెల ఆర్డీవ్, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి హిమశ్రీ, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శరత్, ఫుడ్ ఇన్స్పెక్టర్ అనూష, మున్సిపల్, విద్యా శాఖ, అటవీ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పి టి జి (బాలుర) గురుకుల పాఠశాల కళాశాల నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి.



**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూలై 28):**

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం మన్ననూర్ గ్రామంలో రూ.9.50 కోట్లతో పి టి జి (బాలుర) గురుకుల పాఠశాల ఓ కళాశాల నూతన భవన నిర్మాణానికి ఎస్సీ, ఎస్టి సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మరియు స్థానిక అచ్చంపేట శాసన సభ్యులు డాక్టర్ వంశీకృష్ణ మంగళవారం శంకుస్థాపన చేసి భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి, ఎమ్మెల్యేలు మాట్లాడుతూ. అత్యంత వెనుకబడిన గిరిజన (పి టి జి) విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అత్యాధునిక వసతులు కల్పించాలనే రాష్ట్ర ప్రభుత్వ సంకల్పంలో భాగంగానే ఈ నూతన విద్యా సముదాయాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ భవనం పూర్తయిన అనంతరం విద్యార్థులకు మెరుగైన తరగతి గదులు, వసతి సౌకర్యాలు, ఆధునిక విద్యా వాతావరణం అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. గిరిజన ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి విద్యనే ప్రధాన ఆయుధంగా భావిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం, విద్యార్థుల భవిష్యత్తును మరింత ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తోందని వారు స్పష్టం చేశారు. ఈ నూతన భవన నిర్మాణం మన్ననూర్ ప్రాంత గిరిజన విద్యార్థులకు ఒక మైలురాయిగా నిలవనుందని అన్నారు.

## ఆగస్టు 10న జరిగే దేశవ్యాప్త "జైల్ భరో" కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

**-సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం**

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :-**



సిపిఐ(ఎం) వైరా మండల కమిటీ సమావేశం వైరాలో బోడేపూడి భవన్‌లో మంగళవారం మండల కమిటీ డివిజన్ కమిటీ సభ్యులు తోట నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఆగస్టు 10న దేశవ్యాప్తంగా సిఐటియు, అఖిల భారత కిసాన్ సభ, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం, ఆధ్వర్యంలో నిర్వహించే "జైల్ భరో" కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని , జైల్ భరో కార్యక్రమానికి సిపిఎం సంపూర్ణంగా మద్దతు ఇస్తుందని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక చట్టాలు తీసుకురావడంతో పాటు కార్మిక చట్టాలను కాలరాస్తూ నాలుగు లేబర్ కోడ్‌లను అమలు చేసి కార్మికుల హక్కులను హరిస్తోందని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరిస్తూ దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతోందని, ధరల పెరుగుదల, నిరుద్యోగం, వ్యవసాయ సంక్షోభం వంటి సమస్యలను మరింత తీవ్రతరం చేస్తోందని అన్నారు.ఈ ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు ఆగస్టు 10న జరిగే దేశవ్యాప్త "జైల్ భరో" కార్యక్రమంలో రైతులు, కార్మికులు, వ్యవసాయ కార్మికులు, ఉపాధి హామీ కార్మికులు, నిరుద్యోగ యువత, మహిళలు, విద్యార్థులు, ప్రజాస్వామ్యవాదులు, అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. జైల్ భరో కార్యక్రమం ద్వారా కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక, కార్మిక వ్యతిరేక, రైతు వ్యతిరేక విధానాలకు గట్టి గుణపాఠం చెప్పాలని కోరారు. సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి బాజాల శ్రీనివాసరావు, నాయకులు తూము సుధాకర్, బాజాజీ రమణ, శీలం వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ హెపటైటిస్ దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం



**మీడియా టుడే, జూలై28/ఆలేరు ఆర్సీ:**

యాదాద్రి భువనగిరి జిల్లాలేదీ: 28-07-2026ప్రపంచ హెపటైటిస్ దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహణప్రపంచ హెపటైటిస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం రోజు భువనగిరి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (జీజీహెచ్)లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో హెపటైటిస్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డిఎంఅండ్‌హెచ్‌ఓ) డా. ఎం. మనోహర్ హాజరై మాట్లాడారు. హెపటైటిస్ వ్యాధి పట్ల సరైన అవగాహన, సకాలంలో తీసుకునే నివారణ చర్యల ద్వారా పూర్తిగా నివారించవచ్చని తెలిపారు. ప్రతి ఇంటి నుంచే అవగాహన ప్రారంభమై సమాజంలోని ప్రతి వర్గానికి చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే హెపటైటిస్ వ్యాధి నిర్ధారణ, చికిత్స మరియు నిర్వహణ కోసం ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచిత మందులు, వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని ప్రజలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పిఒ-ఎన్వీహెచ్‌సీపీ డా. ఎన్. వంశీకృష్ణ,ఆర్ఎంఓ డా. చక్రధర్, డా. రాజేందర్, డా. విజయ్ పటేల్, డా. మధురిమ (మైక్రోబయాలజీ విభాగాధిపతి), డా. ఉదయశ్రీ, డా. సుజాత, ప్రోగ్రామ్ అధికారులు డా. రామకృష్ణ, డా. వీణ పాల్గొని హెపటైటిస్ నివారణ, చికిత్స మరియు ప్రజల్లో అవగాహన పెంపుపై ప్రసంగించారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన నర్సింగ్ అధికారులకు హెపటైటిస్–బి టీకాలు అందజేశారు. అదేవిధంగా ఆరోగ్య, వైద్య శాఖ మరియు ఎస్పీఈఆఈడిస్వచ్ఛంద సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత హెపటైటిస్ స్క్రీనింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక ప్రమాద (హై – రిస్క్)వర్గాలకు చెందిన 100 మందికి పైగా వ్యక్తులకు హెపటైటిస్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, వైద్య సిబ్బంది, నర్సింగ్ కళాశాల విద్యార్థులు మరియు ఇతర ఆరోగ్య శాఖ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని ఆరుతడి పంటలను సాగు చేవట్టాలి

**-వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**-రైతులకు నష్టం జరగకుండా ముందస్తు అవగాహన కార్యక్రమాలు**

**-వ్యవసాయ శాఖ అధికారులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచించిన రైతులు పంటలనే సాగు చేయాలి**

**'రైతు నేస్తం' 100వ ఎపిసోడ్ మంత్రి నిర్వహించిన కార్యక్రమంలో రఘునాథపాలెం రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్న జిల్లా కలెక్టర్.**

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

రైతులకు శాస్త్రీయ వ్యవసాయ విజ్ఞానాన్ని చేరవేయడంలో "రైతు నేస్తం" కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తోందని వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ శాఖ, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక చొరవతో నిర్వహిస్తున్న 'రైతు నేస్తం' 100వ ఎపిసోడ్ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ రఘునాథపాలెం మండలంలోని రైతు వేదికలో పాల్గొని, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు అందించిన శాస్త్రీయ వ్యవసాయ సూచనలను వీక్షించారు.ఈ సందర్భంగా మంత్రి రైతులకు పలు సూచనలు చేశారు. ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటలను రైతులు సాగు చేయాలని అన్నారు. రైతులకు ఎరువులు సకాలంలో అందించేందుకు ప్రభుత్వం ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు. పంటల వైవిధ్యీకరణకు ప్రాధాన్యత ఇస్తూ ఉద్యాన పంటలు, ఆయిల్ పామ్ సాగును మరింత విస్తరించాలని పిలుపునిచ్చారు. ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతులు మంచి ఆదాయం పొందుతున్నారని, ఆయిల్ పామ్ తోటల్లో జాజి, మిరియాలు, కోకో వంటి అంతర పంటలను సాగు చేసి అదనపు ఆదాయం పొందవచ్చని వివరించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, నీటి యాజమాన్యం, సమగ్ర పంట సంరక్షణ పద్ధతులను రైతులు అవలంబించాలని సూచించారు. భూగర్భ జలాల స్థితిని ప్రతిరోజూ రైతులకు తెలియజేసి, ఆ సమాచారాన్ని వ్యవసాయ ప్రణాళికలో వినియోగించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అనంతరం రైతు వేదిక లో ఏర్పాటు చేసిన విత్తన మేళా ను కలెక్టర్ దివాకర టిఎస్ పరిశీలించారు. అక్కడ రైతులకు ప్రస్తుత పరిస్థితులు, ప్రత్యామ్నాయ పంటల సాగు, ఎల్ నినో ప్రభావం వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులు సంప్రదాయ పద్ధతులకు మాత్రమే పరిమితం కాకుండా శాస్త్రీయ విధానాలను అనుసరించాలని సూచించారు. రైతులకు నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడమే ప్రభుత్వ లక్ష్యమని, అందుకే జిల్లాలో అన్ని మండలాల్లో సమావేశాలు నిర్వహించి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. రైతులు వ్యవసాయ శాఖ అధికారులు, శాస్త్రవేత్తల సూచనల మేరకు స్వల్పకాలిక, తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు.రైతులు ఆరుతడి పంటలతో పాటు ఉద్యాన పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. ఇటీవల కొన్ని ప్రాంతాల్లో వర్షాలు కురిసినప్పటికీ మొత్తం వర్షాకాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం అవసరమన్నారు. వర్షాలు కురుస్తున్నాయని భావించి నీటిని పూర్తిగా సాగుకు వినియోగించకుండా జాగ్రత్త వహించాలి... వివరాలు తరువాత దశలో వర్షాలు తగ్గిన పరిస్థితిలో రైతులు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంటుందని తెలిపారు. వాతావరణ శాఖ సమాచారం ప్రకారం ఈ



ఏడాది సాధారణం కంటే వర్షపాతం తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని, ఇప్పటికే జిల్లాలో వర్షపాతం గణనీయంగా తగ్గిందని పేర్కొన్నారు. గత అనుభవాల కంటే భిన్నమైన పరిస్థితులు నెలకొన్నందున రైతులు ఆలోచించి పంటలు ఎంపిక చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం ప్రాజెక్టుల్లో నీటి నిల్వలను తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని దశలవారీగా వినియోగిస్తూ ఉన్నామని, ఇరిగేషన్ శాఖతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ రైతులకు సాధ్యమైనంత మేర సహకారం అందిస్తామని తెలిపారు. వాతావరణ శాఖ అంచనాలు, నీటి లభ్యత, వ్యవసాయ శాఖ అధికారుల సూచనలను అనుసరించి పంటలు సాగు చేపడితే రైతులు తక్కువ పెట్టుబడితో మెరుగైన దిగుబడులు, అధిక ఆదాయం పొందవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## లైన్స్ క్లబ్ ఆస్పత్రికి రూ.10 లక్షల విరాళం అందించిన ప్రముఖ డాక్టర్ రవీందర్ రెడ్డి



**మీడియా టుడే : (జూలై 28) నిజామాబాద్ జిల్లా:**

బోధన్ మండలం:బోధన్, జులై 28: బోధన్‌లోని లైన్స్ క్లబ్ కంటి ఆస్పత్రి అభివృద్ధి, పేదలకు నాణ్యమైన నేత్ర వైద్య సేవల విస్తరణకు అమెరికా (యూఎస్ఏ)లో నివసిస్తున్న ప్రముఖ డాక్టర్ (ఎన్నారై ) రవీందర్ రెడ్డి రూ.10 లక్షల విరాళాన్ని ప్రకటించి అందజేశారు. మంగళవారం ఆయన తరపున వారి బంధువు ప్రభు రెడ్డి విరాళానికి సంబంధించిన చెక్కును లైన్స్ ట్రస్ట్ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా లైన్స్ ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ, డాక్టర్ రవీందర్ రెడ్డి గతంలో కూడా ఆస్పత్రి అభివృద్ధికి, పేద రోగులకు వైద్య సేవలందించేందు కు పలుమార్లు ఆర్థిక సహకారం అందించారని గుర్తు చేశారు. ఇటీవల ఆయన బోధన్ లైన్స్ ఆస్పత్రిని స్వయంగా సందర్శించారు. ఆస్పత్రిలో పాటిస్తున్న పారిశుధ్య ప్రమాణాలు, అత్యాధునిక వైద్య పరికరాలతో అందిస్తున్న ఉచిత నేత్ర చికిత్సలు, శస్త్రచికిత్సలను అభినందిస్తూ, ఇటువంటి సేవలకు తనవంతు సహకారం కొనసాగిస్తానని పేర్కొన్నట్లు తెలిపారు. పది లక్షల విరాళం అందించిన డాక్టర్ రవీందర్ రెడ్డి, వారి కుటుంబ సభ్యులకు లైన్స్ ట్రస్ట్ సభ్యుల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్స్ మేనేజింగ్ ట్రస్టీ పి. బసవేశ్వరరావు, లైన్స్ ఐ ఆస్పత్రి చైర్మన్ నరసింహారెడ్డి, లైన్స్ సభ్యులు ఉమేష్ శిండే, ప్రభు రెడ్డి , పాల్గొన్నారు.

## తమకు నచ్చిన వారికి నజరానా నచ్చని వారికి జరిమానా హైడ్రా : పనితీరు

**నిరుపేద కుటుంబాల ఇండ్ల జోలికి వస్తే ఖబర్దార్ -బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్ ప్రతినిధి మీడియా టుడే జూలై 28**

పేదల పక్షాన బిఆర్ఎస్ చేసిన పోరాటానికి ప్రతిఫలమే ఈ ఫలితం. సిట్టింగ్ జడ్జి హైకోర్ట్ జడ్జితో హైడ్రా ఆగడాలు, దోపిడీపై సత్వర విచారణ చేపట్టాలి : బిఆర్ఎస్ పార్టీ డిమాండ్... హైడ్రా కమిషనర్ రంగనాథ్ వ్యవహార తీరుపై రాష్ట్ర హైకోర్ట్ చేసిన వ్యాఖ్యలను స్వాగతిస్తూ పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ మీడియా ముఖంగా హైడ్రా ద్వారా ప్రభుత్వం సాగించిన దురాక్రమ పాలన, హైడ్రా కమిషనర్ వ్యవహార శైలిపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....హైడ్రా కమిషనర్ రంగనాథ్ ను తొలగించాలని హై కోర్టు ఇచ్చిన ఆదేశం పేద ప్రజల విజయం ,అధర్మం పై ధర్మం సాధించిన విజయం. హై కోర్టు తీర్పు బి ఆర్ ఎస్ పేదల పక్షాన సాగిస్తున్న పోరాటానికి వచ్చిన ప్రతిఫలం. రేవంత్ రెడ్డి హిట్లర్ పోకడలకు ఈ తీర్పు చెంప పెట్టు. ఏ వ్యవస్థలైన బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం పని చేయాల్సిందే కానీ ఎనుముల రేవంత్ రెడ్డి రాజ్యాంగం ప్రకారం కాదని హైడ్రా కమిషనర్ ను తొలగించాలని ఇచ్చిన తీర్పు రుజువు చేసింది.రేవంత్ రెడ్డి మున్సిపల్ శాఖ కిందే హైడ్రా పని చేస్తోంది. హై కోర్టు తీర్పు తో రేవంత్ రెడ్డి మున్సిపల్ శాఖల మంత్రిగా కొనసాగే నైతిక అర్హతను కోల్పోయారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసినట్టే రేవంత్ రెడ్డి మున్సిపల్ శాఖ మంత్రి పదవికి రాజీనామా చేయాలి. విపత్తుల సమయం లో ప్రజలకు అండగా ఉండాల్సిన హైడ్రా ప్రజలను విపత్తుల్లోకి నెడుతోంది.తమకు నచ్చిన వారికి నజరానా నచ్చని వారికి జరిమానా అనే విధానాన్ని అమలు చేయడానికి రేవంత్ రెడ్డి హైడ్రా ను.దుర్వినియోగం చేస్తున్నారు. హైడ్రా తో ప్రజలకు జరిగిన మేలు.గోరంత ..జరిగిన నష్టం కొండంత. హై కోర్టుకు సారీ చెప్పిన రంగనాథ్ తనను తొలగించాలని న్యాయస్థానం ఆదేశం ఇచ్చిన తర్వాత తన చర్యలని సమర్థించుకోవడం ఎంతవరకు సబబు ?న్యాయ వ్యవస్థను గౌరవిస్తారా లేదంటే ఓ వ్యక్తి దుర్మార్గాలను ప్రోత్సహిస్తారా రేవంత్ రెడ్డి తేల్చుకోవాలి. బుల్డోజర్ రాజ్ పైనా రాహుల్ బుక్ వైపా అనేది రేవంత్ రెడ్డి నిర్ణయించుకోవాలి.హైడ్రా లాంటి వ్యవస్థ పేద,మధ్యతరగతి వర్గాల పాలిట హైడ్రోజన్ బాంబు లా మారింది. మా అధినేత కేసీఆర్ బీ ఆర్ ఎస్ అధికారం లోకి వచ్చిన వెంటనే హైడ్రా భూతాన్ని తరిమికొడతామని ,మొదటి నిర్ణయం ఇదే అవుతుందని జిత్యాల సభలో కుండబద్దలు కొట్టినట్టు చెప్పారు.రంగనాథ్ పోయి ఇంకో రంగయ్య వచ్చినా రేవంత్ హిట్లర్ పోకడలు మానక పోతే హైడ్రా తీరు మారదు. చేసిన దుర్మార్గాలు వాలవన్నట్టు హైడ్రా కు మరిన్ని అధికారాలు కట్టబెట్టేందుకు రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారు. బిఆర్ఎస్ నేతల రక్తం తో పాలాలు పండించాలన్న రేవంత్ రెడ్డి హైడ్రా తో ప్రజల రక్త మాంసాలు కండ్ల జూస్తున్నారు. తనకు హిట్లర్ ఆదర్శమన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తప్ప ఈ దేశం లో ఎవరైనా ఉన్నారా?రాహుల్ గాంధీ రాజ్యాంగం పట్టుకుని తిరుగుతూ నీతులు చెబుతారు.రాష్ట్రంలో రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్న రేవంత్ రెడ్డి పై రాహుల్ గాంధీ మౌనం అనేక అనుమానాలు ఉన్నాయి. రేవంత్ రెడ్డి బ్లాక్ మెయిల్ కు బ్రాండ్ అంబాసిడర్ రేవంత్ బ్లాక్ మెయిల్ కు రాహుల్ గాంధీ బాధితుడిగా మారి రాష్ట్రం లో రాక్షస పాలన నడుస్తున్నా ధృతరాష్ట్రుడిలా మారిపోయారా ? రాహుల్ గాంధీ అధికారం లోకి వస్తే జెన్ జీ తరానికి విద్యాశాఖ మంత్రిగా భాధ్యతలు అప్పగిస్తామని రేవంత్ చెప్పడం మిలీనియం జోక్. రాహుల్ అధికారంలోకి వస్తే రేవంత్ రెడ్డి మంత్రులను నియమిస్తాడా ?ఇంట్లో ఈగల మోత బయట పల్లకీల మోత అన్నట్టు ఉంది రేవంత్ వ్యవహారం.విద్యా శాఖ మంత్రిగా రేవంత్ విఫలమయ్యారు. జెన్ జీ మీద అంత ప్రేమ ఉంటే తన స్థానం లో 30 యేండ్ల లోపున్న కాంగ్రెస్ ఎమ్మెల్యే ను విద్యా శాఖ మంత్రిగా నియమించొచ్చు కదా.రోజుకో డ్రామా ,దినానికో డైవర్షన్ తో రేవంత్ రెడ్డి ప్రజలను మభ్య పెట్టాలనుకుంటున్నారు. ప్రజలకు రేవంత్ మాయ మాటలన్నీ అర్థమై పోయాయి ..ఇక మసిపూసి మారేడు కాయ చేస్తానంటే కుదిరే కాలం పోయింది.హైడ్రా కమిషనర్ పై హైకోర్టు తీర్పు తో రేవంత్ రెడ్డికి కౌంట్ డౌన్ మొదలైంది.హైడ్రా కమిషనర్ రంగనాథ్ ను తొమ్మిది తలల సర్పమని హై కోర్టు అంటే రేవంత్ రెడ్డి ని పది తలల రావణుడని ప్రజలు అంటున్నారు.రేవంత్ రావణ పాలన పోవడం ఖాయం కేసీఆర్ రాముడి పాలన రావడం ఖాయం.

## గురు పౌర్ణమికి విశిష్టత స్థానం ఉంది

### భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు



**గజ్వేల్ జూలై 28(మీడియా టూ డే )**

భారతీయ సంప్రదాయంలో గురుపౌర్ణమికి ఎంతో విశిష్ట స్థానం ఉందని భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు అన్నారు. అజ్ఞానమనే చీకటి నుంచి జ్ఞానమనే వెలుగు వైపు నడిపించే గురువులను పూజించే పవిత్రమైన రోజే ఈ గురు పౌర్ణమి అని అన్నారు. ఆషాఢ మాసంలో వచ్చే పౌర్ణమి రోజున దేశవ్యాప్తంగా ఈ పండుగను ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోందన్నారు. దీన్ని వ్యాస పౌర్ణమిగా కూడా పిలుస్తారు. ఈ సంవత్సరం గురు పౌర్ణమి ఈ నెల 29వ తేదీన బుధవారం నాడు రానుంది. సనాతన ధర్మంలో గురువుస్థానం దైవంతో సమానంగా భావిస్తారు. గురు అనే పదంలో గు అంటే అంధకారం, రు అంటే వెలుగు అని అర్థం అన్నారు. అంటే మనలో ఉన్న అజ్ఞాన దీపాన్ని హరించి, జ్ఞాన దీప్తిని వెలిగించేవాడే గురువు అన్నారు. గురువు అనుగ్రహం లేనిదే దైవ సాధన కూడా అసంపూర్ణంగానే మిగిలిపోతుందని శాస్త్రాలు చెబుతున్నాయన్నాయని తెలిపారు.

## కోటి రూపాయల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్డు ను ప్రారంభించిన మంత్రి.

**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూలై 28):**

నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డులో ?1 కోటి వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మరియు అచ్చంపేట శాసన సభ్యులు డాక్టర్ వంశీకృష్ణ సిసి రోడ్డును ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వ సంకల్పంలో భాగంగా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ యార్డులో కోటి రూపాయల వ్యయంతో సిసి రోడ్డును నిర్మించడం జరిగిందని తెలిపారు. అనంతరంమంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రైతుల సౌకర్యార్థం మార్కెట్ యార్డుల్లో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. నాణ్యమైన రహదారుల నిర్మాణంతో రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్‌కు సులభంగా తరలించుకునే అవకాశం కలుగుతుందని తెలిపారు. అచ్చంపేట నియోజకవర్గ అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని, రైతుల సంక్షేమం కోసం మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వం సహకారంతో అమలు చేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన ప్రతి మౌలిక వసతిని దశలవారీగా అందించేందుకు కృషి కొనసాగుతుందని చెప్పారు..

## విద్య,మహిళా సంక్షేమం మౌలిక వసతులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



**ఉమ్మడి వరంగల్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం మీడియా టుడే జూలై28:**

పాలకుర్తి నియోజకవర్గం,పెద్దవంగర మండలం,చిన్నవంగర గ్రామంలో సమగ్ర గ్రామాభివృద్ధి దిశగా పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు.లి విద్య, మహిళా సాధికారత, గ్రామీణ మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ చేపట్టిన పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా కేజీబీవీ పాఠశాలలో రూ.50 లక్షల వ్యయంతో అదనపు మరమ్మతు పనులకు,రూ.10 లక్షలతో మహిళా సమైక్య భవన నిర్మాణానికి, అలాగే రూ.14 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే భూమిపూజ నిర్వహించి పనులకు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో విద్యా వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు మహిళలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం, గ్రామాల్లో నాణ్యమైన రహదారుల నిర్మాణం చేపట్టడం రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్య అంశాలని,ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రంగు మురళి,స్థానిక సర్పంచ్ పులమ్మ,ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు,మహిళా సంఘాల సభ్యులు,ఉపాధ్యాయులు,గ్రామ పెద్దలు, యువత,గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించిన కమిషనర్, కౌన్సిలర్

**కోస్గి మీడియా టుడే జూలై 28:**





కోస్గి మున్సిపల్ పరిధిలోని 5వ వార్డు మాసాయిపల్లిలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను మున్సిపల్ కమిషనర్‌తో పాటు స్థానిక కౌన్సిలర్ పరిశీలించారు. ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి, మొదటి విడత లబ్ధిదారులు తమ ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మరియు స్థానిక కౌన్సిలర్ బస్వపురం ఓంప్రకాష్ గౌడ్ మరియు మాజీ సర్పంచ్ వెంకట్రాములు గౌడ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దేవయ్య, కిష్టయ్యతో పాటు స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఈడీల కమిటీ అంగీకరించిన అంశాలను వెంటనే అమలు చేయాలి

**-ఆర్టీసీ ఖమ్మం డిపో వద్ద ఎస్ డబ్ల్యూ ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా**

**-2019 సమ్మె కేసులు ఎత్తివేయండి,ఉద్యోగ భద్రత కమిటీని వెంటనే నియమించండి**

**-సమస్యలు పరిష్కరించండి,పని భారం తగ్గించండి - -రాష్ట్ర నేతలు గడ్డం లింగమూర్తి,పిట్టల సుధాకర్ డిమాండ్**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ల కమిటీ అంగీకరించిన అంశాలను వెంటనే అమలు చేయాలని, పెంచిన అలవెన్సు లను అమలు చేయాలని,పని భారం తగ్గించాలని,ఆర్టీసీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ గడ్డం లింగమూర్తి,రాష్ట్ర కార్యదర్శి పిట్టల సుధాకర్ లు డిమాండ్ చేశారు. సోమవారం ఉదయం రాష్ట్ర వ్యాప్త ఆందోళనలో భాగంగా ఖమ్మం డిపో వద్ద ఆర్టీసీ ఎస్ డబ్ల్యూ ఎఫ్ (సిఐటియు అనుబంధం) ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం జరిగింది.ఆర్టీసీ యాజమాన్యం అంగీకరించి అంశాలను వెంటనే అమలు చేయాలని పనిభారం తగ్గించాలని,రిటైర్డ్ ఉద్యోగుల బకాయలు వెంటనే చెల్లించాలని,కార్మిక ఐక్యత వర్ధిల్లాలని కార్మికులు నినదించారు.ధర్నా ను ఉద్దేశించి లింగమూర్తి,సుధాకర్ లు మాట్లాడుతూ ఆర్టీసీ యాజమాన్యం అంగీకరించిన అంశాలను అమలు చేయకపోవడం వలన కేవలం అలవెన్సుల రూపంలోనే రాష్ట్ర వ్యాప్తంగా నెలకు సుమారు మూడు కోట్ల రూపాయలు కార్మికులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందువల్ల సత్వరమే యాజమాన్యం అంగీకరించిన అంశాల అమలుకు సర్క్యులర్ జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు.ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ల కమిటీతో జరిగిన చర్చల ప్రొసీడింగ్స్ కాపీని వెంటనే కార్మిక సంఘాలకు అందించాలని,2026 మే 21న జరిగిన చర్చలలో అంగీకరించినట్లు 80% పెంచిన అలవెన్సులను జులై నెల జీతం నుండి అమలు జరిగేలా చూడాలని.బ్రెడ్ విన్నర్ స్కీంలో పర్మినెంటు విధానంలో రిక్రూట్ చేస్తామని,ఇప్పుడు పని చేస్తున్న వారినందరిని రెగ్యులర్ చేస్తామని అంగీకరించిన దానిని అమలు చేయాలని.ఆర్టీసి యాజమాన్యం నిర్వహించిన పరీక్షలో పాసైన కండక్టర్లు,డ్రైవర్లు,మెకానికులను జూనియర్ అసిస్టెంట్లుగా ప్రమోషన్ ఇవ్వాలని.ఉద్యోగ భద్రత కమిటీని వెంటనే నియమించాలని.ఉద్యోగ భద్రతపై అన్ని యూనియన్ల అభిప్రాయాలను తీసుకొని ప్రపోజల్స్ ను తయారు చేసి కార్మిక సంఘాలకు ఇవ్వాలని.రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలను వెంటనే చెల్లించాలని. ప్రావిడెంట్ ఫండ్ (పిఎఫ్) హయ్యర్ పెన్షన్ అమలులో వస్తున్న సమస్యలు పరిష్కరించాలని.ఈ సమస్యపై కో-ఆర్డినేటర్స్ ను పెడతామన్న దానిని అమలు చేయాలని.2019 సమ్మెలో పెట్టిన పోలీసు కేసులు ఎత్తివేయాలని.పని పరిస్థితుల మెరుగుదల కోసం డిపో స్థాయిలోను,రీజియన్ స్థాయిలోను కార్మిక సంఘాలతో చర్చించి,పని భారాలు తగ్గించే చర్యలు తీసుకుంటామని అంగీకరించిన దానిని వెంటనే అమలు చేయాలని.మహిళా కార్మికుల ప్రత్యేక సమస్యలు పరిష్కరించాలని.ప్రమోషన్స్ అన్ని రీజియన్లలో సక్రమంగా అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు కళ్యాణం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నికల హామీల అమల్లో భాగంగా ఆర్టీసీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించడం సంతోషకరమని వెంటనే కార్మికులతో చేసిన చర్చలు అంగీకరించి అంశాలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఆర్టీసీ కార్మికులు చాలా కాలం నుండి ఇబ్బందుల్లో ఉన్నారని అందువల్ల సమస్యలు పరిష్కరించడం ద్వారా ఆర్టీసీలో ప్రశాంతత నెలకొల్పాలని ఆయన కోరారు.

**డిపో మేనేజర్ కు విజ్ఞాపన పత్రం అందజేత-**

డిపో వద్ద ధర్నా నిర్వహించిన అనంతరం డిపో కార్యదర్శి గుగ్గిళ్ల రోశయ్య ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఖమ్మం డిపో మేనేజర్ శివప్రసాద్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ ఎస్ డబ్ల్యూ ఎఫ్ రీజినల్ కమిటీ ఉపాధ్యక్షులు వి. రమేష్,ప్రచార కార్యదర్శి తోకల బాబు,రీజియన్ మహిళా కన్వీనింగ్ కమిటీ కన్వీనర్ డి.సరిత,డిపో కమిటీ ఉపాధ్యక్షులు జి.బాబు,ప్రచార కార్యదర్శి చెరుకూరి రామకృష్ణ (ఆర్కే నాయుడు) కోశాధికారి గడ్డం అయోధ్య నాయకులు కత్తి కాంతారావు,కీసర అశోక్ రెడ్డి యాదగిరి రావు,కోటి,జ్యోతి,విజయలక్ష్మి, సీతమ్మ,మాధవి,శిరీష రాణి, సునీత,సిరిపురం సీతారామయ్య, ఎ.శ్రీనివాస్ ఎన్విచారి, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు ఆకుతోట శ్రీనివాసరావు,రంగా రామారావు తదితరులు పాల్గొన్నారు.

## స్నేహ సొసైటీ దివ్యాంగుల పాఠశాలలో సైనికులకు వందనం,రైతులకు నీరాజనం కార్యక్రమం

**నిజామాబాద్ ( మీడియా టుడే ) జూలై 28...**

దేశానికి వెన్నుముక్క రైతు అయితే దేశ ప్రజలను దేశ సమైక్యతను సౌభ్రతత్వాన్ని చాటి చెప్పేది,దేశ రక్షణ కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టేది సైనికుడని పలువురు వక్తలు కొనియాడారు. అలాంటి అన్నదాతలను సైనికులను సన్మానించుకోవడం ఎంతో శుభ పరిణామం అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మారుతి నగర్ లో గల స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ దివ్యాంగుల పాఠశాల మరియు టి ఎం ఆర్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో సైనికులకు వందనం రైతులకు నీరాజనం కార్యక్రమాన్ని అలాగే కేంద్ర ప్రభుత్వం ఆదేశాల అనుసారం స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా దేశభక్తిపై చైతన్య కార్యక్రమాలను పురస్కరించుకొని పలు కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మానసిక వికలాంగులకు యోగ మరియు డ్రాయింగ్ పెయింటింగ్ లందు పోటీలను అందులోకి పాటల పోటీలను నిర్వహించారు. టిఎంఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు తాటి వీరేశం వారి మనవడు తాటి స్తోత్ర కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. స్నేహ సొసైటీ దివ్యాంగుల పాఠశాల విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. అనంతరం సైనికులకు అలాగే రైతులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి విచ్చేసిన అతిథులు మాట్లాడుతూ... సైనికులకు వందనం రైతులకు నీరాజనం కార్యక్రమం ద్వారా సైనికులను రైతులను ఘనంగా సన్మానించడం ఎంతో సంతోషకరమన్నారు.దేశానికి వెన్నుముక్క రైతు అయితే దేశ ప్రజలను దేశ సమైక్యతను సౌభ్రతత్వాన్ని చాటి చెప్పేది,దేశ రక్షణ కోసం తమ ప్రాణాలను పణంగా పెడుతూ సరిహద్దులో ధైర్యంగా నిలబడతారని తెలిపారు.అలాంటి వారిని సన్మానించుకోవడం ఎంతో సంతోషకరమన్నారు.అలాగే స్నేహ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ ఇన్ని సంవత్సరాలుగా ఎన్నో ఒడిదుడులు ఎదుర్కొని దివ్యాంగ మానసిక విద్యార్థుల ఉన్నతీ కోసం స్నేహ సొసైటీ నిర్వాహకులు ఎస్ సిద్దయ్య ప్రిన్సిపాల్ జ్యోతి మరియు సిబ్బంది చేయడం ఎంతో అభినందనీయమన్నారు. ఇప్పటివరకు ఎంతోమందిని ప్రభుత్వ,ప్రైవేటు ఉద్యోగాల్లో నిలిపే స్థాయికి తీసుకురావడం ఎంతో గర్వించదగ్గ విషయమన్నారు.. ఇంకా చాలామంది దివ్యాంగ విద్యార్థుల్లో వెలుగులు నింపేందుకు నిరంతరంగా కృషి చేస్తుండడం వారి పట్టదల ఆశయ సాధనకు చెప్పుకోదగ్గ విషయం అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా చేపట్టిన మానసిక దివ్యాంగ విద్యార్థులైనప్పటికీ కూడాను సైనికులకు వందనం రైతులకు నీరాజనం కార్యక్రమంతో పాటు స్నేహ సొసైటీ విద్యార్థులు ప్రదర్శించిన నాటక ప్రదర్శన మరియు పాడిన పాటలు నృత్యాలు ఎంతో అద్భుతంగా ప్రదర్శించారని వారు తెలిపారు. తమ వంతు




బాధ్యతగా స్నేహ సొసైటీ దివ్యంగా విద్యార్థుల కోసం తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామని వారు చెప్పారు.. ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్దయ్య, అందుల ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపల్ జ్యోతి,మానసిక వికలాంగుల పాఠశాల ప్రిన్సిపల్ రాజేశ్వరి,జిల్లా విశ్రాంత సైనికుల సంఘం అధ్యక్షుడు సుర హర ప్రసాద్, శ్రీ నూతన వైశ్య పాఠశాల అధ్యక్షుడు ఇంగు శివప్రసాద్, కార్యదర్శి,కొండ సత్య ప్రసాద్,మాజీ సైనికులు బాదావత్ రాజేందర్,రేకాజి రాజేశ్వర్,రైతులు అబ్బగోని గంగాధర్ గౌడ్ వరికూటి మాల కొండారెడ్డి, ఒంటిపల్లి శ్యామ్ కుమార్ లను స్నేహ సొసైటీ మరియు టిఎంఆర్ ఫౌండేషన్ ఘనంగా సన్మానించారు.

## ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మండల జిల్లా కమిటీల రద్దు

**పల్లే పల్లెకు తరలండి -ఎమ్మార్పియస్, ఎంఎస్పీ నూతన గ్రామ, మండల కమిటీల నూతన కమిటీల నిర్మాణం చేయండి**

**భవిష్యత్ సామాజిక ఉద్యమాలకు సిద్ధంకండి**

**సెప్టెంబర్ 9 న వరంగల్ లో జరుగబోవు నూతన ఎమ్మార్పియస్, ఎంఎస్పీ నూతన కమిటీల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి**

**ఎమ్మార్పియస్, ఎంఎస్పీ యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జీ బిర్రు మహేందర్ మాదిగ**

**మీడియా టుడే, జూలై28/ఆలేరు ఆర్సీ:**

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని రిటైర్డ్ ఉద్యోగుల భవన్లో ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జాతీయస్థాయి నుండి మొదలుకుంటే గ్రామస్థాయి వరకు ఉన్న కమిటీలను రద్దు చేయడం జరిగింది.అదేవిధంగా నూతన గ్రామ మరియు మండల కమిటీల నిర్మాణం కొరకు మంగళవారం రోజు జిల్లా స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి సభ అధ్యక్షులుగా యాదాద్రి భువనగిరి జిల్లాకు నూతన ఇన్చార్జిగా ప్రకటించిన బిర్రు మహేందర్ మాదిగ మాట్లాడుతూ సెప్టెంబర్ 9 తేదీన జాతీయ సమావేశం జరుగుతుందని,నేటి నుండి 40 రోజుల కార్యాచరణలో కుల మత దూరహంకారం, కుల వివక్షత,సాంఘిక అసమానతలు లేని సమ సమాజం నిర్మాణం కోసం జరిగే కర్తవ్య నిర్వహణకై గ్రామ మండల నూతన కమిటీల నిర్మాణాలకై శ్రమించే నాయకత్వం కోసం పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జిల్లాలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ కమిటీల నూతన నిర్మాణం జరుగాలని పిలుపునిచ్చారు. మండల ఇంచార్జిలను మంగళవారం రోజు సాయంత్రం వరకు నియామకం(సెలెక్ట్)చేసి సర్క్యులర్ ద్వారా వెల్లడిస్తామని అన్నారు.ఈ సమావేశానికి హాజరైనవారుఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా నాయకులు నల్ల చంద్ర స్వామి మాదిగ, దుబ్బ రామకృష్ణ మాదిగ, ఇటుకల దేవేందర్ మాదిగ,బోయ లింగ స్వామి మాదిగ,గోసంగి పరమేష్ మాదిగ,నల్ల స్వామి మాదిగ, సుంచు ప్రేమ్ మాదిగ,ఆడేపు శ్రీనువాస్ మాదిగ, మైలారం జంగయ్య మాదిగ,కందుల నర్సింగ రావ్ మాదిగ,అందే సాయి, పనుమటి సతీష్



మాదిగ,బాలేంల నరేష్ మాదిగ, పుల్లూరి రవి మాదిగ, బోయ కిరణ్ మాదిగ,మాసాయి పేట రాజు మాదిగ,రవి మాదిగ, సుధాకర్ మాదిగ,తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రవాస్ అభియాన్‌లో బీజేపీ గృహసంపర్కం

### ఓటర్లకు అవగాహన కల్పించిన అందెల శ్రీరాములు

**బాలాపూర్ (మీడియాటుడే రిపోర్టర్) జూలై 28 న్యూస్**



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ (ూ×=) ప్రవాస్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మహేశ్వరం నియోజకవర్గం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని మీర్‌పేట్ క్లస్టర్-1లో బీజేపీ కార్యకర్తలు విస్తృతంగా గృహసంపర్కం నిర్వహించారు.మీర్‌పేట్ క్లస్టర్-1 బీజేపీ అధ్యక్షుడు పసునూరి బిక్షపతి చారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్, డివిజన్ సంయోజక్ అందెల శ్రీరాములు స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎన్యుమరేషన్ ఫారాల ప్రాముఖ్యతను వివరించి, వాటిని పూర్తి వివరాలతో నింపి సంబంధిత బీఎల్‌వోలకు సకాలంలో అందజేయాలని కోరారు.ఈ సందర్భంగా అందెల శ్రీరాములు మాట్లాడుతూ, ప్రతి దీూా-2 వచ్చే వారం రోజుల పాటు తమ తమ బూత్‌ల పరిధిలో ఇంటింటికీ వెళ్లి ఓటర్లను ప్రత్యక్షంగా కలవాలని సూచించారు. అర్హులైన ప్రతి ఓటరికి ఎన్యుమరేషన్ ప్రక్రియపై స్పష్టమైన అవగాహన కల్పించి, ఎలాంటి పొరపాట్లు లేకుండా ఫారాలు పూర్తి చేసేలా సహకరించాలని కోరారు.ప్రతి కార్యకర్త ప్రజలతో ఆత్మీయంగా మమేకమై వారి సందేహాలను నివృత్తి చేస్తూ ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆయన అన్నారు. శక్తి కేంద్ర ఇన్‌చార్జులు, డివిజన్ పదాధికారులు తమ పరిధిలోని బూత్ కమిటీలతో సమన్వయం చేసుకుంటూ రోజువారీ కార్యాచరణ ప్రణాళికతో పనిచేసి పార్టీ నిర్దేశించిన లక్ష్యాలను విజయవంతంగా పూర్తి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్, దీూా-1 అంబోజి శ్రీనివాస్, రాష్ట్ర, జిల్లా నాయకులు, డివిజన్ పదాధికారులు, మాజీ కార్పొరేటర్లు, శక్తి కేంద్ర ఇన్‌చార్జులు, దీూా-2లు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులు ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన



**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూలై 28):**
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం పులిజాల గ్రామ రైతు వేదికలో నిర్వహించిన విత్తనం మేల కార్యక్రమంలో ఏఓ కృష్ణయ్య రైతులకు అవగాహన కల్పించారు. టెలి నోవో ప్రభావంతో వర్షాబా పరిస్థితిలో నెలకొన్న నేపథ్యంలో పంట సాగు తగ్గించి ప్రత్యామ్నాయ పంటలవైపు రైతుల దృష్టి సారించాలని సూచించారు. ప్రభుత్వం నాణ్యమైన విత్తనాలను అందుబాటులో ఉంచుతుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# సాయిబాబా నగర్ డివిజన్ లోని హమీద్ బస్తీ లో పర్యటించి బస్తిలోని ప్రైమరీ స్కూల్ ని సందర్శించిన డివిజన్ అధ్యక్షులు హరికిరణ్ పటేల్

**కుత్బుల్లాపూర్ మీడియా టుడే ప్రతినిధి జులై 28**



. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ మధు స్కూల్ లో ఉన్న పలు సమస్యల గురించి వివరించడం జరిగింది. వారికి ఉన్న.సమస్యలన్నీ కూడా హన్మంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి వాటిని వీలైనంత త్వరగా తీరుస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో డీసీసీ ఎగ్జిక్యూటివ్ మెంబెర్ కరణ్, కత్బుల్లాపూర్ మైనారిటీ చైర్మన్ అబ్దుల్ గఫ్ఫార్, డివిజన్ మైనారిటీ ప్రెసిడెంట్ యాసిన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చందు, నర్సింహా రెడ్డి, జానీ, అజ్జు తదితరులు పాల్గొనడం జరిగింది.

# వర్షపు ప్రతి నీటిచుక్కను సంరక్షణ ఉద్యమంలా చేపట్టాలి: సర్పంచ్ దున్నా శ్రీనివాస్.

**నడిగూడెం, జూలై 28(మీడియా టుడే)–:**



నీటి సంరక్షణను ప్రజలందరూ ఉద్యమంలా చేపట్టాలని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ కోరారు. మంగళవారం నడిగూడెం మండల కేంద్రంలో శ్రీ శక్తి భవనం నందు రూఫ్ టాప్ గుంత నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నీటి సంరక్షణ కొరకు వి. బి. జి రాం జీ పథకం ద్వారా చేపడుతున్న ఇంకుడు గుంతలను ప్రతి ఇంటిలో నిర్మించుకోవాలని, ఇంటి డాబాల నుండి వచ్చే వర్షపు నీటిని సంరక్షించేందుకు రూఫ్ టాప్ గుంతలను నిర్మించాలని, కమ్యూనిటీ ఇంకుడు గుంతల ఏర్పాటు, అత్యవసరమని తెలిపారు. పంట కుంటలు,బోర్వెల్ రీఛార్జ్ గుంతలు, అందరూ తప్పక ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కేశవపురం సర్పంచ్ గోసుల రాజేష్, నడిగూడెం ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజు, ఏపీఓ శ్రీనివాసరావు, ఆర్ డబ్ల్యు ఎస్ ఏఈ సతీష్,ఈసీ శ్రీనివాసరావు,టెక్నికల్ అసిస్టెంట్, అంజిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి, సిఓ కృష్ణ మహిళా సమాఖ్య మండల అకౌంటెంట్ జ్యోతి, ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ, సీతారాం రెడ్డి, సులోచన, జూనియర్ అసిస్టెంట్ వంశీ, కరివిరాల మాజీ సర్పంచ్ పాతకోట నాగేశ్వరరావు,మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మండల పరిషత్ కార్యాలయంలో 'జలసిరి' కార్యక్రమం నిర్వహణ

**చిన్నంబావి, మీడియా టుడే న్యూస్ జూలై 28:**



వనపర్తి జిల్లా చిన్నంబావి మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన అధికారుల సమావేశంలో 'జలసిరి' కార్యక్రమం నిర్వహించారు. మండల అభివృద్ధి అధికారి ఎంపీడీఓ సుర్ణ ఆదర్శ్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీవో, ఏపీఓ ధనుంజయ రాజు, ఏపీఎం, సీసీలు, టీఏలు, పీఎస్‌లు, గ్రామ సంఘాల నాయకులు, విఓఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ మహిళా సంఘాల సభ్యులు తమ భూముల్లో ఫార్మ్ పాండ్స్ (నీటి గుంతలు) ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఫార్మ్ పాండ్స్ ఏర్పాటు చేయడం వల్ల భూగర్భ జలాలు పెరగడంతో పాటు చేపల పెంపకం, పాడి పశువుల పెంపకం, కూరగాయల సాగు, తోటల అభివృద్ధికి ఎంతోఉపయోగపడుతుందని వివరించారు. అదేవిధంగా మహిళా సంఘాల ద్వారా ఫార్మ్ పాండ్స్, చేపల పెంపకం, పాడి పశువుల పెంపకం తదితర జీవనోపాధి కార్యక్రమాలకు రుణ సౌకర్యాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ప్రతి మహిళా సంఘ సభ్యురాలు తమ ఇంటి వద్ద ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసి వర్షపు నీటిని భూగర్భంలోకి ఇంకేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది, గ్రామ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ను ప్రతి ఒక్క బిఎల్ఏ నూటికి నూరు శాతం పూర్తి చేయాలి

## బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

**కుత్బుల్లాపూర్ ప్రతినిధి మీడియా టుడే జూలై 28**



పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 286 – కుత్బుల్లాపూర్ డివిజన్ 516 బూత్ సర్ బి ఎల్ ఏ గా పనిచేస్తున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు రమణ రావు 93% ఓటర్ ఎమిరేషన్ ఫామ్ లు పూర్తిచేసి బి ఎల్ ఓ గారికి అందజేసినారు. ఈ సందర్భంగా బిఎల్ఏ గా 93% ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తి చేసిన రమణ గారికి బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ శాలువా కప్పి అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కిషన్ రావు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కుంట సిద్దిరాములు, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, కాలే నగేష్, సమ్మయ్య నేత, అనిల్, బాలమల్లేష్ పాల్గొన్నారు.

# అకాడమిక్ ఫ్రేమ్‌వర్క్‌ను తప్పనిసరిగా పాటించాలి

## విద్యార్థులతో నిరంతర సాధన నిర్వహిస్తేనే మెరుగైన ఫలితాలు

## ఉపాధ్యాయులు ముందస్తుగా సన్నద్ధమై వస్తేనే ఉత్తమ బోధన-జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**జనగామ జిల్లా మీడియా టుడే జూలై28:**
విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలంటే ముందుగా ఉపాధ్యాయులు ప్రతి పాఠ్యాంశాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేసి, ముందస్తుగా సన్నద్ధమై తరగతి గదిలోకి రావాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. ఉపాధ్యాయులు ప్రతి అంశంపై పూర్తి అవగాహనతో బోధిస్తేనే విద్యార్థుల్లో నేర్చుకునే సామర్థ్యం పెరిగి, ఉత్తమ ఫలితాలు సాధించగలరని పేర్కొన్నారు. మంగళవారంరోజు , జిల్లాలోని దేవరుప్పుల మండల పరిధిలో గల జెడ్పీహెచ్ఎస్ పాఠశాలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ముందుగా 8వ, 10వ తరగతి గదులను సందర్శించి, ఉపాధ్యాయుల బోధన విధానాన్ని, విద్యార్థుల అభ్యాస స్థాయిని పరిశీలించారు. విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి, వారి అవగాహనను పరీక్షించడంతో పాటు పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. అనంతరం సాంఘీక శాస్త్రం పాఠ్యాంశంలోని ఆర్కిటిక్, అంటార్కిటిక్ వలయాల గురించి విద్యార్థులకు సులభమైన శైలిలో వివరించారు. క్లిష్టమైన అంశాలను కూడా సులభంగా అర్థమయ్యే విధంగా బోధించాల్సిన అవసరాన్ని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠ్యాంశాలను కేవలం చదివించడం కాకుండా, విద్యార్థులతో పదేపదే సాధన చేయించడం ద్వారా వారి సామర్థ్యాలను పెంపొందించాలని తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. అకాడమిక్ ఫ్రేమ్ వర్క్‌ను తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. ప్రతి పాఠాన్ని ప్రణాళికాబద్ధంగా బోధిస్తూ, నిరంతర మూల్యాంకనం నిర్వహించాలని, విద్యార్థులు నేర్చుకునే సామర్థ్యాన్ని దృష్టిలో ఉంచుకొని బోధన సాగించాలని సూచించారు. ప్రతి ఉపాధ్యాయుడు ముందస్తు ప్రణాళికతో సన్నద్ధమై తరగతి గదిలోకి వస్తే బోధన నాణ్యత గణనీయంగా మెరుగుపడుతుందన్నారు. పాఠశాల ఆవరణను పరిశీలించిన కలెక్టర్, అక్కడ పడి ఉన్న చెట్లు, ఉపయోగం లేని ఇనుప సామగ్రిని గమనించి, వాటిని వెంటనే వేలం (ఆక్షన్) ద్వారా తొలగించే చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా, సురక్షితంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు పాఠశాల క్రీడా మైదానంలో వాలీబాల్ కోర్టును ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. విద్యతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. తదనంతరం పాఠశాలలోని వివిధ తరగతి గదులు, మౌలిక వసతులు, పరిశుభ్రత, పాఠశాల ఆవరణను పరిశీలించి, అవసరమైన మెరుగుదలలపై అధికారులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులకు ఉత్తమ విద్యా వాతావరణం కల్పించేందుకు ప్రతి అంశంపై ప్రత్యేక శ్రద్ధతో పని చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# డ్రగ్స్‌కు దూరమే.. ఉజ్వల భవిష్యత్తుకు బాట

## పాలిటెక్నిక్ కళాశాలలో ఉప్పల్ పోలీసుల యాంటీ-డ్రగ్ అవగాహన కార్యక్రమం

## ఏసీపీ వెంకట్ రెడ్డి, ఎస్‌హెచ్‌వో రామలింగారెడ్డి పాల్గొని విద్యార్థులకు సూచనలు

**ఉప్పల్, జూలై 28 ( మీడియా టుడే ప్రతినిధి)**
యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి విద్య, లక్ష్యసాధనపై దృష్టి సారించాలని రాచకొండ ఏసీపీ వెంకట్ రెడ్డి సూచించారు. ఉప్పల్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో స్థానిక పాలిటెక్నిక్ కళాశాలలో మంగళవారం నిర్వహించిన యాంటీ-డ్రగ్ అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సుమారు వెయ్యి మంది విద్యార్థులు పాల్గొన్నారు. డ్రగ్స్, గంజాయి తదితర మత్తు పదార్థాల వల్ల ఆరోగ్యం, కుటుంబం, సమాజంపై తీవ్ర దుష్ప్రభావాలు ఉంటాయని, అలాంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని ఏసీపీ వెంకట్ రెడ్డి సూచించారు. యువత తమ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఉప్పల్ ఎస్‌హెచ్‌వో రామలింగారెడ్డి మాట్లాడుతూ, మత్తు పదార్థాల వినియోగం చట్టరీత్యా శిక్షార్హమైన నేరమని, డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు అందించాలని కోరారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని ఆయన పేర్కొన్నారు. తమ పరిసరాల్లో ఎక్కడైనా డ్రగ్స్ విక్రయాలు లేదా వినియోగం జరుగుతున్నట్లు గుర్తిస్తే వెంటనే డయల్--100 లేదా ఉప్పల్ పోలీసులకు సమాచారం అందించాలని,



సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీ చేసిన ఎస్పీ నరసింహ ఐపీఎస్



సూర్యాపేట జిల్లా / మేళ్లచెరువు
మీడియా టుడే, స్టాఫ్ రిపోర్టర్: జులై 28.

ప్రజలకు వేగంగా పోలీసు సేవలు అందించడానికి డోర్ స్టెప్ ఎఫ్ఐఆర్ సరిహద్దు ప్రాంతంలో అసాంఘిక కార్యకలాపాలను కట్టడి చేస్తున్నాం. ప్రజల భద్రతలో రాత్రింబవళ్లు పెట్రోలింగ్ నిర్వహిస్తూ గస్తీ ఏర్పాటు చేశాము. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే వారిపై నిఘా, నిరంతర తనికీలు. సామాజిక కార్యక్రమంలో విద్యార్థులు యువత ముందుండాలి. వాతావరణ పరిస్థితుల అనుకూలత కోసం చెట్లు అడవులు పెంచాలి. వనమహోత్సవంలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి. సూర్యాపేట జిల్లాలో పోలీస్ స్టేషన్ ల వార్షిక తనికిల్లో భాగంగా ఎస్పీ నర్సింహా ఐపీఎస్ ఈరోజు మేళ్లచెరువు పోలీస్ స్టేషన్ ను వార్షిక తనికి చేశారు. ముందుగా మేళ్లచెరువు లో గల ప్రసిద్ధ శివాలయాన్ని దర్శించి దైవ దర్శనం చేసుకున్నారు, ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న మహాశివరాత్రి జాతరకు పోలీసు చర్యల పరంగా ఒక పటిష్టమైన దీర్ఘకాలిక చర్యలు, రాబోవు మహాశివరాత్రి జాతర కోసం చేయాల్సిన భద్రత ఏర్పాట్ల గురించి ఆలయ సిబ్బందితో చర్చించడం జరిగింది. అనంతరం పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఎస్పీ కి స్టేషన్ సిబ్బంది, స్థానిక డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, సిఐ రామకృష్ణా రెడ్డి, ఎస్ఐ నవీన్ గౌరవ వందనంతో స్వాగతం పలికినారు. సిబ్బంది నిర్వహించిన కవాతును, పోలీసు సామాగ్రి ప్రదర్శనను పరిశీలించి సిబ్బంది పనితీరును ను పరిశీలించి, సమస్యలు అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ ఆవరణంలో పోలీస్ సిబ్బంది, స్థానిక ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో కలసి వనమహోత్సవం కార్యక్రమంలో పాల్గొని సామూహికంగా మొక్కలు నాటారు. ఎల్-నినో లాంటి విపత్కర పరిస్థితుల వల్ల వర్షాలు తక్కువ కురిసే అవకాశం ఉన్నందున రైతులు తక్కువ నీటితో పండే పంటలు వేయాలని అన్నారు. ఇలాంటి పరిస్థితులు వాతావరణం అసమతుల్యం వల్ల సంభవిస్తున్నాయి వీటిని అధిగమించాలంటే చెట్లు, అడవులు పెంచాలి, ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని విద్యార్థులకు తెలిపినారు. పోలీస్ స్టేషన్లో వివిధ రకాల అధికారులను పరిశీలించి కేసులు, ప్రజా పిర్యాదు పెండింగ్ లేకుండా పనిచేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పనితీరును సునిశితంగా పరిశీలించి, గత 3 సంవత్సరాలలో పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదౌతున్న నేరాల రేటు అంశాలపై సమీక్షించారు. నేరాలు జరిగే అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి, ప్రజల భద్రత, మహిళలు, బాల బాలికలు, మరియు వెనుకబడిన సామాజిక వర్గాల భద్రత కోసం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు చేసుకుని పని చేయాలని అన్నారు. ప్రజా ఫిర్యాదులపై, బాధితుల పిర్యాదులపై వేగంగా స్పందించి పోలీసు సేవలు అందించాలన్నారు. పరిశ్రమలు ఎక్కువగా ఉండడం అంతర్రాష్ట్రంతో సరిహద్దు కలిగి ఉండటం వల్ల ఇక్కడ పోలీస్ సిబ్బంది పటిష్టంగా నిఘా ఏర్పాటు చేసి రాత్రింబవళ్లు పెట్రోలియం నిర్వహిస్తూ గస్తీ ఉంచాలని తెలిపారు. అక్రమ రవాణా సాంఘిక కార్యకలా పాలను ప్రతిష్టంగా ఆనిచి వేయాలని సూచించారు. మేళ్లచెరువు మండలం చైతన్యం కలిగిన మండలమని ఇక్కడ వ్యవసాయము పరిశ్రమలు అభివృద్ధిలో ఉన్నాయని అన్నారు. ఎక్కువగా పరిశ్రమలు ఉన్నందున ఇతర రాష్ట్రాల నుంచి కూలీలు ఇక్కడికి వస్తారని ఈ సందర్భంగా ప్రతి ఒక్కరి భద్రత రక్షణ పోలీసు ప్రాధాన్యత ఇస్తుందని ప్రమాదాల నివారణలో అనుక్షణం కృషి చేస్తుందని తెలిపారు. పోలీస్ సేవలు ఀ ప్రజా రక్షణ లో డోర్‌స్టెప్ ఎఫ్ఐఆర్ అమలు చేస్తున్నాము, బాధితులు లేదా ఇబ్బందుల్లో ఉన్నవారు 100 లేదా 112 కి ఫోన్ చేసినట్లయితే, పోలీస్ సిబ్బంది నేరుగా వారి ఇంటికే వచ్చి ఫిర్యాదు స్వీకరించి, తక్షణమే విచారణ మరియు చర్యలు తీసుకుంటున్నారు అన్నారు, నాణ్యమైన దర్యాప్తు చేస్తున్నాము ఇటీవల మేళ్లచెరువు పరిధిలోని ఒక మర్డర్ కేసులో నేరస్తులకు జీవిత ఖైదు శిక్ష పడేలా సమర్థవంతమైన దర్యాప్తు చేయడం జరిగింది. అదే విధంగా బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా నాణ్యమైన దర్యాప్తు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, సిఐ రామకృష్ణా రెడ్డి, డిసిఆర్బీ ఇన్స్పెక్టర్ మగ్దూం అలీ, స్పెషల్ బ్రాంచ్ ఎస్ఐ రాంబాబు, స్టోర్ ఆర్ఎస్ఐ అశోక్, ఎస్పీ సీసీ సందీప్, డిసిఆర్బీ సిబ్బంది అంజన్ రెడ్డి, శేఖర్ రెడ్డి, టెక్నికల్ టీం కానిస్టేబుల్ ఆబేద్, పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

# నాణ్యతా ప్రమాణాలతో ఆసుపత్రి నిర్మాణం చేపట్టాలి

## కోదాడ ఏరియా ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్



**కోదాడ, జూలై 28 (మీడియా టుడే)–:**
ప్రజా సంక్షేమలో భాగంగా ప్రజల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని ఇందులో భాగంగానే కోదాడ 100 పడకల అసూపత్రిని నిర్మిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. మంగళవారం కోదాడ ఏరియా అసూపత్రిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. 100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కోదాడ 100 పడకల ఆసుపత్రిని నాణ్యతతో నిర్మించాలని అధికారులను ఆదేశించారు. నాణ్యతా ప్రమాణాలలో రాజీ పడొద్దని నాణ్యతలో ఏమైనా తేడాలు ఉంటే బాధ్యులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. రోగులకు ఇబ్బంది కలగకుండా మెట్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు. ఆసుపత్రిలోని వార్డులు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, నాణ్యతా ప్రమాణాలు పాటించాల న్నారు. ఆస్పత్రికి సరిపడా పారిశుద్ధ్య సిబ్బందిని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తా అన్నారు. ఆసుపత్రుల్లో గర్భిణిలకు సాధారణ ప్రసవం జరిగేలా చుడాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సూర్యనారాయణ, ఆస్పత్రి సూపరిండెంట్ దశరథ నాయక్, తహసిల్దార్ సంతోష్ కిరణ్ , డాక్టర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతు నేస్తం ద్వారా శాస్త్రీయ సాగుపై అవగాహన



**జగదేవ్‌పూర్, జూలై 28: (మీడియా టుడే)**
జగదేవ్‌పూర్, మునిగడప రైతు వేదికల్లో మంగళవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 'రైతు నేస్తం' 100వ ఎపిసోడ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వ్యవసాయ శాఖ అధికారులు, శాస్త్రవేత్తలు ఎల్–నినో ప్రభావం, ప్రత్యామ్నాయ పంటలు, పంటల వైవిధ్యీకరణ, శాస్త్రీయ సాగు విధానాలపై రైతులకు సూచనలు అందించారు.కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి, ఏఈఓలు, కృషి సఖులు, సిరిసిల్ల వ్యవసాయ కళాశాల =ూబౌజ్బూ విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం జగదేవ్‌పూర్ రైతు వేదికలో నిర్వహిస్తున్న విత్తన మేళాను రైతులు సందర్శించి కంది విత్తనాలు కొనుగోలు చేశారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల వైవిధ్యీకరణను అవలంబించాలని అధికారులు రైతులకు సూచించారు.

## విద్యార్థుల భద్రతే లక్ష్యం.. సైబర్ నేరాలు, డ్రగ్స్‌పై అవగాహన

**నాచారం ఇందిరా పాఠశాలలో 'మీ సురక్ష' కార్యక్రమం**

**సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీసుల సూచన**



**ఉప్పల్, జూలై 28 (మీడియా టుడే ప్రతినిధి):**
విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండటంతో పాటు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని నాచారం పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ధనుంజయ్ గౌడ్ సూచించారు. "మీ సురక్ష" కార్యక్రమంలో భాగంగా నాచారం ఇందిరా పాఠశాలలో మంగళవారం సైబర్ క్రైమ్, పోక్సో చట్టం, డ్రగ్స్ దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ ధనుంజయ్ గౌడ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత వివరాలు, బ్యాంకు సమాచారం, ఓటీపీ వంటి గోప్య సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని సూచించారు. పోక్సో చట్టం గురించి అవగాహన కలిగి ఉండాలని, ఎలాంటి అనుమానాస్పద ఘటనలు జరిగినా వెంటనే తల్లిదండ్రులు లేదా పోలీసులకు తెలియజేయాలని చెప్పారు.ఎస్ఐ మైబెల్లి సైబర్ నేరాల రకాలు, ఆన్‌లైన్ మోసాల నుంచి రక్షణ పొందేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను విద్యార్థులకు వివరించారు. అలాగే సైబర్ క్రైమ్ వారియర్ పీసీ అనిల్ డిజిటల్ వేదికలను బాధ్యతాయుతంగా వినియోగించడం, సురక్షితమైన ఆన్‌లైన్ అలవాట్లు పాటించడం గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు కష్టపడి చదవాలి: కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**- కోదాడ జడ్పీహెచ్ఎస్, డబుల్ బెడ్రూం ఇండ్ల పరిశీలన**

**- విద్యార్థులతో కలిసి ముచ్చటించిన కలెక్టర్**



**కోదాడ, జూలై 28 (మీడియా టుడే)–:**
విద్యార్థులు లక్ష్యంతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సూచించారు. మంగళవారం ఆయన కోదాడ పట్టణంలో ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి, విద్యార్థుల విద్యా ప్రమాణాలను పరిశీలించారు. క్లాస్ రూమ్ లోకి వెళ్లి విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. వారితో కలిసి బెంచీపై కూర్చుని పాఠ్యాంశాల గురించి అడిగి తెలుసు కున్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలని, ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.

**డబుల్ బెడ్రూం ఇండ్ల తనిఖీ**

అనంతరం కోదాడ పట్టణంలోని బాలాజీ నగర్ లో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్లను కలెక్టర్ పరిశీలించారు. ఇళ్ల నిర్మాణ పనులు, డ్రైనేజీ, విద్యుత్, తాగునీరు వంటి మౌలిక సదుపాయాల కల్పనపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులకు ఇళ్లను అప్పగించే ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. పెండింగ్‌లో ఉన్న చిన్నపాటి పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సూర్యనారాయణ తాసిల్దార్ సంతోష్ కిరణ్, హౌసింగ్ ఏఈ జెఎస్ఎన్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఊపిరితిత్తుల వ్యాధులకు శస్త్రచికిత్స అవసరం లేదు

**అత్యాధునిక ఇంటర్వెన్షనల్ పల్మనాలజీతో కోత లేకుండానే చికిత్స**

**-యశోదా ఆసుపత్రి వైద్యులు డాక్టర్ ప్రణయ్ సాయి చంద్రగిరి**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
ఊపిరితిత్తుల క్యాన్సర్, శ్వాసనాళాల అవరోధం, ఊపిరితిత్తుల్లో నీరు చేరడం, దీర్ఘకాలిక దగ్గు, రక్తంతో దగ్గు, తీవ్రమైన శ్వాసకోశ వ్యాధులు వంటి సమస్యల నిర్ధారణ, చికిత్స కోసం గతంలో చాలాసార్లు పెద్ద శస్త్రచికిత్సలు అవసరమయ్యేవని, ఇప్పుడు ఆధునిక వైద్య సాంకేతికత అభివృద్ధితో ఇంటర్వెన్షనల్ పల్మనాలజీ ద్వారా శరీరాన్ని పెద్దగా కోయకుండా, అత్యల్ప గాట్లతోనే అనేక క్లిష్టమైన ఊపిరితిత్తుల వ్యాధులను గుర్తించి సమర్థవంతంగా చికిత్స చేయడం సాధ్యమవుతోందని హైదరాబాద్ మలక్‌పేట్ యశోదా ఆసుపత్రి వైద్యులు, ఎం.డి(రెస్పిరేటరీ మెడిసిన్), డి.ఎం(పల్మనరీ, క్రిటికల్ కేర్ స్లీప్ మెడిసిన్) డాక్టర్ ప్రణయ్ సాయి చంద్రగిరి పేర్కొన్నారు. ఖమ్మంలోని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మలక్‌పేట్‌లోని యశోదా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్లో అత్యాధునిక ఇంటర్వెన్షనల్ పల్మనాలజీ సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఊపిరితిత్తుల క్యాన్సర్, శ్వాసనాళాల ఇరుకుదనం,పునరావృతమయ్యే ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్లు, ప్లూరల్ ఎఫ్యూషన్, ఎంఫిసీమా వంటి క్లిష్టమైన శ్వాసకోశ వ్యాధులకు అత్యల్ప జోక్యంతో, తక్కువ నొప్పితో, వేగవంతమైన కోలుకునే విధంగా ఆధునిక చికిత్సలు అందిస్తున్నామని తెలిపారు.

**ఇంటర్వెన్షనల్ పల్మనాలజీ అంటే--**

ఇంటర్వెన్షనల్ పల్మనాలజీ అనేది శ్వాసకోశ వైద్యశాస్త్రంలో అత్యాధునిక సూపర్ స్పెషాలిటీ. ఇందులో ప్రత్యేక బ్రాంకోస్కోపీలు, అల్ట్రాసౌండ్ ఆధారిత సాంకేతికతలు, చిన్న రంధ్రాల ద్వారా చేసే చికిత్సా విధానాలను ఉపయోగించి ఊపిరితిత్తులు, శ్వాసనాళాలు, ఛాతీ లోపలి భాగంలోని అనేక క్లిష్టమైన వ్యాధులను నిర్ధారించి చికిత్స అందిస్తారు. సాంప్రదాయ శస్త్రచికిత్సలతో పోలిస్తే ఇవి అత్యల్ప జోక్యంతో పూర్తవుతాయి. ఫలితంగా రోగికి నొప్పి తక్కువగా ఉండటంతో పాటు త్వరగా కోలుకునే అవకాశం ఉంటుందని డాక్టర్ ప్రణయ్ సాయి తెలిపారు.

**అందుబాటులో ఉన్న అత్యాధునిక సేవలు :**

యశోదా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్లో ఇంటర్వెన్షనల్ పల్మనాలజీ సేవలు అందుబాటులో ఉన్నాయి. ఎండోబ్రాంకియల్ అల్ట్రాసౌండ్ (ఉఖ్ఖి) ద్వారా ఊపిరితిత్తుల క్యాన్సర్ నిర్ధారణ, స్టేజింగ్, అడ్వాన్స్డ్ ఫ్లెక్సిబుల్, రిజిడ్ బ్రాంకోస్కోపీ, శ్వాసనాళాల్లో ఏర్పడిన కణితులు, అవరోధాల తొలగింపు, ఎయిర్వే స్టెంటింగ్, క్రయోథెరపీ, ఎలక్ట్రోకాటరీ ద్వారా శ్వాసనాళాల చికిత్స, ఊపిరితిత్తుల చుట్టూ పేరుకునే ద్రవం తొలగింపు (ప్లూరల్ ఇంటర్వెన్షన్స్), మెడికల్ థొరాకోస్కోపీ, ఎంఫిసీమా రోగులకు బ్రాంకోస్కోపిక్ లంగ్ వాల్యూమ్ రిడక్షన్, ఇమేజ్ గైడెడ్ బయాప్సీలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

**రోగులకు కలిగే ప్రయోజనాలు**

ఈ ఆధునిక చికిత్సా విధానాల ద్వారా రోగులకు అనేక ప్రయోజనాలు లభిస్తున్నాయన్నారు. పెద్ద శస్త్రచికిత్స అవసరం తగ్గుతుంది, వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించే అవకాశం, నొప్పి తక్కువ, సంక్లిష్టతలు తగ్గుతాయి, ఆసుపత్రిలో ఉండే రోజులు తగ్గుతాయి, శ్వాసనాళాల అవరోధం, ఊపిరితిత్తుల్లో నీరు వంటి సమస్యలకు తక్షణ ఉపశమనం కలుగుతుంది. పెద్ద శస్త్రచికిత్స చేయించుకోలేని వృద్ధులు, ఇతర అనారోగ్య సమస్యలున్న రోగులకు కూడా సమర్థవంతమైన చికిత్స అందించవచ్చని తెలిపారు.

**విప్లవాత్మక మార్పులకు నాంది...**

'ఇంటర్వెన్షనల్ పల్మనాలజీ శ్వాసకోశ వైద్యంలో విప్లవాత్మక మార్పులకు నాంది పలికింది. గతంలో పెద్ద శస్త్రచికిత్స అవసరమైన అనేక ఊపిరితిత్తుల వ్యాధులను ఇప్పుడు అత్యాధునిక మినిమల్లీ ఇన్వేసివ్ విధానాలతో సురక్షితంగానిర్ధారించి చికిత్స చేయగలుగుతున్నామన్నారు. ముఖ్యంగా ఎండోబ్రాంకియల్ అల్ట్రాసౌండ్, అడ్వాన్స్డ్ బ్రాంకోస్కోపీ, మెడికల్ థొరాకోస్కోపీ, ఎయిర్వే ఇంటర్వెన్షన్స్, ఇమేజ్ గైడెడ్ విధానాల ద్వారా వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి, రోగికి తక్కువ నొప్పితో, తక్కువ రోజుల్లో కోలుకునేలా సమర్థవంతమైన చికిత్స అందించడం సాధ్యమవుతోందన్నారు. దీర్ఘకాలిక దగ్గు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, రక్తంతో దగ్గు వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా ప్రారంభ దశలోనే పరీక్షలు చేయించుకోవడం వల్ల ప్రాణాంతక వ్యాధులను కూడా సకాలంలో గుర్తించి విజయవంతంగా చికిత్స చేయవచ్చని తెలిపారు.

**ఇంటర్వెన్షనల్ పల్మనాలజీ ద్వారా చికిత్స :**

ఇంటర్వెన్షనల్ పల్మనాలజీ ద్వారా క్రింది సమస్యలకు సమర్థవంతమైన చికిత్స అందించవచ్చు. ఊపిరితిత్తుల క్యాన్సర్, దీర్ఘకాలిక దగ్గు, శ్వాసనాళాల అవరోధం, పదేపదే వచ్చే ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్లు, ఊపిరితిత్తుల చుట్టూ నీరు చేరడం, ఛాతీలో లింఫ్ గ్రంథుల వాపు, తీవ్రమైన ఎంఫిసీమా, ఇతర క్లిష్టమైన శ్వాసకోశ వ్యాధులకు చికిత్స అందుతుందన్నారు.దీర్ఘకాలిక దగ్గు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, రక్తంతో దగ్గు, పదేపదే ఛాతీ ఇన్ఫెక్షన్లు, ఊపిరితిత్తుల్లో అనుమానాస్పద మార్పులు వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా ప్రారంభ దశలోనే నిపుణులను సంప్రదిస్తే అనేక ప్రాణాంతక వ్యాధులను సకాలంలో గుర్తించి సమర్థవంతంగా చికిత్స చేయవచ్చని మలక్పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ యాజమాన్యం తెలిపింది. యశోదా హాస్పిటల్స్ డైరెక్టర్ గోరుకంటి పవన్, యూనిట్ హెడ్ కె. శ్రీనివాసరెడ్డి, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర మాట్లాడుతూ, అత్యాధునిక బ్రాంకోస్కోపీ సూట్లు, ఎండోబ్రాంకియల్ అల్ట్రాసౌండ్, మెడికల్ థొరాకోస్కోపీ, ఆధునిక ఇమేజింగ్ సదుపాయాలు, అనుభవజ్ఞులైన ఇంటర్వెన్షనల్ పల్మనాలజీ నిపుణులతో క్లిష్టమైన ఊపిరితిత్తుల వ్యాధులకు కూడా ప్రపంచ స్థాయి వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. అత్యాధునిక సాంకేతికత, శాస్త్రీయ చికిత్సా విధానాలు, బహుళ విభాగాల నిపుణుల సమన్వయంతో రోగులకు సురక్షితమైన, నాణ్యమైన వైద్య సేవలు అందించడం యశోదా ఆసుపత్రుల లక్ష్యమని వారు పేర్కొన్నారు.

## ఇంకుడు గుంతలకు భూమి పూజ

**భూగర్భ జలాలతోనే జల సిరి సంపద..**

**సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్**





**జనగామ జిల్లా కొడకండ్ల మీడియా టుడే జూలై 28:**
భూగర్భ జలాలను పెంచడం ద్వారా జల సిరి సంపద పెరుగుతుందని కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ అన్నారు. మంగళవారం రోజు మండల కేంద్రంలోని జీపీ కార్యాలయం లో వీబీజీ రంజీ ,జల సిరి సంపద పెరుగుదల కోసం ఏర్పాటు చేసిన గ్రామ సభ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ అవసరం ఉన్న ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలను, బోర్ రీచార్జ్ ఫీట్లను, ఏర్పాటు చేసుకోవాలని రైతులు డ్రిప్ లను, స్ప్రింక్లెర్ లను వాడే ల పంటలను సాగు చేయాలని కోరారు. అనంతరం టిఎస్ఆర్ఎస్ గురుకుల పాఠశాలలో ఎస్ బి ఎం ద్వారా మంజూరు చేసిన కమ్యూనిటీ సోమ్ పిట్ పనులకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో జీపీ కార్యదర్శి ఆంజనేయులు,ప్రిన్సిపాల్ స్రవంతి, ఎఫ్ ఏ సురేష్, వార్డు సభ్యులు అందే అరుణ్ కుమార్, తాళ్ళపల్లి యాకయ్య, వంశీ కృష్ణ సి ఏ లు తదితరులు పాల్గొన్నారు.

## ట్రిపుల్ రైడింగ్, కుటుంబ గొడవల కేసుల్లో ఐదుగురికి కమ్యూనిటీ సర్వీస్

**ఎల్‌బీ నగర్ కోర్టు ఆదేశాలు.. రెండు రోజుల పాటు స్వచ్ఛ భారత్ సేవలు**

**ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన, కుటుంబ వివాదాల కేసుల్లో తీర్పు**





**ఉప్పల్, జూలై 28 (మీడియా టుడే ప్రతినిధి):**
ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించి ట్రిపుల్ రైడింగ్‌కు పాల్పడిన ముగ్గురు యువకులతో పాటు కుటుంబ గొడవలకు సంబంధించిన కేసులో మరో ఇద్దరికి ఎల్‌బీ నగర్ కోర్టు రెండు రోజుల పాటు స్వచ్ఛ భారత్ కమ్యూనిటీ సర్వీస్ నిర్వహించాలని ఆదేశించింది.
ఒకే మోటార్‌సైకిల్‌పై ట్రిపుల్ రైడింగ్ చేస్తూ పట్టుబడిన బాలాజీ నగర్‌కు చెందిన మహేష్ (19), బాలాపూర్‌కు చెందిన క్రిసి (19), ఘట్‌కేసర్‌కు చెందిన సంకీర్త్ (19)లను పోలీసులు ఎల్‌బీ నగర్ కోర్టులో హాజరుపరచగా, కోర్టు వారికి రెండు రోజుల పాటు స్వచ్ఛ భారత్ కమ్యూనిటీ సర్వీస్ విధించింది.అదేవిధంగా కుటుంబ గొడవలకు సంబంధించిన కేసులో మల్లాపూర్‌లోని జేఎన్ఎన్ఆర్ఎం కాలనీకి చెందిన ఎం.డి. రాజా అన్సారి (37), ఎన్‌టీఆర్ నగర్‌కు చెందిన పి. శ్రీను (40)లను కోర్టులో హాజరుపరచగా, వారికి కూడా రెండు రోజుల పాటు స్వచ్ఛ భారత్ కమ్యూనిటీ సర్వీస్ నిర్వహించాలని న్యాయస్థానం ఆదేశించింది.ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటించడంతో పాటు చిన్నచిన్న వివాదాలను సామరస్యంగా పరిష్కరించుకోవాలని, చట్టాలను గౌరవిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అధికారులు సూచించారు.

## ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం సందర్భంగా రామేశ్వర గుట్ట వద్ద 1,500 సీడ్ బాల్స్ విసిరిన పిట్లం లయన్స్ క్లబ్







**మీడియా టుడే కామారెడ్డి జిల్లా పిట్లం జులై 28**
ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం పిట్లం మండలంలోని రామేశ్వర గుట్ట వద్ద పిట్లం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విస్తృత స్థాయిలో సీడ్ బాల్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు.,గ్రాూ చిన్న కొడప్‌గల్ విద్యార్థుల సహకారంతో మొత్తం 1,500 సీడ్ బాల్స్‌ను ప్రకృతి పునరుద్ధరణ లక్ష్యంగా గుట్ట ప్రాంతంలో విసిరారు.
ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, మొక్కల పెంపకం, అడవుల సంరక్షణ ద్వారా భవిష్యత్ తరాలకు పచ్చని వాతావరణాన్ని అందించాల్సిన బాధ్యత అందరిదని తెలిపారు.
విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ప్రకృతి పరిరక్షణపై తమ బాధ్యతను చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో పిట్లం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ప్రమోద్ కుమార్, కార్యదర్శి మారుతి రెడ్డి, కోశాధికారి బాలు,,జ నారాయణ, ఇజలు లక్ష్మీనారాయణ, కిషన్, గ్రామ సర్పంచ్ రెడ్డి కిరణ్ కుమార్, ప్రధానోపాధ్యాయురాలు అనురాధ, ఉపాధ్యాయులు మహేష్, కిష్టయ్య, సుగుణ, శారదతో పాటు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## పిట్లంలో కురిసిన వర్షంతో రైతుల్లో ఆనందం

**మీడియా టుడే కామారెడ్డి జిల్లా పిట్లం జులై 28**



పిట్లం మండలంలో మంగళవారం సాయంత్రం కురిసిన వర్షం రైతులకు ఎంతో ఊరటనిచ్చింది. గత కొంతకాలంగా వర్షాభావ పరిస్థితులతో ఆందోళన చెందుతున్న రైతులు ఈ వర్షంతో సంతోషం వ్యక్తం చేశారు. ప్రస్తుతం సాగులో ఉన్న పత్తి, సోయాబీన్, మొక్కజొన్న, వరి తదితర పంటలకు ఈ వర్షం ఎంతో ఉపయోగపడుతుందని రైతులు తెలిపారు.రైతులు మాట్లాడుతూ, "సమయానికి వర్షం కురవడంతో పంటలకు మంచి తేమ అందింది. మరికొన్ని రోజులు ఇలాంటి వర్షాలు కురిస్తే దిగుబడి కూడా ఆశించిన స్థాయిలో వస్తుంది. ఈ వర్షం మా కష్టాలకు కొంత ఊరటనిచ్చింది" అని ఆనందం వ్యక్తం చేశారు. వర్షం కారణంగా పొలాల్లో నీటి తేమ పెరగడంతో వ్యవసాయ పనులు మరింత వేగంగా కొనసాగనున్నాయని రైతులు పేర్కొన్నారు. ఈ వర్షాలు ఇలాగే కొనసాగాలని వారు ఆకాంక్షించారు.

## మూడు నెలల బకాయి వేతనాలు విడుదల చేయాలని ఎంపీడీఓకు ఫీల్డ్ అసిస్టెంట్ల వినతి



**మీడియా టుడే కామారెడ్డి జిల్లా పిట్లం జులై 28**
మండలంలో ఎBG-RAMGI పథకంలో విధులు నిర్వహిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు మంగళవారం నిర్వహించిన వారాంతపు సమావేశాన్ని బహిష్కరించారు. గత మూడు నెలలుగా తమకు వేతనాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ, బకాయి జీతాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం తమ సమస్యలను వివరిస్తూ మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) సాయన్నతో పాటు ఏపీఓకు వినతిపత్రం సమర్పించారు. ప్రభుత్వం స్పందించి పెండింగ్‌లో ఉన్న మూడు నెలల వేతనాలను తక్షణమే విడుదల చేసి తమ కుటుంబాల ఆర్థిక ఇబ్బందులను తొలగించాలని ఫీల్డ్ అసిస్టెంట్లు కోరారు. సమస్య పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# డా. బి అర్ అంబేద్కర్ జాతీయ అవార్డు అందుకున్న బొట్ల రాజేశ్వర్



**మీడియా టుడే,జులై 28/ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం జలాల్పురం గ్రామ లైన్మెన్ గా పనిచేస్తున్న బొట్ల రాజేశ్వర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు 2026 సంవత్సర మునకు బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ మీదుగా అందుకున్నారు.ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షులు మాట్లాడుతూ బొట్ల రాజేశ్వర్ ఒక ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ మరియు ఎస్సీ ఎస్టీ ఎలక్ట్రిసిటీ ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కొరకు హక్కుల సాధనలో భాగంగా ముందుండి అనేక కార్యక్రమాలు చేపట్టిన సందర్భంలో హైదరాబాదులో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో 19 ఇండియా కాన్ఫరెన్స్ లో భాగంగా అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా రాజేశ్వర్ మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం మరియు గ్రామానికి చెందిన నేను అవార్డు అందుకున్నందుకుగాను సంతోషంగా ఉందని అన్నారు. ఎలక్ట్రిసిటీ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా సెక్రెటరీగా ఉన్న బొట్ల రాజేశ్వర్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలలో ఉన్న సాహిత్యాన్ని, వారి సమస్యలు పరిష్కరించడంలో ముందుకు తీసుకుపోతున్నందుకుగాను ఈ అవార్డు నాకు రావడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. తమతో పని చేస్తున్న తోటి ఉద్యోగి బొట్ల రాజశేఖర్ కు డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు రావడం పట్ల యాదాద్రి భువన గిరి జిల్లా ఉద్యోగస్తులు సామాజిక కార్యకర్తలు అభిమానులు కుటుంబ సభ్యులు అధికారులు అనధికారులు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఆరుతడి పంటలకి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి -కలెక్టర్

**కోదాడ, జూలై 28 (మీడియా టుడే)–:**
ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు ఆరుతడి పంటల వైపు వెళ్లాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కోరారు. మంగళవారం కోదాడ రైతు వేదిక లో ఎ ల్ నీ నో ప్రభావం పై కలెక్టర్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ కొంతమంది రైతులు ఇదివరకే పత్తి, కంది, పెసర, బొబర్ల వంటి పంటలు సాగు చేయడం జరిగిందని, అలాంటి పంటల్లో అంతర పంటలు వేసుకోవాలని, తద్వారా పంటల సాగు ఖర్చు తగ్గుతుందని కలెక్టర్ తెలిపారు. అల్పపీడనద్రోణి వల్ల సెప్టెంబర్ మాసంలో కూడ వర్షాలు వచ్చే అవకాశం లేదని, అంతేకాక ఎగువన ఉన్న కర్ణాటక, మహారాష్ట్ర లలో కూడా వర్షాలు లేనందున, ప్రాజెక్టులు కూడా నిండే పరిస్థితి లేదని, వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని వాస్తవ పరిస్థితులను గమనించి ఆరు తడి పంటలు వేసుకోవాలని చెప్పారు. ఇదివరకే పత్తి, కంది, పెసర, బొబర పంటలు వేసుకున్న వారు అంతర పంటలు వేసుకోవచ్చని సూచించారు. వీటితోపాటు, ఉద్యాన పంటలు, కూరగాయల సాగు చేయవచ్చని, ప్రభుత్వం సబ్సిడీపై బిందు పరికరాలను అందజేస్తుందని తెలిపారు. రైతులు ఆరుతడి పంటల కింద సజ్జ, కొర్రలు, సామలు వంటి పంటలను సాగు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం మార్కెటింగ్ సదుపాయాలు కల్పించే ఏర్పాటు చేస్తుందని తెలిపారు.ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా బోర్లు ,ఎత్తిపోతల పథకాల కింద, అలాగే సాధారణ వ్యవసాయం ఎలా చేయాలో కూడా వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు తెలియజేస్తారని చెప్పారు.అంతేకాక ఆయిల్ ఫామ్ వల్ల స్థిరమైన ఆదాయం వస్తుందని, ఆయిల్ పామ్ తోటలు సాగుకు పురుగుల బెడద, ఎల్ నీ నో , కోతుల బెడద వంటివి ఉండవని అన్నారు .రైతు నేస్తం ద్వారా అందించే వ్యవసాయ యాంత్రీకరణ, పద్ధతులు తెలుసుకుంటూ వ్యవసాయం సాగు చేస్తే త్వరగా వ్యవసాయం ముందుకు వెళుతుందని, రైతులు కష్టాల భారం నుండి



తప్పించుకోవచ్చని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మున్సిపల్ చైర్మన్ కుసుమ, మున్సిపల్ వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లేశ్వరి ,ఆర్డిఓ సూర్య నారాయణ, తహసిల్దార్ సంతోష్ కిరణ్, ఎంపీడీవో ఇస్మాకు హుస్సేన్, దొరకుంట సర్పంచ్ పాలకీ సురేష్, గుడిబండ సర్పంచ్ మందుల నాగయ్య, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు వాహనాల సంరక్షణ ప్రతి పోలీసు ఉద్యోగి బాధ్యత జిల్లా ఎస్పీ

## సునిత రెడ్డి, ఐపీఎస్



**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి 28**
పెట్రోకార్లు, బ్లూకోల్ట్స్, గ్లామర్ బైక్లను తనిఖీ చేసిన ఎస్పీ జిల్లా పోలీసు వాహనాల నిర్వహణకు మరింత బలోపేతం టైర్లు, బ్యాటరీల పంపిణీ ప్రతి వాహనాన్ని స్వంత వాహనంలా సంరక్షించాలని డ్రైవర్లకు సూచన ఉత్తమంగా నిర్వహించే డ్రైవర్లకు రివార్డులు.నిర్లక్ష్యం వహించే వారిపై చర్యలజిల్లా ఎస్పీ సునీత రెడ్డి పోలీసు శాఖపై ప్రజల్లో ఏర్పడే తొలి అభిప్రాయం పోలీసు సిబ్బంది క్రమశిక్షణతో పాటు వారు వినియోగించే ప్రభుత్వ వాహనాల నిర్వహణపైనే ఆధారపడి ఉంటుంది ప్రజల ప్రాణాలను కాపాడేందుకు అత్యవసర సమయంలో పరుగులు తీసే పోలీసు వాహనాలు ఎల్లప్పుడూ అత్యుత్తమ స్థితిలో ఉండేలా చూసుకోవడం ప్రతి పోలీసు డ్రైవర్ బాధ్యతని జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్ అన్నారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయ ప్రాంగణంలో జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్ జిల్లా పోలీసు మోటార్ ట్రాన్స్పోర్ట్ విభాగం రిజర్వ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లాలోని పోలీస్ స్టేషన్లలో పెట్రోలింగ్, బ్లూకోల్ట్స్ విధుల్లో వినియోగిస్తున్న పెట్రో కార్లతో పాటు, జిల్లా పోలీసు కార్యాలయంలో స్పెషల్ బ్రాంచ్, సీసీఎస్ అధికారులు, సిబ్బంది పోలీసు విధుల్లో వినియోగిస్తున్న గ్లామర్ ద్విచక్ర వాహనాలను కూడా క్షుణ్ణంగా తనిఖీ చేశారు. వాహనాల బాహ్య, అంతర్గత పరిశుభ్రత, ఇంజిన్ పనితీరు, బ్రేకులు, క్లచ్, కూలెంట్, ఇంజిన్ ఆయిల్, టైర్ల పరిస్థితి, లైట్లు, సైరన్లు, పత్రాలు, డ్రైవింగ్ లైసెన్సులు, భద్రతా ప్రమాణాలను పరిశీలించి వాహనాలకు సంబంధించి బ్యాటరీలు, టైర్లు అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీసు వాహనం అనేది కేవలం ప్రభుత్వ ఆస్తి మాత్రమే కాదు... పోలీసు శాఖ క్రమశిక్షణకు, సేవా నిబద్ధతకు, ప్రజల్లో పోలీసులపై ఉన్న విశ్వాసానికి ప్రతీక. ప్రతి డ్రైవర్ తనకు అప్పగించిన వాహనాన్ని స్వంత వాహనం కంటే ఎక్కువ బాధ్యతతో సంరక్షించాలి. వాహనాల పరిశుభ్రత, సాంకేతిక నిర్వహణ, సకాలంలో సర్వీసింగ్, ట్రాఫిక్ నిబంధనల పాటింపు ప్రతి పోలీసు ఉద్యోగి విధి బాధ్యతగా భావించాలి. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు వేగవంతమైన సేవలు అందించాలంటే వాహనాలు ఎల్లప్పుడూ అత్యుత్తమ స్థితిలో ఉండాలి. ఘటనా స్థలాలకు వెళ్లే సమయంలోనూ భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ నిర్దేశిత వేగ పరిమితిని పాటించాలి. ప్రభుత్వ ఆస్తిని పరిరక్షించడం కూడా ప్రజాసేవలో అంతర్భాగమే. వాహనాల నిర్వహణలో ఆదర్శంగా నిలిచే డ్రైవర్లను శాఖ తరఫున ప్రోత్సహిస్తాం. అదే సమయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించి ప్రభుత్వ ఆస్తికి నష్టం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం.ఘటనా స్థలాలకు, ఎస్కార్ట్ విధులకు లేదా ఇతర అత్యవసర సేవలకు వెళ్లే సమయంలోనూ భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి. నిర్దేశిత వేగ పరిమితిని పాటిస్తూ. పోలీసులు చట్టాన్ని అమలు చేసే వారే కాకుండా, చట్టాన్ని ఆచరించి చూపే ఆదర్శంగా నిలవాలి. ప్రతి పోలీసు వాహనం పోలీసు శాఖ గౌరవం, క్రమశిక్షణ, బాధ్యతాయుత సేవలకు నిదర్శనంగా ఉండేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని హైవేలపై ప్రయాణించే సమయంలో నిర్దేశిత వేగ పరిమితిని తప్పనిసరిగా పాటించాలని, వాహనాల జీవితకాలం పెరిగేలా సకాలంలో సర్వీసింగ్ నిర్వహించాలని ఆదేశించారు. పోలీ స్టేషన్ల వారీగా ఎం.టి.ఆర్.ఐ. వాహనాలను తనిఖీ చేసి సమగ్ర నివేదిక సమర్పించాలని ఎస్పీ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏ.ఆర్. అదనపు డీఎస్పీ వీరారెడ్డి, ఎం.టి.ఓ రిజర్వ్ ఇన్స్పెక్టర్, శ్రీనివాస్, అడ్మిన్ రిజర్వ్ ఇన్స్పెక్టర్, అప్పలనాయుడు, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, స్పెషల్ బ్రాంచ్ ఎస్సైలు, మంజునాథ్ రెడ్డి, నరేష్, పరమేశ్వ రెడ్డి, డిసిఆర్బి ఎస్సై, తిరుపతిరెడ్డి మోటార్ ట్రాన్స్పోర్ట్ విభాగం పోలీసు అధికారులు,సిబ్బంది, పాల్గొన్నారు.

# వీధి లైట్ల సమస్యపై డిప్యూటీ కమిషనర్ తక్షణ స్పందన

## కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ వినతికి సానుకూల స్పందన.. అధికారులకు వెంటనే చర్యల ఆదేశాలు

**ఉప్పల్, జూలై 28 (మీడియా టుడే ప్రతినిధి):**
కుషాయిగూడ ప్రాంతంలో ఇటీవల సంభవించిన విద్యుత్ ఒడిదుడుకుల కారణంగా కాలనీలోని సుమారు 40కి పైగా వీధి లైట్లు దెబ్బతినడంతో రాత్రి వేళల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మహిళలు, విద్యార్థులు, వృద్ధులు, స్థానిక ప్రజల భద్రతకు ఆటంకంగా మారిన ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు కాప్రా మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ పోతుల రవీందర్ సాగర్కు వినతిపత్రం సమర్పించారు.వినతిపత్రాన్ని పరిశీలించిన డిప్యూటీ కమిషనర్ పోతుల రవీందర్ సాగర్ సమస్య తీవ్రతను గుర్తించి వెంటనే స్పందించారు. చెడిపోయిన వీధి లైట్లను అత్యవసరంగా పరిశీలించి, అవసరమైన చోట కొత్త ఎల్ఈడీ వీధి దీపాలను ఏర్పాటు చేయాలని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తక్షణ చర్యలు చేపట్టాలని మున్సిపల్ ఎలక్ట్రికల్ డీఈ అనితకు ఆదేశాలు జారీ చేశారు.ప్రజా సమస్యలపై వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని ఆదేశించిన డిప్యూటీ కమిషనర్ పోతుల రవీందర్ సాగర్కు, అలాగే సమస్య పరిష్కారానికి సహకరిస్తున్న ఎలక్ట్రికల్ డీఈ అనితకు కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు ఇదే విధమైన చొరవ చూపుతూ కుషాయిగూడ అభివృద్ధికి మరింత కృషి చేయాలని అసోసియేషన్ ఆకాంక్షించింది.ఈ కార్యక్రమంలో కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పనగట్ల చక్రపాణి గౌడ్, సలహాదారుడు వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు పండాల



గణేష్ గౌడ్, కార్యదర్శి శీలం అనిల్ యాదవ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# బిఎల్ఎ కుటుంబానికి అండగా బీర్ల ఐలయ్య



**మీడియా టుడే, జూలై28/ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం మోదుగుంట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఎల్ఎ సుధగాని కుమార్ భార్య అయిన మహేశ్వరి ఇటీవల మరణించడం జరిగింది. వారిని మంగళవారం రోజు మోదుగుంట గ్రామంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పరామర్శించి వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసానిచ్చారు.అలాగే వారి పిల్లలకు చదువు విషయంలో పూర్తిగా సహకరిస్తానని ఆర్థిక సాయం అందజేశారు . అలాగే ఆత్మకూరు(ఎం)మండలం మోరిపిరాల గ్రామలలో చనిపోయిన వారి కుటుంబాలను పరామర్శించారు .ఇటీవల ప్రమాదంలో గాయపడ్డ ఫోటోగ్రాఫర్ సాంబని స్వయంగా ఇంటికి వెళ్లి పరామర్శించి పూర్తిస్థాయిలో అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కందటి అనంతరెడ్డి పిఎసిఎస్ చైర్మన్, డైరెక్టర్లు, సర్పంచులు , మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, ప్రజాప్రతినిధులు ,మండల కాంగ్రెస్ నాయకులు,అనుబంధ సంఘాల నాయకులు, పాల్గొన్నారు.

# గణపురం రిజర్వాయర్ నాలుగు పంట కాల్వల అభివృద్ధికి 31 కోట్ల నిధులు ప్రభుత్వం మంజూరు చేసింది

## భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే జూలై 28**
:జిల్లాలోని గణపురం మండలంలోగలగణపురం రిజర్వాయర్ పంట కాల్వల అభివృద్ధికి నాలుగు ప్రధాన కాల్వలకు 31 కోట్ల నిధులను ప్రభుత్వం మంజూరు చేసినట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. మంగళవారం గణపురం రైతు వేదికలో రైతు నేస్తం 100 ఎపిసోడ్స్ పూర్తి అయిన సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హైదరాబాద్ నుండి పాల్గొన్న కార్యక్రమంలో శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూఈ పనులకు సంబంధించిన టెండర్ ప్రక్రియ పూర్తయ్యాక 12 నెలల్లో పనులు పూర్తి చేసేలాచర్యలుతీసుకుంటామని పేర్కొన్నారు.ప్రస్తుతం ఎల్ నినో ప్రభావం కారణంగా వర్షపాతం అనిశ్చితంగా ఉండే అవకాశం ఉందని,నీటి లభ్యతపై స్పష్టత లేని పరిస్థితిలో రైతులు పంటల ఎంపికలోజాగ్రత్తగావ్యవహరించాలనిఆయన సూచించారు. నీటి ఆధారిత పంటలకు బదులుగా తక్కువ నీటితో పండే పెసర్లు,కందులు, కూరగాయలు,వంటి పంటలను సాగు చేయాలని రైతులకు విజ్ఞప్తిచేశారు.ప్రపంచవ్యాప్తంగా వాతావరణ మార్పులు ప్రభావం చూపుతున్నాయని, ఈ పరిస్థితుల్లో రైతులే తమ అనుభవంతో సరైన నిర్ణయాలు తీసుకోవాలని ఆయన అన్నారు. గ్రామస్థాయి సమావేశాలు నిర్వహించి నీటి లభ్యతనుదృష్టిలోఉంచుకుని ఏపంటలువేసుకోవాలన్నదానిపై సామూహికంగా రైతులు నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు.గతంలో మక్క పంటకు ప్రభుత్వం మంచి ధర కల్పించి రైతులకు లాభాలు చేకూర్చిందని,ఎకరాకు రూ.1 లక్షకు పైగాఆదాయంవచ్చినట్లు తెలిపారు.బ్రోకర్ల దోపిడీని అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకుని రైతులకు న్యాయం చేశామనిఅన్నారు.అదేవిధంగా ఎస్ఆర్ఎస్పి ప్రాజెక్టు నీటిని దేవాదుల ద్వారా 44,000 ఎకరాలకు చేరేలా చర్యలు చేపట్టామని, గణపురం (గణపవరం)చెరువు అభివృద్ధికి కూడా ప్రత్యేక నిధులుమంజూరుచేయించామని వివరించారు.రెండు జిల్లాల కలెక్టర్లతో సమన్వయం చేసుకొని తాగునీరు, సాగునీరు సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ సందర్భంగారైతు సోదరులు వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని పంటల ఎంపికలో జాగ్రత్తగా నిర్ణయాలు తీసుకోవాలని శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు కోరారు.లిజిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ" మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలు తట్టుకొని అధిక ఆదాయం వచ్చే ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని ఆయన రైతులకు సూచించారు.భూగర్భ జలాలు సైతంఅడుగంటపోతున్నాయని అందువల్ల తక్కువ నీటితో పండే పంటలు చేపట్టాలని తెలిపారు.ఉద్యానవన పంటలలోఅంతర పంటలు సాగు కూడా చేపట్టి అధిక ఆదాయం పొందవచ్చునని ఆయన సూచించారు. వాతావరణ శాఖ సలహాలు సూచనలు పాటించాలని రైతులకు ఆయన స్పష్టం చేశారు.పంటలు ఎంపికను ఒక పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టాలని అందుకు తగిన ప్రణాళికలు రచించుకోవాలనిసూచించారు. నీళ్లు అందకపోతే రైతులు నష్టపోతారని కరువును సమర్థవంతంగాఎదుర్కొనేందుకు ఉద్యానవన పంటలు సాగు చేపట్టాలన్నారు.ఎల్ నినో ప్రభావం వల్ల వర్షాధార పంటలు సాగు చేయటం ప్రస్తుత పరిస్థితుల్లో ఎంతో లాభదాయకమనిసూచించారు. అనంతరం రైతులకు కూరగాయల విత్తనాలు పంపిణీ చేశారు.ఈ సమావేశంలో వ్యవసాయ అధికారి బాబురావు,ఏ డి ఏ రమేష్,తహసిల్దార్ రాజేశ్వరరావు,ఎంపీడీవో భాస్కర్,తెలంగాణ రైతు విజ్ఞాన వేదిక శాస్త్ర వేత్త డా విశ్వతేజ,సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్,పిఎసిఎస్ గణపురంచైర్మన్ కుమార్ యాదవ్, శ్రీ కొడవటంచ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చైర్మన్ నామినేని సంపత్ రావు, ఏఓ ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# అమెరికా దుశ్చర్యలను వ్యతిరేకిద్దాం క్యూబాకు సంఘీభావంగా నిలబడుదాం

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం.డి. జహంగీర్



**మీడియా టుడే, జూలై28/ఆలేరు ఆర్సీ:**
?అమెరికా సామ్రాజ్యవాద దుశ్చర్యలను ఎండగట్టాలని, ఆర్థిక ఆంక్షలతో అల్లకల్లోలం సృష్టిస్తున్న క్యూబా దేశానికి ప్రపంచవ్యాప్తంగా ప్రజలందరూ అండగా నిలబడాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం.డి. జహంగీర్ పిలుపునిచ్చారు.? మంగళవారం రోజున ఆలేరులోని స్థానిక టిఎన్జీవోస్ భవనంలో 'ఆలేరు అధ్యయన వేదిక' ఆధ్వర్యంలో మొరిగాడి రమేష్ అధ్యక్షతన "అమెరికా సామ్రాజ్యవాదాన్ని ప్రతిఘటిద్దాం – క్యూబాకు అండగా నిలబడుదాం" అనే అంశంపై ముఖ్యమైన సెమినార్ నిర్వహించారు.?ఈ సెమినార్కు ముఖ్య అతిథిగా హాజరైన ఎం.డి. జహంగీర్ మాట్లాడుతూ దశాబ్దాలుగా క్యూబాపై అమెరికా విధిస్తున్న అక్రమ ఆర్థిక, వాణిజ్య ఆంక్షలు ఆ దేశ పురోగతిని దెబ్బతీస్తున్నాయని, అమెరికా తన అహంకార విధానాలతో చిన్న దేశాలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని మండిపడ్డారు. ?ఎన్ని ఒత్తిళ్లు ఎదురైనా ఆత్మగౌరవంతో, సోషలిస్ట్ ఆదర్శాలతో నిలబడిన క్యూబా పోరాటం ప్రపంచానికే ఆదర్శమని కొనియాడారు.ఈ సెమినార్లో పాల్గొన్న సిపిఐ(ఎంఎల్)న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాచకొండ జనార్ధన్ ,సిపిఐ జిల్లా కార్యవర్గం సభ్యులు చెక్క వెంకటేష్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం , రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు కల్లెపు ఆడివయ్య మాట్లాడుతూ ?అమెరికా చేస్తున్న ఆధిపత్య రాజకీయాలను ప్రతి ఒక్కరూ నిరసించాలని, క్యూబా ప్రజలకు మన ప్రతిఘటన ద్వారా సంపూర్ణ మద్దతు తెలపాలని క్యూబాకు సంఘీభావంగా నిధి సేకరించి అండగా నిలబడాలని వారు కోరారు.?ఈ సెమినార్ లో సిపిఎం సీనియర్ నాయకులు మొరిగాడి చంద్రశేఖర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పౌల్, పాల్గొన్నారు.మండల నాయకులు సుధగాని సత్య రాజయ్య,బొమ్మకంటి లక్ష్మి నారాయణ,నల్లమాస తులసయ్య,పిక్క గణేష్,సంగీ రాజు,మిట్ట శంకరయ్య, చౌడబోయిన యాదగిరి, మద్దేబొయిన ఉప్పలయ్య, సిఐటియు నాయకులు బైరపాక అశోక్,బలవంతుల శ్రీకాంత్, భవన నిర్మాణ కార్మిక సంఘం పుట్టల రత్నం,కటుకం సుదర్శన్,చిలుకు యాదగిరి, అంగిడి, నగేష్,పొన్నగాని లక్ష్మి నారాయణ,తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ప్రతినిధులకు శిక్షణ కార్యక్రమం




**రాయికల్-మీడియా టుడే-జూలై 28:**
హైదరాబాద్‌లో మంగళవారం జరుగుతున్న మున్సిపల్ ప్రజాప్రతినిధుల శిక్షణ కార్యక్రమానికి రాయికల్ మున్సిపల్ చైర్మన్ కటకం రవి ఆధ్వర్యంలో కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మున్సిపల్ పాలన, అభివృద్ధి కార్యక్రమాల అమలు, బాధ్యతలు, పరిపాలనా అంశాలపై నిపుణులు అవగాహన కల్పించారు. ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించేందుకు ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని ప్రజాప్రతినిధులు తెలిపారు.

## రైతు నేస్తం ఉత్సవాలు



**రాయికల్-మీడియా టుడే-జూలై 28:**
రాయికల్ మండలం అల్లిపూర్ రైతు వేదికలో దృశ్య శ్రవణ విధానం ద్వారా రాష్ట్ర ప్రభుత్వము హైదరాబాదులో రైతు నేస్తం 100 ఎపిసోడ్ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నిర్వహించారు. గత రెండు సంవత్సరాలుగా జరుగుతున్న రైతు నేస్తం ఒకటో ఎపిసోడ్ నుండి 100ఎపిసోడ్ దాకా ఎలాంటి విరామం లేకుండా హజరైన రైతులు బండారి వెంకటేష్, ప్రకాష్ నాయక్ లను సన్మానించారు. అదేవిధంగా 100 ఎపిసోడ్లు ఎలాంటి అంతరాయం లేకుండా హజరైన ఏఈవోలు బలుసు రమ్య, రాజేష్ లకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎంబారి గౌతమి, జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్, ఆత్మ చైర్మన్ కాటిపల్లి గంగారెడ్డి, సొసైటీ చైర్మన్ రాజలింగం, మండల వ్యవసాధికారి ముక్తేశ్వర్, ఎస్ శ్రీనివాస్, శంకర్, రమ్య, సౌందర్య, స్రవంతి, నరేష్, మత్తయ్య, రైతు నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## చలో హైదరాబాద్ విజయవంతం చేయాలి



**రాయికల్-మీడియా టుడే-జూలై 28:**
రాయికల్ పట్టణంలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో మంగళవారం టిఎస్ సిపిఎస్ ఈయు ఆధ్వర్యంలో జరిగే చలో హైదరాబాద్ కు మద్దతుగా ఉపాధ్యాయులు గోడ పత్రిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి సర్వ సతీష్ మాట్లాడుతూ నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ ప్రవేశపెట్టాలనే సంకల్పంతో ఆగస్టు 23 చలో హైదరాబాద్ ఉద్యోగ ఉపాధ్యాయులను చైతన్యం చేయడానికి రాష్ట్ర అధ్యక్షులు స్థిత ప్రజ్ఞ ఆధ్వర్యంలో జన జాగరణ బస్సు యాత్ర చేపట్టడం జరిగిందని, సభకు జిల్లాలోని ఉద్యోగ ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు దొంతి సతీష్ కుమార్, వేల్పుల గంగారాజం, హరికృష్ణ, సత్యనారాయణ, ఉషకోల రాము, రాజేందర్, రాజేశం, అనిల్, వెంకటేష్, రాజమణి, సరిత, స్వరూప, ఉమారాణి, కృష్ణవేణి, అనిత తదితరులు పాల్గొన్నారు.

## ఆషాఢ గోరింటాకు సంబరాలు



**రాయికల్-మీడియా టుడే-జూలై 28:**
రాయికల్ పట్టణంలో ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని శ్రీ దుర్గ భవాని కిట్టీ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం గోరింటాకు సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. సభ్యులు సంప్రదాయ వస్త్రధారణలో పాల్గొని చేతులకు గోరింటాకు అలంకరించుకుని వేడుకను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాల విశిష్టతను చాటిచెప్పేందుకు వేడుకలు ఉపయోగ పడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కిట్టీ పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

## వన మహోత్సవంలో ఈత చెట్లను నాటిన ప్రొబేషనల్ సిఐ సంతోష్ రెడ్డి

**జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం మీడియా టుడే జూలై28:**



పాలకుర్తి మండలం విస్నూర్ గ్రామంలో వన మహోత్సవం సందర్భంగా ఈత చెట్లను నాటారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి ప్రొబేషనరీ సీఐ సంతోష్, ఎస్సై కె. పద్మ పాల్గొని పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బాలగాని రజిత--యాకయ్య గౌడ్, ఫీల్డ్ అసిస్టెంట్ నార్లపురం శ్రీనివాస్, గౌడ కుల పెద్దలు మరియు గ్రామస్థులు పాల్గొని మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు సహకారం అందించారు.

# జైపాల్ రెడ్డి సేవలు చిరస్మరణీయం..

### జేపీఎన్సీ చైర్మన్ రవికుమార్



**మహబూబ్నగర్ మీడియా టుడే ప్రతినిధి**
జయప్రకాశ్ నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో మాజీ కేంద్ర మంత్రి , ఉత్తమ పార్లమెంటియన్ అవార్డు గ్రహీత కీ.శే. జైపాల్ రెడ్డి 7 వ వర్ధంతి సందర్భంగా కళాశాల ఆవరణలో గల ఆయన విగ్రహానికి మరియు చిత్ర పటానికి కళాశాల చైర్మన్ కేఎస్ రవికుమార్ మరియు అధ్యాపక బృందము పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ రవికుమార్ మాట్లాడుతూ, జైపాల్ రెడ్డి జయంతి మరియు వర్ధంతి సందర్భంగా ప్రతి సారి ఇద్దరు వ్యక్తులకు జైపాల్ రెడ్డి స్మారక స్ఫూర్తి పురస్కారాలను అందిస్తున్నామని, ఈ సారి వారి వర్ధంతి సందర్భంగా ఇద్దరు ప్రముఖ వ్యక్తులు విద్య రంగములో విశిష్ట సేవలు అందించిన విశ్రాంత అధ్యాపకులు ఆలూరు గంగయ్య మరియు రావూరి సూర్య నారాయణలకు జైపాల్ రెడ్డి స్మారక స్ఫూర్తి అవార్డులను అందచేస్తున్నామని, వాటిలో భాగంగా ఒక్కొకరికి 25000 రూపాయల చెక్కును అంద చేసి సన్మానించారు. ఈ ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ జైపాల్ రెడ్డి దేశం గర్వించదగిన మహా నాయకుడు అని పేర్కొన్నారు. అంగవైకల్యం అధిగమించి అంచెలంచెలుగా ఎదిగిన గొప్ప నాయకుడు అని, తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర వహించా డని, శాస్త్రీయంగా తెలంగాణ ఆవిర్భావానికి కృషి చేసిన గొప్ప నాయకుడు అని కొనియాడారు. జైపాల్ రెడ్డి 1984 నుంచి అతని దగ్గర శిష్యరికం చేశానని,దత్త పుత్రునిగా అనే వారని తెలిపారు. అతని స్ఫూర్తితో 1997 లో జయప్రకాష్ నారాయణ ఇంజనీరింగ్ కళాశాల స్థాపించమని తెలిపారు. ఈ సంవత్సరము 30 వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్నామని తమ సంస్థల ద్వార సుమారు 30,000 ల మంది ఇంజనీరింగ్ విద్యను అభ్యసించారని తెలిపారు. ప్రముఖ కాంగ్రెస్ నాయకులు మిథున్ రెడ్డి మాట్లాడుతూ జైపాల్ రెడ్డి రాజకీయాలకు గొప్ప స్ఫూర్తి అని తెలిపారు. ఎలక్షన్ వరకు మాత్రమే ప్రత్యర్థులమని అ తదుపరి అభివృద్ధి గురించి అందరము ఆలోచిస్తామని తెలిపారు. స్ఫూర్తి పేరుతో ప్రముఖులను సన్మానించుకోవడం గొప్ప సంప్రదాయమని తెలిపారు. జైపాల్ రెడ్డి ఉత్తమ పార్లమెంటేరియన్గా పేరు పొందడం అతని పట్టుదలకు గొప్ప నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ చైర్మన్ భాస్కర్, కార్యదర్శి వెంకటరామరావు, ప్రిన్సిపల్ కృష్ణమూర్తి, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ డా చంద్రశేఖర్, విజపి సంస్థకు చెందిన .నాగేందర్ సీనియర్ సిటిజన్ ఫోరం సభ్యులు జగపతిరావు, నస్కంటి వీరన్న మరియు అధ్యపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రానున్న రెండు రోజులు భారీ వర్షాల సూచన

### ముందస్తు చర్యలతో అధికారులు సన్నద్ధంగా ఉండాలి. -అత్యవసర సమాచారం కోసం టోల్ ఫ్రీ నంబర్: 1800 425 7109

**: జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు.**



**ములుగు జిల్లా జులై28(మీడియా టుడే)**
రానున్న రెండు రోజుల పాటు జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అన్ని శాఖల అధికారులు పూర్తి అప్రమత్తతతో వ్యవహరిస్తూ ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు వాతావరణ శాఖ భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో జిల్లా అధికారులతో, అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, నీటిపారుదల శాఖ అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి జిల్లాలో చేపట్టాల్సిన ముందస్తు చర్యలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఎలాంటి అత్యవసర పరిస్థితులు తలెత్తినా వెంటనే స్పందించేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపిఓలు, నీటిపారుదల శాఖ అధికారులు తప్పనిసరిగా తమ ప్రధాన కార్యాలయాల్లోనే అందుబాటులో ఉండి పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. భారీ వర్షాల కారణంగా వాగులు, వంకలు, చెరువులు పొంగిపొర్లే అవకాశం ఉన్నందున ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. అత్యవసరం అయితే తప్ప వరద నీటిలోకి వెళ్లవద్దని, వాగులు, వంకలు దాటేందుకు ప్రయత్నించవద్దని, ప్రమాదకర ప్రాంతాలకు దూరంగా ఉండాలని సూచించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అధికారుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. రహదారులు దెబ్బతినడం, చెట్లు కూలిపోవడం, విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడడం, నీటిమునిగిన ప్రాంతాలు ఏర్పడడం లేదా ఇతర అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకున్నట్లయితే సంబంధిత శాఖల అధికారులు వెంటనే స్పందించి సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అవసరమైతే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే ఏర్పాట్లు ముందుగానే సిద్ధంగా ఉంచాలని సూచించారు. జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో ఎలాంటి అత్యవసర పరిస్థితులు, వరదలు, రహదారులు దెబ్బతినడం, చెట్లు కూలిపోవడం, నీటిమునిగిన ప్రాంతాలు ఏర్పడడం లేదా ప్రజలకు ఇబ్బందులు కలిగే ఇతర ఘటనలు చోటుచేసుకున్నట్లయితే వెంటనే జిల్లా ఫ్లడ్ కంట్రోల్ రూమ్ కు సమాచారం అందించాలని కోరారు. ప్రజలు 24 గంటల పాటు అందుబాటులో ఉండే టోల్ ఫ్రీ నంబర్ 1800 425 7109కు ఫోన్ చేసి సమాచారం అందించవచ్చని తెలిపారు. అందిన సమాచారంపై సంబంధిత శాఖల అధికారులు తక్షణమే స్పందించి అవసరమైన సహాయక చర్యలు చేపడతారని పేర్కొన్నారు. ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని, ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# హెపటైటిస్‌పై అవగాహనే ప్రాణాలను కాపాడుతుంది

### డాక్టర్ కె. ఆనంద్ - ఆల్వాల్‌లో ప్రపంచ హెపటైటిస్ దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మీడియా టుడే (జూలై 28):**
హెపటైటిస్ వంటి ప్రాణాంతక వ్యాధిని సకాలంలో గుర్తించి చికిత్స పొందడంతో పాటు ప్రజల్లో విస్తృత అవగాహన పెంపొందించడం ద్వారానే నివారించవచ్చని మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. ఆనంద్ అన్నారు. ప్రపంచ హెపటైటిస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆల్వాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన అవగాహన ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు.

**నిర్లక్ష్యం చేస్తే ప్రాణాంతకమే:**
హెపటైటిస్ అనేది కాలేయాన్ని ప్రభావితం చేసే తీవ్రమైన వ్యాధి అని డాక్టర్ కె. ఆనంద్ తెలిపారు. ప్రారంభ దశలోనే వ్యాధిని గుర్తించి తగిన చికిత్స తీసుకోకపోతే లివర్ సిరోసిస్, లివర్ వైఫల్యం, లివర్ క్యాన్సర్ వంటి ప్రమాదకర పరిస్థితులు తలెత్తే అవకాశం ఉందని హెచ్చరించారు. అందువల్ల లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.

**అవగాహనే ప్రధాన ఆయుధం:**
ఈ ఏడాది ప్రపంచ హెపటైటిస్ దినోత్సవాన్ని "హెపటైటిస్: లెట్స్ బ్రేక్ ఇట్ డౌన్" అనే థీమ్‌తో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హెపటైటిస్‌పై ఉన్న అపోహలను తొలగించి, ప్రతి ఒక్కరికీ పరీక్షలు, చికిత్స, టీకాలు వంటి ఆరోగ్య సేవలు అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడం ద్వారా ఈ వ్యాధి వ్యాప్తిని సమర్థవంతంగా అరికట్టవచ్చని పేర్కొన్నారు.

**ముందస్తు పరీక్షలతోనే రక్షణ:**
వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, సురక్షిత వైద్య విధానాలను అనుసరించడం, అనుమానాస్పద లక్షణాలు కనిపించిన వెంటనే ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో పరీక్షలు చేయించుకోవాలని డాక్టర్ కె. ఆనంద్ సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ అవసరమైన ఆరోగ్య సేవలు అందేలా వైద్య సిబ్బంది ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి డివిజన్ డిప్యూటీ జిల్లా వైద్యాధికారి డాక్టర్ లావణ్య రెడ్డి, జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ శ్రీదేవి, జిల్లా సర్వేలెన్స్ అధికారి డాక్టర్ నాగరాజ్, ఆల్వాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ప్రతిభే విజయానికి పునాది: అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

### మెరిట్ విద్యార్థినులకు అవార్డులు

### తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ విద్యాసంస్థల పాఠశాలల తనిఖీ



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మీడియా టుడే (జూలై 28):**
ప్రతిభ, కష్టపడి చదివే తత్వం, క్రమశిక్షణతోనే విద్యార్థులు జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఐఏఎస్ అన్నారు. మంగళవారం తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ ఆధ్వర్యంలోని బాలికల పాఠశాలలు--ఉప్పల్, మల్కాజిగిరిని ఆకస్మికంగా సందర్శించిన ఆయన, పదో తరగతి మరియు ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించిన ప్రతిభావంతులైన విద్యార్థినులకు మెరిట్ అవార్డులు అందజేసి అభినందించారు. పాఠశాలల్లోని తరగతి గదులు, వసతి గృహాలు, భోజనశాల, వంటశాల, మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం, పరిశుభ్రతతో పాటు ఇతర మౌలిక వసతులను క్షుణ్ణంగా పరిశీలించారు. పాఠశాల ప్రాంగణాన్ని పరిశుభ్రంగా నిర్వహిస్తున్న ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు, సిబ్బందిని ఆయన అభినందించారు. ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి: ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ విద్యార్థినులతో ముఖాముఖి నిర్వహించి వారి విద్యాభ్యాసం, భవిష్యత్ లక్ష్యాల గురించి తెలుసుకున్నారు. క్రమశిక్షణ, సమయపాలన, నిరంతర శ్రమతో ఉన్నత విజయాలు సాధించవచ్చని సూచించారు. చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ చురుకుగా పాల్గొని సమగ్ర వ్యక్తిత్వాన్ని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. భోజన నాణ్యతపై ఆరా: ప్రభుత్వం అందిస్తున్న యూనిఫారాలు, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, స్కూల్ కిట్‌లను విద్యార్థినులకు పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి ఆహార నాణ్యత, మెనూ, వంటశాల పరిశుభ్రతపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందేలా నిరంతరం పర్యవేక్షించాలని సంబంధిత అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి జి. కాంతమ్మ, పాఠశాల ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103